అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సోమవారం 2-10-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 271 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

ఒకే దేశం - ఒకే విద్యా బోర్డు వద్దు

- ఏకరూప బోర్డు భాషను పరిగణనలోకి తీసుకోదు
- విద్యా ఉమ్మడి జాబితాలోని అంశం
- విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 7(6) ప్రకారం ఎన్సీఈఆర్టీ
- పాఠ్యాంశాల రూపకల్పనలో ఎస్ఐఈ ఉంటాయి
- సుప్రీంకోర్టులో పిటీషన్‌ను వ్యతిరేకించిన సీబీఎస్ఈ

వివరాలు 2లో..



వేడి మొదలైంది...



ఎన్నికల షెడ్యూల్ మరికొద్దిరోజుల్లో రాబోతుంది. దీంతో తెలంగాణలో రాజకీయ వేడి మొదలైంది. సభలు, సమావేశాలు పేరిట పార్టీల నేతలు తమ ప్రసంగాలతో హీటెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ ఆదివారం మహబూబ్‌నగర్‌లో బీజేపీ తరపున ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో హడావిడి చేయడంతో పాటు.. పాత హామీలనే ఎన్నికల వరాల జల్లుగా కురిపించారు. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ పెద్దపల్లి జిల్లాలో పర్యటించి ప్రధాని మోడీపై మండిపడ్డారు. మోడీ ఎన్ని అబద్ధాలు చెప్పినా రాష్ట్రంలో బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని అన్నారు. ఎవరెన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ఉపయోగం లేదని, మళ్ళీ మూడోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన ఓ సమావేశంలో 'రాష్ట్రం బాగుపడాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని' పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి రెండు లక్షలకుపైగా ఉన్న ఖాళీలను వెంటనే దేట్ల వారీగా భర్తీ చేస్తామని ప్రకటించారు



మళ్లీ అవే వరాలు

తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు

- ములుగులో రూ.900కోట్లతో గిరిజన విశ్వవిద్యాలయం : మహబూబ్‌నగర్ సభలో ప్రధాని మోడీ
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై విమర్శలు
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని, అందుకే పసుపు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. కరోనా తర్వాత పసుపు గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని, పరిశోధనలూ పెరిగాయని, రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటుతో ఇక్కడ రైతులకు ఎంతో ప్రమోజనం చేకూరుతుందని అన్నారు. ఆదివారం బీజేపీ నిర్వహించిన పాలమూరు(మహబూబ్‌నగర్) ప్రజాగర్జనలో భాగంగా భూత్పూర్ దగ్గర ఏర్పాటు చేసిన ...13లో



మేమొస్తే...2 లక్షల ఉద్యోగాల భర్తీ

జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం..

- టీఎస్‌పీఎస్సీని కాదు... బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే రద్దు చేద్దాం : రేవంత్‌రెడ్డి

వివరాలు 13లో

తెలంగాణలో బీజేపీకి డిపాజిట్లు రావు

వారెంటీ లేని కాంగ్రెస్ ప్రవేశపెట్టే స్కీమ్‌లకు గ్యారంటీ ఉండదు

- కార్పొరేట్ దోస్తులకు దేశాన్ని కట్టబెట్టేందుకే ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం : మంత్రి కె.తారక రామారావు
- పెద్దపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

నవతెలంగాణ - పెద్దపల్లి/ గోదావరిఖని

ప్రధాని మోడీ ఎన్ని అబద్ధాలు చెప్పినా రాష్ట్రంలో బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్.. మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ...13లో



వాణిజ్య గ్యాస్ ధర రూ.209 పెంపు

న్యూఢిల్లీ : అక్టోబర్ నెల ప్రారంభంలో గ్యాస్ వినియోగదారులకు భారీ షాక్ తగిలింది. కమర్షియల్ (వాణిజ్య) సిలిండర్ ధరను కేంద్రం ఒక్కసారిగా రూ.209లు పెంచింది. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలండర్ ధర రూ.1,522.50 నుంచి రూ.209 పెరిగి రూ.1,731.50కు చేరింది. ధరల పెంపు ఢిల్లీతో పాటు అన్ని నగరాల్లో ఆదివారం (అక్టోబర్ 1) నుంచి అమలులోకి వస్తుంది. పెరిగిన ధరతో ఢిల్లీలో 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,731.50కి చేరింది. కోల్‌కతాలో రూ.1,839.50, చెన్నైలో రూ.1,898, ముంబయిలో రూ.1,684గా ఉంది. అదే సమయంలో గృహ వినియోగదారులకు మాత్రం ధరల పెరుగుదల నుంచి ఊరట లభించింది. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరను స్థిరంగా ఉంచింది. ఆగస్టు 29న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గృహ వినియోగదారులందరికీ ఎల్పీజీ సిలిండరు ధరకు రూ. 200 సబ్సిడీ ఇస్తూ నిర్ణయం తీసుకుంది.

సమ్మె యధాతథం

అంగన్‌వాడీ జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమ్మె యధాతథంగా కొనసాగుతుందని అంగన్‌వాడీ జేఏసీ ప్రకటించింది. సోషల్‌మీడియాలో సమ్మె విరమిస్తున్నట్టు జరుగుతున్న ప్రచారాన్ని అంగన్‌వాడీలు నమ్మొద్దని కోరింది. మరింత పట్టుదలతో సమ్మె కొనసాగించాలని సూచించింది. ఈ నెల నాలుగో తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లో జేఏసీ సమావేశం జరిగింది. అందులో అంగన్వాడీల జేఏసీ రాష్ట్ర నేతలు పి.జయలక్ష్మి, కె.సునీత(సీఐటీయూ), ...2లో

రాజ్యాంగమే దేశానికి సుప్రీం

దాన్ని విధ్వంసం చేసే హక్కు పార్లమెంటుకు లేదు..పరిరక్షించే బాధ్యత న్యాయస్థానాలదే



మాట్లాడుతున్న సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

- ప్రాథమిక హక్కులకు భంగం కలిగేలా సవరణలొద్దు
- ఇలాంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి : ఐలు జాతీయ సెమినార్‌లో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంటరీ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలనేవి ఒకదానిపై మరొకటి పెత్తనం కొనసాగిస్తున్నాయని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆ మూడు వ్యవస్థలకు ఉన్న అధికారాలు, విధులు, పరిమితులు, హక్కులపై రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నారని ఆయన వివరించారు. అందువల్ల ...2లో

4 నుంచి ఎలక్టోరల్ బాండ్ల విక్రయం

- ఇది 'చట్టబద్ధమైన లంచం' : కాంగ్రెస్



న్యూఢిల్లీ: 28వ విడత ఎలక్టోరల్ బాండ్ల అమ్మకాలు ఈ నెల 4 నుంచి మొదలుకానున్నాయి. పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. వీటిని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) ద్వారా మాత్రమే విక్రయిస్తారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ నిర్ణయం వెలువడింది. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల తేదీలను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. దీనిని "చట్టబద్ధమైన లంచం" ...13లో

మాల్దీవుల అధ్యక్షుడిగా మహ్మద్ ముయిజ్జు



మాలే : మాల్దీవులు అధ్యక్షుడిగా ప్రతిపక్ష కూటమి అభ్యర్థి మహ్మద్ ముయిజ్జు ఎన్నికయ్యారు. ప్రస్తుత అధ్యక్షులు ఇబ్రహీం మొహమ్మద్ సోలిహ్‌తో హోరాహోరీగా జరిగిన పోటీలో ముయిజ్జు ఎన్నికైనట్టు అధికారులు ఆదివారం ప్రకటించారు. శనివారం మాల్దీవులు అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 86 శాతం ఓటింగ్ నమోదయింది. ముయిజ్జుకి సుమారు 54 శాతం ఓట్లు లభించగా, ప్రస్తుత అధ్యక్షులు మొహమ్మద్ సోలిహ్‌కి 46 శాతం ఓట్లు లభించాయి. పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్, ప్రొగ్రెసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్ అనే ...13లో

వికలాంగుల పెన్షన్‌లో కోత

మాజీ సైనికులకు మోడీ ప్రభుత్వం షాక్

- మండిపడిన ప్రతిపక్షాలు, సంఘాలు



న్యూఢిల్లీ : పదవీ విరమణ చేసిన సైనికుల కోసం మోడీ ప్రభుత్వం ప్రకటించిన నూతన వికలాంగుల పెన్షన్ నిబంధనలపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ వివాదం నడుస్తోంది. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఈ నెల 21న నూతన నిబంధనలను ప్రకటించింది. పెన్షన్ పొందేందుకు వికలాంగులైన సైనికులకు ఉండాల్సిన అర్హతలను నిర్దేశించింది. పాత పెన్షన్ పద్ధతులన్నింటినీ రద్దు చేసి, కొత్తగా నిబంధనలు రూపొందించింది. వీటి ప్రకారం అంగవైకల్య శాతాన్ని బట్టి పెన్షన్‌కు అర్హుడా కాదా అనేది నిర్ణయిస్తారు. కొత్త నిబంధనల కారణంగా పెన్షన్‌లో పెద్ద ఎత్తున కోత పడే అవకాశం ఉందని సైనికులు అభిప్రాయపడుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ చర్యపై రిటైర్డ్ సైనికాధికారులు, ప్రతిపక్ష పార్టీలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఇది మోడీ ప్రభుత్వ 'బూటకపు జాతీయతావాదా'నికి అద్దం పడుతోందని కాంగ్రెస్ విమర్శించింది. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే 'ఎక్స్'లో తన అభిప్రాయాన్ని ...13లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ఓట్ల కోసమే మోడీ రాగాలు

- తెలంగాణకు ఆయన చేసిందేమీ లేదు
- పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-రామకృష్ణాపూర్ / మందమర్రి

ప్రధాని మోడీ మనసులో తెలంగాణ లేదని.. కేవలం ఆయన ఓట్ల కోసమే రాష్ట్ర పర్యటనకు వచ్చారని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. గతంలో రామగుండంకు వచ్చిన మోడీ.. సింగరేణిలో ఉన్న నాలుగు బొగ్గు బ్లాకులను ప్రయివేటీకరించమని చెప్పి మరునాడే ఈ బ్లాకులను వేలం వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రి, రామకృష్ణాపూర్ మండలాల్లో పర్యటించిన మంత్రి కేటీఆర్ రూ.312.96కోట్ల అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఒక వైపు ఉంటే నికార్సైన బీఆర్ఎస్ నాయకులు మరోవైపు ఉన్నారని తెలిపారు. ప్రధాని మోడీ తెలంగాణకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని, ఆంధ్రాకు సైతం తట్టెడు మట్టి తప్ప ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. కేంద్రంలో రాష్ట్రానికి చెందిన వారు మంత్రులుగా ఉన్నా ఇక్కడ ఏమీ వెలగబెట్టలేదని తెలిపారు. అరవై ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం ఐదేండ్లలోనే బాల్క సుమన్ చేసి చూపించారని ప్రశంసించారు. వరి పంటలో పంజాబ్, హర్యానా కన్నా రాష్ట్రం ముందుందని, అలాగే ఆయిల్ పామ్ పంటలను (వంట నూనె) పండించి ఇతర దేశాలకు, రాష్ట్రాలకు తెలంగాణ ఎగుమతి చేయాలని ఆకాంక్షించారు. బాల్కసుమన్ అభ్యర్థన మేరకు చెన్నూరులో రూ.1658 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. చెన్నూరును రెవెన్యూ డివిజన్‌గా, చెన్నూరు మండలంలోని పారుపల్లి, హస్నాద్ గ్రామాలకు నిధులను కేటాయించి నూతన మండలాలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన ఈ పదేండ్లలో సింగరేణి 32 శాతం లాభాల్లో నడుస్తోందన్నారు. దీపావళి బోనస్‌గా కార్మికుల ఖాతాలో రూ.1000 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉంటేనే ఇంత అభివృద్ధి జరిగింది అంటే కేసీఆర్ దీవెనతో మంత్రిగా అవకాశం వస్తే చెన్నూరు అభివృద్ధి మెదక్, గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలను మించి పోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం సుమన్‌ని భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి 7వ విడతగా జీఓ 76 ద్వారా 304 మందికి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆసిఫాబాద్ జడ్పీ చైర్మెన్ కోవలక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభ్యత్వానికి..

- మెదక్ డీసీసీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి రాజీనామా



నవతెలంగాణ- నిజాంపేట

పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తాను డీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని మెదక్ డీసీసీ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం ప్రకటించారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా అందరినీ ఆదుకుంటున్నానని తెలిపారు. పెళ్లిండ్లకు, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ ఎన్నో సేవలు అందిస్తున్నానని, అయినా కాంగ్రెస్ పార్టీ తనకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు సంచులతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి టిక్కెట్లను అమ్ముతున్నారని వాపోయారు. ప్రజలకు సేవ చేసిన వారిని గుర్తించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కనుమరుగైనప్పటికీ పదేండ్ల నుంచి కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తూ ప్రజల మన్ననలు పొందానన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తనను గుర్తించడం లేదన్నారు. అందుకే మనోవేదనతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

బ్యాటరీ వెహికిల్స్ భళా..

నిమ్స్‌లో అందుబాటులోకి 6 వాహనాలు

- రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం ఏర్పాటు
- మరికొన్నింటి ఏర్పాటుకు సన్నాహాలు
- దాతల కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ-సిటీబ్యూరో (రేణయ్య)

రోగుల వ్యయ ప్రయాలను తగ్గించడానికి నిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం మరో ముందడుగు వేసింది. రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ ప్రాంగణంలో మెయిన్ గేటు నుంచి ఎమర్జెన్సీ గేట్ వరకు బ్యాటరీ వెహికిల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వాహనాలు రోగుల సౌకర్యార్థం ఉపయోగపడుతున్నాయి. ఈ వాహనాలను రోజుకు దాదాపు 2వేల మందికి పైగా సద్వినియోగించుకుంటున్నారు. ఈ వెహికిల్స్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉండటంతో మరికొన్నింటిని ఏర్పాటు చేయడానికి నిమ్స్ యాజమాన్యం సన్నాహాలు చేస్తూ.. దాతల కోసం ఎదురు చూస్తుంది.

హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్ 28 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ దాదాపు 32 డిపార్టుమెంట్లు ఉండగా, ప్రతి రోజూ 3,500 వరకు ఓపీ ఉంటుంది. పంజాగుట్ట నుంచి ఒక గేటు, బంజారాహిల్స్ నుంచి మరో గేటు ఉంది. ఈ రెండు గేట్ల మధ్య దూరం దాదాపు కిలోమీటర్ ఉంటుంది. మెయిన్ గేట్ నుంచి ఎమర్జెన్సీ గేట్‌కు వెళ్లాలంటే రోగుల సహాయకులకు దాదాపు 15 నిమిషాల సమయం పడుతుంది. ఇక రోగులు, వృద్ధుల పరిస్థితి చెప్పలేం. డయాలసిస్ పేషెంట్లు, ఇతర ఇబ్బందికర పరిస్థితుల్లో హాస్పిటల్‌కు వచ్చే రోగులు చాలా ఇబ్బందులు పడేవారు. ఇది గమనించి హాస్పిటల్స్ యాజమాన్యం బ్యాటరీ వెహికిల్స్‌కు శ్రీకారం చుట్టింది. దాతల సహకారంతో ఇప్పటి వరకు 6 వెహికిల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. వాటిలో 4 వాహనాలను యూనియన్ బ్యాంక్ ఇండియా నిమ్స్ బ్రాంచ్ డొనేట్ చేయగా.. మరో రెండింటిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డొనేట్ చేశారు. ఈ వాహనాలు ప్రతిరోజూ పంజాగుట్ట గేట్ నుంచి బంజారాహిల్స్ ఎమర్జెన్సీ గేట్ వరకు రోగులు, వారి సహాయకులను చేరవేస్తూ ఉంటాయి. ఈ దారి మధ్యలో డయాలసిస్ సెంటర్ వద్ద ఒక క్యాబ్ పాయింట్, అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద మరో క్యాబ్ పాయింట్, ఫిజియోథెరఫీ సెంటర్ వద్ద ఇంకో క్యాబ్ పాయింట్, బ్లడ్ బ్యాంక్ వద్ద మరో క్యాబ్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. ఒక్కో వాహనంలో 8 మంది చొప్పున ప్రతి రోజూ దాదాపు 40 రౌండ్లు తిరుగుతుంది. ఈ లెక్కన ప్రతి రోజూ ఈ ఆరు వాహనాలు దాదాపు 2వేలకు పైగా రోగులు, వారి సహాయకులను గమ్యస్థానాలకు చేరవేస్తూ ఉన్నాయి. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వాహనాలు రోగులకు అందుబాటులో ఉంటాయి. మరో మూడు వాహనాలు సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు రోగులకు సేవలు అందించేలా ఏర్పాటు చేశారు. ఈ నాలుగింటిలో డయాలసిస్ పేషెంట్ల కోసం రెండు, సాధారణ రోగుల కోసం మరో వెహికిల్స్ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. వీటికి తోడు మరో రెండు అంబులెన్స్‌లు కూడా నిత్యం హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటాయి.



తగ్గిన పొల్యూషన్.. ప్రయాణ ఖర్చు..

నిమ్స్ హాస్పిటల్‌లో 15 రోజుల ముందు వరకు ప్రయివేటు ఆటోలు అందుబాటులో ఉండేవి. బ్యాటరీ వెహికిల్స్ అందుబాటులోకి రావడంతో ఆటోలను లోపలికి అనుమతించకుండా రెండు గేట్ల వద్దనే ఆపేస్తున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా రోగులు, వారి సహాయకులకు ఈ బ్యాటరీ వెహికిల్స్‌లో ఉచిత ప్రయాణం చేస్తున్నారు. ప్రయివేటు ఆటోలతోపాటు అదనపు వెహికిల్స్ కూడా వెళ్తుండటంతో విపరీతంగా సౌండ్ పొల్యూషన్ ఏర్పడేది. దుమ్ము, ధూళి కూడా ఎక్కువగా వస్తూ ఉండేది. ఇప్పుడు బ్యాటరీ వెహికిల్స్ అందుబాటులోకి రావడంతో పొల్యూషన్‌తోపాటు ప్రయివేటు వాహనాల రాకపోకలు కూడా తగ్గాయని నిమ్స్ అధికారులు తెలిపారు.

దాతల కోసం ఎదురుచూపులు

ఇప్పటికే 6 బ్యాటరీ వాహనాలు కొనసాగుతుండగా.. నిమ్స్‌కు వచ్చే రోగులకు ఇవి సరిపోవడం లేదని నిమ్స్ యాజమాన్యం చెబుతోంది. దాంతో కొంత మంది రోగులు ఎక్కువ సమయం వెయిట్ చేస్తుండగా.. మరికొందరు నడుచుకుంటూ వెళ్తున్నారు. మరో నాలుగు వెహికిల్స్ అందుబాటులో ఉంటే హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సహాయకంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇందుకు దాతల కోసం నిమ్స్ యాజమాన్యం ఎదురుచూస్తుంది.

రోగులు సద్వినియోగించుకోవాలి

హాస్పిటల్‌కు వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాం. ఈ బ్యాటరీ వెహికిల్స్ సేవలను హాస్పిటల్‌కు వచ్చే రోగులు, వారి సహాయకులు సద్వినియోగం చేసుకోవాలి. రోగుల ఇబ్బందులు చూడలేక దాతల సహకారంతో ఈ బ్యాటరీ వెహికిల్స్‌ను ఏర్పాటు చేశాం. మరో 4, 5 వెహికిల్స్ ఉంటే హాస్పిటల్‌కు వచ్చే రోగులందరికీ సేవలు మరింత సులభతరం అవుతుంది. దాతల కోసం ఎదురు చూస్తున్నాం. ఎవరైనా ముందుకొచ్చి సహకరిస్తే బాగుంటుంది.



ప్రొఫెసర్ నగరి భీరప్ప, డైరెక్టర్, నిమ్స్ హాస్పిటల్, పంజాగుట్ట

మోడీ చెప్పేవన్నీ కల్లబొల్లి కథలే..

నల్లధనం నేరగాళ్లను దేశం దాటించారు

- రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు
- రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- మహేశ్వరంలో మెడికల్ కాలేజీ, కల్వకుర్తిలో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

నవతెలంగాణ-కందుకూరు/కల్వకుర్తి

ప్రధాని మోడీ చెప్పేవన్నీ కల్లబొల్లి కథలేనని, చేసేదేమీ లేదని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. విదేశాల్లో నుంచి నల్లధనం తెచ్చి, ఒక్కో అకౌంట్‌లో రూ.15లక్షలు వేస్తానని చెప్పిన మోడీ, దేశాన్ని దోచుకున్న ఆర్థిక నేరగాళ్లను దేశం దాటించాడని విమర్శించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు, ఆమనగల్, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలాల్లో ఆయన పర్యటించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో రూ.150 కోట్ల నిధులతో మెడికల్ కళాశాల, 450 పడకల ప్రభుత్వాస్పత్రి నిర్మాణం, టీఎస్ఐఐసీ రూ.143.70 కోట్ల నిధులతో ఫార్మాసిటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని 99 సర్వే నెంబర్‌లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఆయన ఆదివారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా మోడీ ప్రభుత్వం 150 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. కానీ సీఎం కేసీఆర్ సొంత నిధులతో జిల్లాకో మెడికల్ కాలేజీ మంజూరు చేశారని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మూడు మెడికల్ కళాశాలలు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో గతంలో 2,088 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే ప్రస్తుతం 10,000 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు



గంటల కరెంటు ఇస్తారని అంటున్నారని ఆరోపించారు. మూడు గంటల కరెంటు కావాలా.. మూడు పంటలు పండించే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా.. అని ప్రజలు తెల్చుకోవాలని కోరారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టుతో మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు సాగు నీరు అందుతుంద న్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆమనగ ల్లు, కల్వకుర్తి మున్సిపాలిటీలను కేసీఆర్ నాయకత్వం లో ఎంతో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. 100 పడకల ఆస్పత్రి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కొంతమంది నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారుతున్నారని వారి గురించి పట్టించుకునే అవసరం లేదన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టంచేశారు. కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



సమ్మె యధాతథం

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ కరుణకుమారి, ఎం సాయిశ్వరి, కె చందనలు (ఏఐటీయూసీ)లతో పాటు ఏఐటీయూసీ జాతీయ నాయకులు బీవీ విజయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి యూసఫ్, ఎస్ బాలరాజు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, కె.ఈశ్వర్‌రావు, ఏఐటీయూసీ కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివరాలను మీడియాకు వివరించారు. మంత్రి టి.హరీశ్‌రావు నివాసంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జేఏసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిగాయన్నారు. వేతనాలకు సంబంధించి సీఎంతో మాట్లాడి, పీఆర్సీ ప్రకటించినప్పుడు అంగన్‌వాడీలకూ పెంచుతామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి జేఏసీ అడుగుతున్నట్టుగా కాకుండా కనీసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పినట్టయినా టీచర్‌కు రూ.2 లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరినా పరిశీలిస్తామని మాత్రమే చెప్పారన్నారు. గ్రాట్యూటీకి సంబంధించి ఇప్పుడు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చి చెప్పారన్నారు. వేతనాల పెంపు, ఇతర డిమాండ్లపై నిర్దిష్ట హామీ ఇవ్వాలని మంత్రిని కోరితే 'సమ్మె విరమించండి..పరిశీలిస్తాం' అని చెప్పారని తెలిపారు. ఈ చర్చల నేపథ్యంలో సీఐటీయూ, ఏఐటీయూసీలకు అనుబంధంగా ఉన్న అంగన్‌వాడీ యూనియన్ల సమావేశాలు జరిగాయన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాని నేపథ్యంలో సమ్మె కొనసాగించాలని అంగన్‌వాడీలంతా తేల్చిచెప్పారన్నారు. జేఏసీ నాయకత్వం కూడా చర్చించుకొని సమ్మెను కొనసాగించాలని నిర్ణయించిందని చెప్పారు.

ఒకే దేశం - ఒకే విద్యా బోర్డు వద్దు

న్యూఢిల్లీ : 'ఒకే దేశం, ఒకే ఎడ్యుకేషన్ బోర్డు' వద్దని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పేర్కొంది. ఈ మేరకు 'ఒకే దేశం, ఒకే ఎడ్యుకేషన్ బోర్డు' అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానంలో వ్యతిరేకించింది. విద్యార్థి స్థానిక పరిస్థితి, సంస్కృతి ఆధారంగా పాఠ్యాంశాలతో మెరుగ్గా సంబంధం కలిగి ఉంటారని పేర్కొంది. దేశవ్యాప్తంగా ఒకే విధమైన స్కూల్ సిలబస్, ఎడ్యుకేషన్ బోర్డు అమలు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) అభ్యంతరం వ్యక్తం చేసింది. 'దేశమంతటా ఏకరూప బోర్డు/సిలబస్ స్థానిక సందర్భం, సంస్కృతి, భాషను పరిగణనలోకి తీసుకోదు. స్థానిక వనరులు, నైతికతలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు అవసరమైన జాతీయ ఫ్రేమ్‌వర్క్ ఉంది" అని సీబీఎస్ఈ పేర్కొంది. విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 7(6) ప్రకారం జాతీయ పాఠ్యాంశాలను రూపొందించడానికి నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎన్సీఈఆర్టీ) అకడమిక్ అథారిటీగా నోటిఫై చేసినప్పటికీ, రాష్ట్రాలు కూడా రాష్ట్ర ఏజెన్సీలకు నోటిఫై చేశాయని సీబీఎస్ఈ తెలిపింది. ఎన్సీఈఆర్టీ, స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎస్ఐఈ) పాఠ్యాంశాలను సిద్ధం చేస్తాయి. ఎందుకంటే పాఠశాల విద్య అనేది ఉమ్మడి జాబితాలోని అంశమని పేర్కొంది. అందువల్ల రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను స్వీకరించడానికి, తిరస్కరించడానికి 'స్వేచ్ఛను కలిగి ఉంటాయి' అని సీబీఎస్ఈ తెలిపింది. రాజ్యాంగంలో విద్య ఉమ్మడి జాబితాలో ఒక సబ్జెక్ట్‌గా ఉండటం, మెజారిటీ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉండటం వల్ల సంబంధిత రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు సిలబస్, పాఠ్యాంశాలను రూపొందించి పాఠశాల పరీక్షలు నిర్వహిస్తాయని పేర్కొంది. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (ఎస్సిఈఆర్టీలు), స్టేట్ ఎడ్యుకేషన్ బోర్డులు ఎన్సీఈఆర్టీ మోడల్ సిలబస్, పాఠ్యపుస్తకాలను స్వీకరించడం, లేదా స్వీకరించకపోవడం, లేదా ఎన్సీఎఫ్ ఆధారంగా స్వంత సిలబస్, పాఠ్యపుస్తకాలను తయారు చేసుకోవడం చేస్తాయని పేర్కొంది.

రాజ్యాంగమే దేశానికి సుప్రీం

(మొదటిపేజీ తరువాయి)

దేశానికి రాజ్యాంగమే సుప్రీం అని తెలిపారు. 'రాజ్యాంగం - ప్రజలమైన మేము'అనే అంశంపై ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్‌ను నిర్వహించారు.

ఈ సదర్భంగా 'రాజ్యాంగం-ప్రాథమిక నిర్మాణం-పున:పరిశీలన'అనే అంశంపై లావు నాగేశ్వరరావు కీలకోపన్యాసం చేశారు. 'ఏడు దశాబ్దాల న్యాయ వ్యవస్థ' అనే అంశంపై ఒరిస్సా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ ప్రసంగించారు. 'రాజ్యాంగం-సమాఖ్య స్ఫూర్తి' అనే అంశంపై ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టి.రజనీ, సెక్యులరిజం అనే అంశంపై రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ప్రసంగించారు.

నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్దదని చెప్పారు. విదేశాల్లో ఉన్నట్టుగా మన దగ్గరి లాయర్లకు నిరంతరం న్యాయవిద్యను అందించాల్సిన అవసరముందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలు ప్రజలకు ఉపయోగపడే చట్టాలను రూపొందించాలని చెప్పారు. న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తిని రాజ్యాంగమే కల్పించిందని వివరించారు. దాన్ని విధ్వంసం చేసే హక్కు పార్లమెంటుకు లేదని చెప్పారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా రాజ్యాంగ సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు లేదంటూ కేశవానంద భారతి కేసును ఉదహరించారు. చట్టసభలు రూపొందించే చట్టాలు ప్రజల మనోభావాలకు, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా ఉంటే న్యాయవ్యవస్థకు జోక్యం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. అలాంటి చట్టాలను సుప్రీంకోర్టు నిలిపేసిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత న్యాయ స్థానాలపైనా, ప్రత్యేకించి సుప్రీంకోర్టుపైనా ఉందన్నారు. కేశవానంద భారతి కేసు తీర్పును 50 ఏండ్ల తర్వాత పున:పరిశీలించాల్సిన అవసరం ఏమొచ్చిందంటూ ప్రశ్నించారు. రాజ్యాంగ పీఠికలోని గణతంత్ర, సమానత్వం, సామ్యవాదం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమాఖ్య పదాలకు విశేషమైన అర్థం ఉందంటూ వాటి నిర్వచనాలను వివరించారు. ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. దాన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారని అన్నారు. ఆ తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం షరతులతో కూడిన స్టేను మాత్రమే ఇచ్చిందన్నారు. ఇందిరా పార్లమెంటుకు హాజరు కావొచ్చు కానీ ఓటింగ్‌లో పాల్గొనే హక్కు లేదంటూ కోర్టు చెప్పిందని తెలిపారు. దీంతో ఆమె... రాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్ ఎన్నికలపై కోర్టులు జోక్యం చేసుకోకుండా రాజ్యాంగ సవరణ చేశారని చెప్పారు. ఇజ్రాయెల్‌లో సుప్రీంకోర్టు అధికారాలను కుదించేందుకు అక్కడి ప్రధాని నెతాన్యాహు ప్రయత్నించారనీ, దాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు రోడ్లపైకి వచ్చారని గుర్తు చేశారు. 36 వారాలపాటు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. 'నేను ఓ సెమినార్‌లో పాల్గొనేందుకు ఇజ్రాయెల్ వెళ్లాను. వాస్తవ పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి సాధారణ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నాను. సుప్రీంకోర్టు అధికారాలను కుదిస్తే మా జీవితాలు, హక్కుల మీద తీవ్ర ప్రభావం పడుతుంది. దాన్ని అంగీకరించేది లేదు.'అని వారు చెప్పారని నాగేశ్వరరావు వివరించారు.

ఈ క్రమంలో భారత్‌లోని ప్రస్తుత పరిణామాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఇక్కడ సుప్రీంకోర్టు అధికారాలను కుదిస్తే ఇజ్రాయెల్ తరహాలో స్పందన ఉంటుందా? అని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగాలంటే రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్పు చేయకుండా ఉండాలని సూచించారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే అవగాహన, చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించాలని కోరారు. ఇందులో న్యాయవాదులు కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక హక్కుల గురించే కాకుండా విధుల గురించి తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు.

ఇప్పుడు ఒకే దేశం.. ఒకే ఎన్నిక
ముమ్ముందు 'ఒకే నాయకుడు' : జాన్ బ్రిట్టాస్



జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ... ప్రస్తుతం మన దేశంలో ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ఊదరగొడుతున్నారని ఎద్దేవా చేశారు. ముమ్ముందు ఒకే దేశం.. ఒకే నాయకుడు (అధ్యక్ష తరహా పాలన) అనే నినాదాన్ని పాలకులు అందుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పారు. నూతన పార్లమెంటు భవనాన్ని 'నేషనలిస్ట్ పార్లమెంటు హౌస్' అంటూ చెబుతున్నారనీ, వాస్తవానికి అందులో సెంట్రల్ హాల్ లేదు, మీడియాకు అనుమతి లేదు, సభ్యులు మాట్లాడుకునేందుకు అసలు తావే లేదని వాపోయారు. అలాంటప్పుడు ఆ నూతన భవనంలో ప్రజాస్వామ్యం ఉన్నట్టా..? లేనట్టా..? అని ప్రశ్నించారు. 'మనం ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య స్ఫూర్తి గురించి మాట్లాడుకుంటున్నాం. కానీ పాలకుల దృష్టి మాత్రం కేవలం అధికారం మీద మాత్రమే ఉంది...' అని వ్యాఖ్యానించారు. ఇటీవల నిర్వహించిన జీ-20 సమావేశంలో మూడు 'డీ'ల గురించి పుంఖాను పుంఖలాలుగా మాట్లాడారు... అవి డెవలప్‌మెంట్ (అభివృద్ధి), డైవర్సిటీ (భిన్నత్వం), డెమోక్రసీ (ప్రజాస్వామ్యం) అని చెప్పారు. నిజానికి ఇప్పుడు ఈ మూడూ మన దేశంలో ఉన్నాయా..? అని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం సున్నా శాతంగా ఉన్న కేరళను ప్రధాని మోడీ సోమాలియాతో పోల్చటం అత్యంత దారుణమని వాపోయారు. కర్నాటక ఎన్నికల ప్రచారం సందర్భంగా 'మీ పక్కనే ఉన్న కేరళతో జాగ్రత్త...' అంటూ హోం మంత్రి అమిత్ షా మాట్లాడటం విడ్డూరం కాకపోతే మరేమిటని ఎద్దేవా చేశారు.

భిన్నత్వంలో ఏకత్వమే మన ప్రత్యేకత : జస్టిస్ రజనీ



భిన్నత్వంలో ఏకత్వమే మన ప్రత్యేకత అని జస్టిస్ రజనీ చెప్పారు. సమాఖ్య వ్యవస్థ గురించి రాజ్యాంగంలో నొక్కి చెప్పారని గుర్తు చేశారు. న్యాయ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యాన్ని కాపలా కాయాలనీ, రాజ్యాంగానికి అది అంగరక్షకుడిలా ఉండాలని సూచించారు. సామాజిక, రాజకీయ, ఆర్థికాంశాలన్నింటిలోనూ సమానత్వం ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుత న్యాయ వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆమె ఈ సందర్భంగా వాపోయారు.

మతం జోక్యం చేసుకోవద్దు : జస్టిస్ మురళీధర్



పలు దేశాల్లోని ప్రభుత్వాలు మతాంశాల్లో జోక్యం చేసుకోబోవని జస్టిస్ మురళీధర్ చెప్పారు. ఇదే సమయంలో ప్రభుత్వంలో సైతం మతం జోక్యం చేసుకోబోదని వివరించారు. భిన్న మతాల సమాహారమైన భారతదేశం సహజంగానే లౌకికత్వానికి ప్రతిబింబంగా ఉందన్నారు. ప్రజలందరికీ సమన్యాయం ఎంత ముఖ్యమో.. న్యాయ వ్యవస్థను కూడా రక్షించటం అంతే ముఖ్యమని తెలిపారు.

ఐలు రూపొందించిన సావనీర్‌ను, విశ్రాంత న్యాయమూర్తి నాగమోహన్‌దాస్ రచించిన 'రాజ్యాంగం ఎవరికోసం'అనే పుస్తకాన్ని లావు నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 'రాజ్యాంగం-ప్రజలు'అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతమైన అపూర్వ, సోనియా, శంషిత, శైలజ, ఫాతిమ, సహనాకు ఆయన ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేశారు. ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణతోపాటు ఎమ్‌వీ దుర్గా ప్రసాద్, సీహెచ్ శైలజ అధ్యక్షులుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ.నర్సింహారెడ్డి, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె పార్థసారథి, నాయకులు డి ప్రవీణ్, ఎం మాధవరెడ్డి, వనజ, రమేష్‌కుమార్, జె శివరాం, ప్రసాద్, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కాలేజీల అడ్డదారులు!

నకిలీ అపాయింట్‌మెంట్‌లు సృష్టిస్తున్న వైనం

- న్యాక్, ఎన్‌బీఏ గ్రేడ్ కోసం తప్పుడు పద్ధతులు
- విద్యార్థులను మోసం చేస్తున్న యాజమాన్యాలు
- చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కాలేజీలు విద్యార్థులు, తల్లిదండ్రులు మోసం చేస్తున్నాయి. ఉన్నత ప్రమాణాలు, అర్హులైన అధ్యాపకులు, మెరుగైన వసతుల్లేకపోయినా అందమైన భవనాల ఫొటోలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయి. అక్కడితో ఆగకుండా ప్రభుత్వాలను, గుర్తింపు ఇచ్చే పలు సంస్థలనూ బోగస్ పత్రాలను సమర్పించి బోల్తా పడుతున్నాయి. ఇందుకోసం పలు కాలేజీ యాజమాన్యాలు అడ్డదారులు తొక్కుతున్నాయి. మెరుగైన నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్), నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) గ్రేడ్ కోసం తప్పుడు పద్ధతులను అనుసరిస్తున్నాయి. ఎక్కువ ప్లేస్‌మెంట్లు ఉంటే మంచి గ్రేడ్ వస్తుందన్న ఆశతో నకిలీ అపాయింట్‌మెంట్లను సృష్టిస్తున్నాయి. ప్రముఖ కంపెనీల పేరుతో విద్యార్థులకు నకిలీ ఆఫర్ లెటర్లను తయారు చేస్తున్నాయి. వాటిని న్యాక్, ఎన్‌బీఏకు సమర్పిస్తున్నాయి. అయితే ఇది విద్యార్థులకు తెలియకుండానే జరగడం గమనార్హం. ఆయా కాలేజీ యాజమాన్యాలు సాఫ్ట్‌వేర్ సిబ్బందితో నకిలీ ఆఫర్ లెటర్లను తయారు చేస్తున్నాయి. విద్యార్థులకు మంచి ప్యాకేజీ ఇస్తున్నట్టుగా అందులో ఉం టుంది. వాస్తవానికి ఆ విద్యా ర్థులకు మాత్రం ఆ ఆఫర్ లెటర్లను మాత్రం అందించరు. దొడ్డి దారిన కాలేజీకి మంచి గ్రేడ్ రావాలన్న దురుద్దేశంతో కొన్ని కాలేజీల యాజమాన్యాలు ఇలా వ్యవహరిస్తున్నాయి. అంతే తప్ప కాలేజీల్లో ప్రమాణాలను పెంచి, వసతులను మెరుగుపర్చి సరిపోయినంత మంది అధ్యాపకులను నియమిం చడంపై అవి దృష్టిసారించ కపోవడం గమనార్హం. అయినా రాష్ట్ర ప్రభుత్వం, అనుబంధ గుర్తింపు ప్రకటించిన విశ్వవిశ్వవిద్యాలయాలు ఆయా కాలేజీలపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి.

ఫిర్యాదుచేస్తాం
అయినేని సంతోష్‌కుమార్

నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లను తయారు చేసిన కాలేజీలకు సంబంధించి పూర్తి వివరాలను న్యాక్, ఎన్‌బీఏకు ఫిర్యాదు చేస్తామని తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజీల ఉద్యోగుల సంఘం (టీఎస్‌టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్‌కుమార్ నవతెలంగాణతో చెప్పారు. ఏఐసీటీఈ, జేఎన్టీయూహెచ్‌కూ ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఇంజినీరింగ్ కాలేజీలు సమర్పించిన పత్రాలపై విచారణ జరిపి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అధికార పార్టీ నేతల కాలేజీల్లోనూ...

రాష్ట్రంలో పలు ఇంజినీరింగ్ కాలేజీల్లో న్యాక్, ఎన్‌బీఏ గ్రేడ్ కోసం నకిలీ పత్రాలను సమర్పిస్తున్నట్టు ఆరోపణలు వినిపి స్తున్నాయి. నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లను తయారు చేసిన వాటిలో అధికార పార్టీ నేతలకు చెందిన కాలేజీలూ ఉన్నట్టు తెలుస్తున్నది. దుండిగల్, ఇబ్రహీంపట్నం, ఇతర ప్రాంతాల్లో ఉన్న కాలేజీ యాజమాన్యాలే ఇలాంటి వాటికి పాల్పడుతున్నాయి. పలువురు విద్యార్థుల పేర్లతో వాటిని తయారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో బోగస్ పత్రాలను సమర్పించడంతో ఓ అధికార పార్టీ నేత కాలేజీని న్యాక్ బ్లాక్‌లిస్టులో చేర్చిన విషయం తెలిసిందే. ఆ కాలేజీకి 2018లో న్యాక్ బీప్లస్‌ప్లస్ గ్రేడ్ వస్తే మెరుగైన గ్రేడ్ కావాలంటూ 2019లో రీఅసెస్‌మెంట్ కోసం మళ్లీ దరఖాస్తు చేసింది. బీహెచ్‌ఈఎల్, ఎయిర్‌టెల్, యాష్ టెక్నాలజీలకు చెందిన పత్రాలు, సంతకాలు, స్టాంపులు, లెటర్‌హెడ్‌లను డిజిటల్ పద్ధతిలో ఫోర్జరీ చేసి సమర్పిం చినట్టు తేలింది. న్యాక్ గ్రేడ్ కోసం ఆ కాలేజీ యాజమాన్యం సెల్ఫ్ స్టడీ రిపోర్టు (ఎస్‌ఎస్‌ఆర్)లో బోగస్ పత్రాలు సమర్పించినట్టు రుజువైంది. న్యాక్‌కు సమర్పించిన ఎస్‌ఎస్‌ఆర్ నివేదిక ఫోర్జరీ చేసినట్టుగా తేలడంతో 2019, నవంబర్ 5న ఆ కాలేజీ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. యాజమాన్యం స్పందించలేదు. దీంతో ఆ కాలేజీని ఐదేండ్ల పాటు బ్లాక్‌లిస్టులో చేర్చుతున్నట్టు న్యాక్ ప్రకటించింది. ఇలా పలు ఇంజినీరింగ్ కాలేజీలు న్యాక్, ఎన్‌బీఏ గ్రేడ్ నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు, ఇతర పత్రా లను తయారు చేసేందుకు అడ్డదారులు తొక్కుతున్నాయి.



టీ-శాక్స్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రంజిత్ కుమార్
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న టీ-శాక్స్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, విలీనం చేసుకోవాలని టీ-శాక్స్ ఉద్యోగులు ఆదివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. టీ-శాక్స్ ఉద్యోగులు 20 ఏండ్లుగా తెలంగాణలో ఉన్న అన్నీ ప్రభుత్వ ఆస్పత్రిల్లో హెచ్‌ఐవీ పేషంట్లకి ఐసీటీసీ, ఏఆర్టీ, డీఎస్ఆర్‌సీ, పీపీటీసీ పరీక్షలు నిర్వహిస్తూ సర్వీస్ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేసినట్టే టీ-శాక్స్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మంత్రిని కోరారు. కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ప్రిన్సిపాల్ హెల్త్ సెక్రటరీలు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు, అధికారులకు నివేదికలు పంపించిందని, ఈ నివేదికను ఆధారం చేసుకుని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు శాక్స్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి విలీనం చేసుకున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఫ్యామిలీ వెల్ఫే డిపార్ట్‌మెంట్‌లో విలీనం చేసుకొని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో.. ప్రముఖ రాజకీయ వేత్త రెంటాల కేశవరెడ్డి, వరంగల్ జిల్లా డీపీఎం స్వప్న మాధురి, వరంగల్ జిల్లా డిఎస్ రామకృష్ణ, ఎల్‌టీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజల కోసమే.. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

పేద, మధ్య తరగతి ప్రజల మేలు కోసమే ప్రభుత్వం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపడుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేట డివిజన్ పాన్‌బజార్‌లో రూ.4.90 కోట్ల వ్యయంతో హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్ల నిర్వహణ కోసం పేద, మధ్య తరగతి ప్రజలు లక్షలాది రూపాయల అద్దెలను చెల్లించలేక ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. వారికి ఆ ఇబ్బందులను దూరం చేయాలనే ఆలోచనతోనే అన్ని సౌకర్యాలతో కూడిన ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్‌పేటలో నిర్మించగా, బేగంపేట డివిజన్ పాటిగడ్డలో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను ఇటీవలనే ప్రారంభించినట్టు వివరించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవికిరణ్, సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, కార్పొరేటర్ సుచిత్ర, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పండితులు, పీఈటీలకు వెంటనే పదోన్నతులివ్వాలి

- మిగిలిన వారిని స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలి : టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైకోర్టు తీర్పునకు అనుగుణంగా అప్‌గ్రేడెడ్ పండితులు, పీఈటీ పోస్టులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పదోన్నతులు పొందగా మిగిలిన పండితులు, పీఈటీలను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరింది. ఈ మేరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీవోనెంబర్ 15 ద్వారా స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసిన 10,479 భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పించాలని కోరారు. అప్‌గ్రేడ్ అయిన పోస్టుల్లో పదోన్నతి రాకుండా మిగిలిపోయిన భాషాపండితులు, పీఈటీలకు సమాన సంఖ్యలో ఎస్జీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా అప్‌గ్రేడ్ చేసి సవరించిన సర్వీసు నిబంధనల జీవో నెంబర్ రెండు, మూడుల ప్రకారం భాషాపండితులకు, జీవోనెంబర్ తొమ్మిది, పదిల ప్రకారం పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని సూచించారు. సర్వీసు నిబంధనలు సవరించకుండా లేదా నూతన సర్వీసు నిబంధనలు రూపొందించకుండా భాషాపండితులకు న్యాయం జరగదని గతంలో తాము చేసిన సూచనను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని తెలిపారు. కొందరి తాత్కాలిక ప్రయోజనాలకోసం ముందుచూపు లేకుండా హడావుడిగా 2017లో ఒకసారి, 2019లో మరోసారి అప్‌గ్రేడ్ చేసిన ఫలితంగా ఏర్పడిన న్యాయవివాదం పరిష్కారం కావటానికి ఆరేండ్లు పట్టిందని పేర్కొన్నారు. అర్హతకలిగిన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పై కోర్టులకు వెళ్లి ఇంకా ఈ వివాదాన్ని కొనసాగించటంకంటే ప్రభుత్వమే చొరవ తీసుకుని మరికొన్ని పోస్టులను అప్‌గ్రేడ్ చేయటం ద్వారా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'స్వచ్ఛతా హీ సేవా' క్యాంపెయిన్



హైదరాబాద్ : భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'స్వచ్ఛతా హీ సేవా(ఎస్‌హెచ్‌ఎస్)' కార్యకలాపాలను హైదరాబాద్‌లో నిర్వహించింది. కోఠిలోని బ్యాంక్ స్ట్రీట్‌లో గల జోనల్ ఆఫీస్ పరిసర ప్రాంతం వద్ద ఎస్‌హెచ్‌ఎస్‌ను జరిపింది. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ ధారాసింగ్ నాయయక్, డిప్యూటీ జోనల్ హెడ్ సతీశ్ ఎస్ తాత్రేజ, హైదరాబాద్ రీజినల్ హెడ్ వివేక్ కుమార్ శ్రీవాస్తవ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సి.హెచ్ సత్యవాణి, జోనల్, రీజినల్ ఆఫీసు ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే దేవదాసి వ్యవస్థ సజీవం

- వారివి దారుణమైన బతుకులు
- చదువు, సంక్షేమం అన్నిటికీ వారు దూరమే..
- వెబినార్‌లో దేవదాసి వ్యవస్థ నిర్మూలన సంఘం ఉపాధ్యక్షులు ఏ నాగరత్నం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ప్రభుత్వాల వల్లనే దేవదాసి వ్యవస్థ సజీవంగా కొనసాగుతున్నదనీ, ఆ వ్యవవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నట్టు పాలకులు చెబుతున్నప్పటికీ ఆచరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కర్నాటక అంగన్‌వాడీ టీచర్ల, వర్కర్ల సంఘం(సీఐటీయూ), దేవదాసి వ్యవస్థ నిర్మూలన సంఘం ఉపాధ్యక్షులు ఎ నాగరత్నం చెప్పారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎస్‌వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ అధ్యక్షతన ' ఎందుకు కర్నాటకలో దేవదాసి వ్యవస్థ సజీవంగా ఉంది'? అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. నాగరత్న ఉపాన్యాసాన్ని ప్రముఖ జర్నలిస్టు శాంతకుమారి తెలుగులోకి అనువాదం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటకలో దేవదాసి వ్యవస్థ ఇంకా సజీవంగా ఉందని చెప్పారు. 'ఆ వ్యవస్థ గురించి మీరు విని ఉండవచ్చు. లేదా దాని గురించి చదివి ఉండవచ్చు. కానీ దేవదాసి వ్యవస్థ యొక్క రోజువారీ అనుభవం - దాని బాధ, దాని వికతత్వం గురించి అర్థం చేసుకోవటం, స్పందించటం కష్టమేనన్నారు. కర్నాటక ప్రభుత్వం "దేవదాసీ పునరావాస కేంద్రాలను" నిర్మించింది, కానీ ఆ పద్ధతిని అరికట్టడానికి పెద్దగా ఏమీ చేయలేదని విమర్శించారు. కంటి తుడుపు చర్యలతో ఈ వ్యవస్థ నిర్మూలన చేయలేమని చెప్పారు. ప్రభుత్వం తన బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ వారి సంక్షేమానికి, అభివృద్ధికి ఏ మాత్రం ఖర్చు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వారి బాధ్యతను స్వచ్ఛంద సంస్థలకు వదిలేస్తున్నదని తెలిపారు. దేవదాసి వ్యవస్థ మూలంగా వారి పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యానికి దూరంగా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ దేవదాసీలు ప్రతి నెలా రూ.1000 పింఛను పొందుతున్నారు, తిరిగి వారిని బిక్షాటన, లైంగిక పనిలోకి బలవంతం చేస్తున్నారని చెప్పారు. పిల్లల పెండ్లీలకు ప్రోత్సాహకాలు సర్కారు ప్రకటించినప్పటికీ వాటి అమలులో అలవిగానీ నిబంధనలు పెట్టటం వల్ల అందరికీ ఉపయోగం జరగటం లేదని తెలిపారు. వారి ఇండ్లు అత్యంత దయనీయంగా ఉంటాయన్నారు.10,15 అడుగుల జాగలోనే కుటుంబం మొత్తం జీవించటం ఎంత కష్టమో ఊహించటానికే ఇబ్బందిగా ఉందని చెప్పారు. కూలి పనుల్లో కూడా వారి పట్ల వ్యత్యాసాలు చూపిస్తున్నారన్నారు. వీరిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ పిల్లల అభివృద్ధి కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ వాటిని ప్రణాళికా బద్ధంగా ఖర్చు చేయటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం వారి జీవన విధానాన్ని మెరుగు పర్చేందుకు తగిన విధంగా భూమి కేటాయింపులు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నదనీ, ఆ తరహాలో అన్ని ప్రాంతాల్లో చేయాల్సిన అవసరముందన్నారు. ప్రతి దేవదాసి కుటుంబానికి రెండు ఎకరాల భూమి, విద్యా, వైద్యం తదితర డిమాండ్లతో దేవదాసి వ్యవస్థ నిర్మూలన సంఘం పోరాటాలు చేస్తున్నదని చెప్పారు. బళ్లారి ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ దేవతలున్న చోట ఈ వ్యవహారం జాతరగా నడుస్తుందన్నారు. సంఘం కృషి వల్ల కొంత చైతన్యం పెరిగినప్పటికీ, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. దేవదాసి పిల్లలను పాఠశాలలో చేర్పించాలంటే..తండ్రి పేరు నమోదు చేయాల్సి వస్తున్నదనీ, వాస్తవంగా తండ్రి పేరు వారికి తెలియకపోవటంతో పాఠశాలలో చేరే పరిస్థితిని కోల్పోతున్నారని చెప్పారు. ఈ రకంగా ఎంతో మంది చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. 70ఏండ్ల స్వతంత్ర్య భారతంలో దేవదాసి వ్యవస్థను నిర్మూలన చేయకపోగా, వారికి ఉండటానికి ఇండ్లు, విద్యా, వైద్యం ఇతర సదుపాయాలు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి ఉండటం ఆందోళన కలిగిస్తుందన్నారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఈతకు వెళ్లి బాలుడు మృతిచెందిన సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారంలో ఆదివారం జరిగింది. కుటుంబీ కులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లాకు చెందిన అస్లాం(14) పాఠశాలలకు రెండు రోజులు సెలవు రావడంతో ఏటూరునాగారంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. కొంతమంది స్నేహితులతో కలిసి సమీప జంపన్న వాగులో ఈతకు వెళ్లారు. రెండు రోజుల క్రితం ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులో వరద ప్రవాహం పెరిగింది. ఇది గమనించని బాలుడు ఏకంగా నదిలోకి దూకడంతో నీటిలో మునిగిపోయాడు. ఎంతకీ బాలుడు బయటికి రాకపోవడంతో తోటి స్నేహితులు అస్లాం బంధువులకు తెలిపారు. అతని బంధువులు జంపన్న వాగు వద్దకు వచ్చి చూడగా.. బాలుడు మృతి చెంది కనిపించాడు. కొంతమంది నదిలోకి దూకి బాలుని మృతదేహాన్ని బయటతీశారు. బాలుని మృతితో బాధిత కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.



సమ్మె చేస్తున్న కార్మికుల..

లేకుంటే పాలకులకు ఎన్నికల్లో బుద్ధిచెప్తాం
పోరాటాలను చులకనగా చూడటం సరికాదు :
సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మహిళా కార్మికుల పోరుకేక

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమ్మె చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా.. పోరాడే కార్మిక సంఘాలపైనే అభాండాలు వేస్తూ పోరాటాలను చులకన చేస్తూ మాట్లాడటం సరికాదని, మంత్రులు, అధికారులు తమ ధోరణి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 21 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, వారం రోజుల నుంచి సమ్మె నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు, నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా చౌక్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ రమ హాజరై మాట్లాడారు.

ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను పెంచి ఉద్యోగులు, కార్మికులు, సాధారణ, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపించారు. ధరలకనుగుణంగా వేతనాలు సవరించకపోవడంతో ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో పాటు పని భారం పెరిగి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులు.. పోరాటాలు నిర్వహిస్తుంటే.. ఉద్యమ నాయకుడిగా పేరు తెచ్చుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు పోరాడే వారిని చులకన చేసే పద్ధతుల్లో మాట్లాడటం సరికాదన్నారు. కార్మికులు పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాలనే పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా కార్మికుల తరపున పోరాడే నాయకులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే, ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జై శంకర్ గౌడ్, నూర్జహాన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రమేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద వెంకట్రాములు, అధ్యక్షులు గంగాధర్, కేవీపీఎస్ నాయకులు కొండ గంగాధర్, నాయకులు అనిల్, విగ్నేష్, జంగం గంగాధర్, పి స్వర్ణ, చంద్రకళ, రాజమణి, బాలమణి, పెద్ద ఎత్తున ఆయా రంగాల కార్మికులు పాల్గొన్నారు.

ఓపీఎస్ అమలు చేయాల్సిందే...

సీపీఎస్ రద్దు చేసిన రాష్ట్రాలకు పెన్షన్ నిధి ఇవ్వని కేంద్రం

- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ సర్కారు తీరు
- ఎన్‌ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ
- ఢిల్లీలో భారీబహిరంగసభ



నవతెలంగాణ - ఢిల్లీ

దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాల్సిందేనని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్‌ఎంఓపీఎస్) ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసిన రాష్ట్రాలకు వారి పెన్షన్ నిధిని కేంద్ర ప్రభుత్వం ఇవ్వక పోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని రాంలీల మైదానంలో ఎన్‌ఎంఓపీఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. భారీ సంఖ్యలో సీపీఎస్ విధానంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సభకు ఉత్తరప్రదేశ్ అధ్యక్షులు విజయ్ కుమార్, పంజాబ్ అధ్యక్షులు సుఖ్జీత్ సింగ్, తెలంగాణ నుంచి సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్, మహారాష్ట్ర నుంచి వితేష్ కండెల్కర్, హర్యానా దారివాల్, హిమాచల్ ప్రదేశ్ ప్రదీప్ ఠాకూర్, కర్ణాటక నుంచి శాంతారంతోపాటు కేంద్ర, రాష్ట్ర, ఆర్డినెన్స్, రైల్వే, అటానమస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కిసాన్ సంఘం నేత రాకేశ్ టికాయత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానమనేది ఇటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు, కేంద్ర, రాష్ట్ర ప్రయోజనాలకు కాకుండా కేవలం కార్పొరేట్ల సొమ్ము నింపడానికి ఉందని విమర్శించారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఉద్యోగుల సొమ్ము రూ.తొమ్మిది లక్షల కోట్లు షేర్ మార్కెట్‌లో ఉందన్నారు. ఇటీవల సీపీఎస్ వల్ల ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, అధికారులు కేవలం నెలకు రూ.1,200, రూ.1,800 పెన్షన్ పొందుతున్నారని అన్నారు. వారికి దీంతో జీవనోపాధి లేక వారి సామాజిక భద్రతను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దేశాన్ని రక్షించడానికి అత్యున్నత త్యాగం చేసిన పారా మిలిటరీ బలగాలకు కూడా పాత పెన్షన్ విధానాన్ని నిరాకరించడమనేది చాలా దుర్భరనీయమని అన్నారు. ఇటీవల సీపీఎస్‌ను రద్దు చేసిన రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లో ఉద్యోగులు, ప్రభుత్వాల కాంట్రిబ్యూషన్ దాదాపు 2004 నుంచి జమ అయ్యిందని వివరించారు. రాజస్థాన్‌లో రూ.39 వేల కోట్లు, ఛత్తీస్ఘడ్‌లో రూ.18 వేల కోట్లు, జార్ఖండ్‌లో రూ.12 వేల కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌లో రూ.9 వేల కోట్లను కేంద్ర ఆర్థిక శాఖ, కేంద్ర ప్రభుత్వం, పీఎఫ్ఆర్డీఏ ప్రత్యేక చొరవ తీసుకుని వారి సొమ్మును ఆయా రాష్ట్రాలకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రం అయితే పీఎఫ్ఆర్డీఏ నుంచి వెళ్లిపోవాలనుకుంటుందో వాటికి ఆ అవకాశాన్ని ఇచ్చి రాష్ట్రాల స్వేచ్ఛను కాపాడుతూ సమాఖ్య స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించి రాష్ట్రాలను ఇబ్బందులకు గురిచేయొద్దని డిమాండ్ చేశారు.

పాత పెన్షన్ ఆందోళనకు సంపూర్ణ మద్దతు : రాకేశ్ టికాయత్

రైతు బిడ్డలుగా ఉన్న ఉద్యోగులు చేస్తున్న ఈ పెన్షన్ ఆందోళనకు కిసాన్ సంఘం నేత రాకేశ్ టికాయత్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ విధానం పట్ల ఉద్యోగులు పడుతున్న బాధల గురించి వివరిస్తానన్నారు. ఈ సభలో ఉద్యోగ, ఉపాధ్యాయులు 'సీపీఎస్ రద్దు చేయని రాష్ట్రాల్లో ఓట్ ఫర్ ఓపీఎస్ కొనసాగించాలి'అని ప్రతిజ్ఞ చేశారు.

పెన్ను పోయింది

పెన్ను పోయింది
బస్సులో వుండింది
కూరగాయల మార్కెట్ కి వెళ్తున్నప్పుడు వుంది
పదే పదే ఫోన్ మోగుతుంటే అవతలి వక్తిని
అనుసంధానానికి కొంచం తొందరైంది
బహుశా నాకు తెలిసి అప్పుడే పోయింది

పెన్నంటే జేబుకు పెట్టుకునేదేనా?
గన్ను పట్టుకున్న సోల్జర్ లా కనిపించడానికేనా?
పెన్ను పోయింది
రోడ్ మీద పడి దుమ్ములో వుందా
బురదలో పడి మట్టితో కప్పెయ్యబడిందా
అయ్యో నా పెన్ను
పెన్నంటే ప్రవహించే అభ్యుదయ భావఝరి
పెన్నంటే నినదించే విప్లవ సమరభేరి
రేషన్షాపులో
కోటా చిక్కనప్పుడు వాటా దక్కనప్పుడు



బాధలేదు చింతలేదు
ఎప్పుడూ ఆనందసాగరంలా వుప్పొంగే నేను
నిరాశగా

చిన్న చిన్న పదాలతో పెద్దకథలు రాసేది
రాతలు తలరాతలు గుండెకోతలు కవితలు రాసేది
యెన్నో సంక్షోభాల నుండి గట్టెక్కించిన పెన్ను
మరెన్నో నిశిరాత్రుల నుండి ఉదయతీరాలకి
చెరవేసిన పెన్ను నేడు పోయింది
నా వొంట్లోని రక్తంచుక్కల కన్న
నా పెన్నులోని సిరాచుక్కలే మిన్న
అవి నేరగ్రస్త రాజకీయ ప్రక్షాళనకై

– కోటం చంద్రశేఖర్, 9492043348

జ్ఞాపిక

మా గూట్లోని
ఈ బుజ్జి మెమొంటో
నా చిన్నప్పుడెప్పుడో
ఎస్సే రైటింగ్ పోటీలో
ఎందరో మిత్రులను దాటేసి
నా చేతుల్లోకి వచ్చి వాలిన యాది

ఇత్తడి పూలతో
నగిసీ చెక్కిన ఈ జ్ఞాపిక
నా జ్ఞాపకాల దీపిక
మొదటిసారి
చిగురించిన నా కవితను
మెచ్చి వచ్చిందే..!
ఇప్పుడు నేను అక్షరాలను
పలవరిసస్తున్నానంటే ఈ నిషానీ వల్లే..!

ఇది చూడండి
నా గమ్యాన్ని గుర్తు చేసే
రమ్యమైన గీతిక
కాలాన్ని నిదురపోనియ్యని
మహాకవి చేతుల మీదుగా
స్వీకరించిన
వాడిపోని ఆనందాల వాటిక

వారానికోసారైనా
దీన్ని తుడవందే నాకు తోచదు
చీకట్లో కూడా తళ తళా మెరుస్తుంది.

వివిధ స్మృతులు
ఈ ఆకృతుల్లో జీవిస్తాయి
ఒకరకంగా ఇవి
కళాకారుల సౌందర్యతృష్ణకు
నిదర్శనాలు..


నా కవిత్వానికి మొన్నటి రోజు
ఓ పురస్కారం ఇచ్చారు
నగదు కన్నా
జ్ఞాపికే నాకెక్కువ నచ్చింది.
ఇప్పుడు మెమొంటోల అల్మారిని చూస్తే
ఇంతకంటే సంపద
ఇంకేమున్నది అనిపిస్తుంది

ఓ మెమొంటోలో
పెన్ను బొమ్మని అందంగా చెక్కారు
అందులోంచి మరిన్ని నావైన కవితలు
పుట్టుకొస్తే బాగుండు..!

– నాంపల్లి సుజాత,
9848059893

జీలానీ బానూ

తెరిచిన పుస్తకం



"సమాజంలో ఏం జరుగుతుందో పట్టించుకోకుండా, గదిలో తలుపులు బంధించుకుని నేను కథలు రాయలేదు. నా చుట్టుపక్కల పరిస్థితులు, గ్రామాలలోని ఘటనలు, అసహాయ మహిళలు, పొలాల్లో కూలిపని చేసుకునే పిల్లలు - ఇలా అందరినీ దగ్గర నుంచి చూశాకే రచనలు చశాను. (తెరిచిన పుస్తకం - పేజీ 52). ప్రసిద్ధ ఉర్దూ రచయిత్రి జీలానీ బానూ జీవితానుభవంతో కూడుకుని అక్షర రూపంలో వెలువడ్డ సత్యాలివి. రచయిత్రి తన జీవితంలో అనుభవించిన తీపి, చేదు అనుభవాలు, ఆనంద విషాదాల అనుభూతులు, విధి నిషేధాల ఉల్లంఘనల దస్తావేజుగా రచించిన ఆత్మకథ ఈ 'తెరిచిన పుస్తకం'. జీలానీ బానూ ఉర్దూ పుస్తకం 'మై కోన్ హూ' కి ఇది తెలుగు అనువాదం. ఈ అనుభవ సంగ్రహాన్ని ఆద్యంతం చదివేలా తెనిగించిన కౌశలం మహక్ హైదరాబాదీగా పేరుమోసిన పి.వి.నరసింహమూర్తిది.

జీలానీ బానూ బాల్యం, యవ్వనం హైదరాబాద్ పాతబస్తీకి దూరంగా లాల్ టెక్రీకి దగ్గరగా వున్న మల్లేపల్లి కాలనీలో గడిచింది. ఆడపిల్లలు చాయ్ తాగకూడదనీ, పాన్ వేయకూడదనీ, గట్టిగా నవ్వకూడదనీ, ఇంటికి ఎవరైనా మగవాళ్లు వస్తే వాళ్ల కంట పడకూడదని, స్కూల్‌కు వెళ్లకూడదని తల్లి షకీలా ఖాతూన్ అష్టదిగ్బంధనాలు. కానీ కవి, పండితుడైన తండ్రి సయ్యద్ హసన్ హైరత్ బదాయూనీ ఉర్దూ సాహిత్యం పట్ల; భారతదేశ చరిత్ర, హిందూ ముస్లిం, కిరస్తానీ మతగ్రంథాల పట్ల తన పిల్లలకు భక్తి శ్రద్ధలు కలిగించాడు.

జీలానీ బానూ ముస్లిం, హిందూ, క్రిస్టియన్ స్నేహితురాళ్ల మధ్య పెరగడంతో మత సామరస్యం ఆమెకు చిన్నప్పుడే అలవడింది. తమ ఇంటికి దగ్గర్లోనే వున్న జంగం బస్తీలో రాత్రిపూట ప్రదర్శించే హిందూ పౌరాణిక నాటకాలు తమ్ముళ్లు, చెల్లెళ్లు హిందూ క్రిష్టియన్ స్నేహితురాళ్లతో తెగ చూసేది. తమ ఇంటి పెరట్లో తెరలు కట్టి పురాణ సంబంధమైన నాటకాలు ఆడేది. ఇరుగుపొరుగు ఇళ్ల వాళ్లు కూడా ఆ ప్రదర్శనలు చూసి సంతోషించేవాళ్లు. నాటకాల్లో పాల్గొన్న వాళ్లందరికీ బానూ నాన్న తలో పావలా బహుమతిగా ఇచ్చేవారు. అప్పుడు పిల్లలందరూ ఏనుగునెక్కినంతగా సంబరపడేవాళ్లు.



ఘట్టమరాజు, 9964082076

జీలానీ బానూ తండ్రి హసన్ హైరత్ సాహెబ్ గారి ఇల్లు కవి పండితులకు చర్చావేదికగా వుండేది. ప్రఖ్యాత ఉర్దూ కవులు కైఫీ ఆజ్మీ, అలీ సర్దార్ జాఫ్రీ, షకీల్ బదా యూనీ, మజ్రూహ్ సుల్తాన్‌పురీ, మఖ్దూం మొహియుద్దీన్‌ల కవితా గోష్టులు, చర్చావేదికలు తెర చాటునుంచి వినే జీలానీలో అభ్యుదయ భావాలు రేకెత్తించాయి.

బానూకు చిన్నప్పటి నుంచీ జిజ్ఞాస, ప్రశ్నించే గుణం అలవడ్డాయి. బాలబానూ బాల్యలో చెప్పిన సీతమ్మవారి కథలో తన్ను ఎత్తుకెళ్లడానికి వచ్చిన రావణాసురుణ్ణి కత్తితో చావుదెబ్బలు కొట్టి తరిమేస్తుంది. ఆ కథ వింటున్న తమ్ముళ్లు, చెల్లాయిలు మధ్యలో మూతులు ముడుచుకుని వెళ్లిపోతే తానేమో మురిసిపోయేది.

జీలానీ బానూ చిన్నప్పుడే రాసి, పెరట్లో ప్రదర్శించిన 'చక్రవర్తి ఒక్క రోజు పాలన' అనే నాటికలో తాను చక్రవర్తిగా, నాన్నమ్మ లల్లీ అనే బాలికగా

1954 నాటి మాట ఇది. పేదరికంలో మగ్గి మసిబారి పోతున్న వస్తువుగా 'రోష్నీ కె మీనార్' (వెలుతురు స్తంభాలు) లాహోర్‌లోని 'సవేరా' (ఉదయం) పత్రికలో 1958లో అచ్చయింది. ఆ కథ హైదరాబాద్ రచయిత మఖ్దూం మొహియుద్దీన్‌ను కించపరిచే కథ అంటూ తీవ్ర సంచలనం రేకెత్తింది. కానీ మఖ్దూం ఆ కథ రాసినందుకు బానూను ఎంతగానో అభినందించారు. అంతేకాదు, తన ఆనందాన్ని 21-6-1959 నాటి ఉత్తరంలో ఇలా వెలువరించారు - "హైదరాబాద్‌లోని సామాజిక జీవితం, సంస్కృతీ సంప్రదాయాలు, నాటి పరిస్థితులను విస్మరించుకుంటూ రచనలు చేసిన రచయిత్రి మీరొక్కరే. ఈ రచనలు చదువుతుంటే శిథిలమవుతునన సామాజిక వ్యవస్థ దు:ఖం, వేదనతో పాటు కొత్తగా ఉదయించిన నవజాత ప్రజాతంత్ర శిశువు గుక్కపెట్టి ఏడుస్తున్నట్టుగా తీయని గొంతు నాకు వినిపిస్తోంది".

పాల్గొనింది. ఆ నాటకంలో బానూ లిల్లీని రకరకాలుగా వేధిస్తాడు. నానమ్మ తన మనుమరాళ్లను వేధించిన తీరు తల్చుకుని మనస్సు మార్చుకుంది. మానవ హృదయ పరివర్తన జీలానీ బానూ రచనాశయంగా చిన్నప్పుడే మొలకెత్తిందన్న మాట. తమ కాలనీలో వున్న చాంద్‌పాషా అన్న అమ్మాయి మగవాళ్లచే మోసగింపబడి ఆత్మహత్య చేసుకున్న ఉదంతాన్ని 'మోమ్‌కీ మరియం' అన్న కథగా రాసి లాహోర్‌లోని 'అదచే లతీఫ్' పత్రికకు పంపితే అది అచ్చయింది. ఈ కథ పాకిస్తాన్‌లోని, భారతదేశంలోని ఉర్దూ రచయితలు మెచ్చుకుని ప్రశంసల వర్షం కురిపించారు. ఇది జీలానీ బానూ అచ్చయిన మొట్టమొదటి కథానిక.

1954 నాటి మాట ఇది. పేదరికంలో మగ్గి మసిబారి పోతున్న వస్తువుగా 'రోష్నీ కె మీనార్' (వెలుతురు స్తంభాలు) లాహోర్‌లోని 'సవేరా' (ఉదయం) పత్రికలో 1958లో అచ్చయింది. ఆ కథ హైదరాబాద్ రచయిత మఖ్దూం మొహియుద్దీన్‌ను కించపరిచే కథ అంటూ తీవ్ర సంచలనం రేకెత్తింది. కానీ మఖ్దూం ఆ కథ రాసినందుకు బానూను ఎంతగానో అభినందించారు. అంతేకాదు, తన ఆనందాన్ని 21-6-1959 నాటి ఉత్తరంలో ఇలా వెలువరించారు - "హైదరాబాద్‌లోని సామాజిక జీవితం, సంస్కృతీ సంప్రదాయాలు, నాటి పరిస్థితులను విస్మరించుకుంటూ రచనలు చేసిన రచయిత్రి మీరొక్కరే. ఈ రచనలు చదువుతుంటే శిథిలమవుతునన సామాజిక వ్యవస్థ దు:ఖం, వేదనతో పాటు కొత్తగా ఉదయించిన నవజాత ప్రజాతంత్ర శిశువు గుక్కపెట్టి ఏడుస్తున్నట్టుగా తీయని గొంతు నాకు వినిపిస్తోంది".

జిలానీ బాను మధ్యతరగతి కుటుంబాల, బడుగు జీవితాల్ని, కార్మిక కర్షక కర్మవీరుల పోరాటాల్ని కథలు, నవలల రూపంలో శక్తిమంతంగా, ప్రభావస్ఫోరకంగా చిత్రించిన రచయిత్రి. ఆమె కథా సంపుటి 'రాస్తా బంద్‌హై', లేఖల సంగ్రహం 'దూర్‌కీ ఆవాజ్', పాఠకుల విమర్శకుల మన్ననలు పొందాయి. ఆమె నవల 'ఐవానే గజల్' ఉర్దూ నవలా సాహిత్యంలో ఓ మైలురాయి.

జీలానీ బానూ వివిధ భాషా రచయితలతో, రచయిత్రులతో స్నేహ సంబంధాలు పెంచుకున్న విశిష్ట రచయిత్రి. గంగా యమునా సంస్కృతికి ప్రతీకగా నిలిచిన ఆమె మత సామరస్యానికి రాయబారిగా నిలిచింది. దేశ విదేశయాత్రలు సాగించి, మానవతా వాదాన్ని ప్రతిపాదిస్తూ నిరంతర రచనా వ్యాసంగంలో మునిగి తేలుతున్న ఆమె తన జీవితాశయాన్ని ఇలా ప్రకటించంది. "మతం, సైన్సు, రాజకీయాల అగ్నిగుండంలో నేడు ప్రపంచం నిలువునా దహనమై పోతోంది. భవిష్యత్తులో ఇలా ఎంతమాత్రం జరగడానికి వీల్లేదు.

అవును... నేనిప్పుడు రాయాల్సిన కథ ఇదే"

సుదూరం

స్నేహానికైనా బంధాలకైనా
దూరం అవగింజంత
మనసులు కలవాలి గాని
తలంపుకి వస్తే
గాలిలో పిట్టలా
రివ్వుమని ఎగిరే వాళ్ళం !

ఊరి చివర ఇల్లు కూడా
పక్కింటి గోడలా ఉండేది
కల్మషం ఎరగని మనసులో
ప్రేమాభిమానాలకు
ఆప్యాయతలకు
పట్టింపులు ఉండేవికావు!



మనం కలిసిన ప్రతిసారి
నీ కళ్ళలో దీపావళి మతాబులు
వెల్లివిరిసేవి
నా పెదవులపై పువ్వులు
విరగబుసేవి
పగలు రాత్రి మన కబుర్లతో
మైమరిచిపోయేవి!

బాధ్యతల ఊబిలో కూరుకుపోయి
ఊపిరి సల్పనపుడు
నీ మాటలు నాకు ఊరటనిచ్చేవి
నీకో సైన్యం ఉందనే ధైర్యం
చీకటిలో వెన్నెల నవ్వుల్లా
తోడుగా దారిచూపేది
కష్టాలను దాటే శక్తినిచ్చేది !

కానీ ఇపుడు
స్థితి, స్తోమతల జతకట్టి
నీకు నాకు మధ్య దూరం
నింగి నేలలా మారింది
దేహానికి నీడకు మధ్య
అహం అనే ముసురు కమ్మి
బంధాలు అనుబంధాలు
వెలిసిపోయాయి!!

– జ్యోతి మువ్వల, 9008083344

సాహితీ వార్తలు

6న 'వారణాసి - యాత్ర' ఆవిష్కరణ

యువ జర్నలిస్టు వినోద్ మామిడాల రచించిన యాత్రాచరిత్ర 'వారణాసి' ఆవిష్కరణ సభ ఈ నెల 6న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లోని రవీంద్రభారతి పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో నిర్వహించున్నారు. సభకు అయినంపూడి శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, ప్రముఖ కవి నిఖిలేశ్వర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. సభలో నవతెలంగాణ పూర్వ సంపాదకులు ఎస్. వీరయ్య, మామిడి హరికృష్ణ, మెర్సీ మార్గరేట్, వేముల శ్రీనివాసులు, సత్యనారాయణ, పరాంకుశం వేణుగోపాల్, దోర్బల బాలశేఖర శర్మ, కోయ చంద్రమోహన్ ప్రసంగిస్తారు.

8న 'హోమ్ మేకర్' ఆవిష్కరణ

తెలంగాణ రచయితల వేదిక (తెరవే) ఆధ్వర్యంలో, కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు నాంపల్లి సుజాత కవితా సంపుటి 'హోమ్ మేకర్' ని ప్రముఖ రచయిత్రి అనిసెట్టి రజిత ఆవిష్కరిస్తారు. కందుకూరి అంజయ్య అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో టి.కె. మణిమాల, జి.వి.శ్యాం ప్రసాద్‌లాల్, కె.రామలక్ష్మి, గాజోజు నాగభూషణం, బూర్ల వేంకటేశ్వర్లు, తోట నిర్మలారాణి, ఏదునూరి రాజేశ్వరి, సి.వి. కుమార్ అతిథులు గా పాల్గొంటారు.
– రవీందర్ విలాసాగరం

నేడు పాలమూరు సాహితి అవార్డు ప్రదానం

పాలమూరు సాహితి అవార్డుకు ప్రముఖ కవి డాక్టర్ జెల్ది విద్యాధర్ రావు రచించిన 'అంతరంగపు భాష' కవితా సంపుటి ఎంపికైంది. ఈ పురస్కార ప్రదానోత్సవం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ లోని కాళోజీ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక, క్రీడా, సాంస్కృతిక శాఖామంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ రానున్నారు. విశిష్ట అతిథిగా జిల్లా పరిషత్ ఛైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, గౌరవ అతిథిగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు, ఆత్మీయ అతిథిగా కోట్ల వెంకటేశ్వరరెడ్డి లు హాజరు కానున్నారు. వివరాలకు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ 9032844017 నంబరు నందు సంప్రదించవచ్చు.

సమ్మెట ఉమాదేవికి ఎం.ఎస్.ఆర్. సాహితీ పురస్కారం

ఎం.ఎస్.ఆర్ సాహితీ పురస్కారానికి కథా రచనతో పాటు బాలసాహిత్యంలో విశేషంగా కృషి చేస్తున్న ప్రముఖ కథా రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందించనున్నట్టు ఎం.ఎస్.ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు మలిశెట్టి శ్యాంప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో హైదరాబాదులో నిర్వహించే సాహితీ కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేస్తామన్నారు. కథా ప్రపంచం ఉత్తమ కథా సంకలనం కోసం ఎంపిక చేసిన మొదటి నాలుగు కథలు వరుసగా తల్లికూతురు మధ్యలో ఆమె (దేశరాజు, హైదరాబాద్), ఉన్నోడు లేనోడు (మూరిసెట్టి గోవింద్, కార్వేటి నగరం), వేకువ నక్షత్రం (బి.కళాగోపాల్, నిజామాబాద్), కప్పు తేనీరు (టి.వి.ఎల్. గాయత్రి, పూణె) ఎంపికయ్యాయి.

షేక్ హుసేన్ సత్యాగ్నికి జీవిత సాఫల్య పురస్కారం

కవిత విద్యా సంస్కృతిక సేవా సంస్థ అందించే జీవిత సాఫల్య పురస్కారాన్ని సీనియర్ రచయిత, తొలి తెలుగు ముస్లిం కథకుడు షేక్ హుసేన్ సత్యాగ్నికి అందించనుంది. ఈ నెల 15న కడపలోని సిపి బ్రౌన్ గ్రాంథాలయంలో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేయనున్నారు. ఇదే కార్యక్రమంలో భాషా, సామాజిక సేవల్లో కృషి చేసిన పలువురికి గౌరవ సత్కారం చేయనున్నారు. వివరాలకు 9177013845 నంబరు నందు సంప్రదించవచ్చు.

డా॥ యం.పురుషోత్తమాచార్యకు తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డ్

తంగిరాల కృష్ణప్రసాద్ 24వ స్మారక అవార్డ్‌ను జాతీయ పురస్కార గ్రహీత డా॥ ముడుంబై పురుషోత్తమాచార్యకు అందివ్వనున్నారు. నేడు ఉదయం 11 గంటలకు నల్గొండలోని ఎం.వి.ఎన్. విజ్ఞాన్ భవన్ ఆఫీసులో తంగిరాల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ సభలో ట్రస్ట్ చైర్మన్ తంగిరాల చక్రవర్తి, నవతెలంగాణ ఫ్యూచర్ ఎడిటర్ కె.ఆనందాచారి, హైదరాబాద్ బుక్ ఫెయిర్ వైస్ ప్రెసిడెంట్ కె.చంద్రమోహన్, బాలసాహిత్యవేత్త పుప్పాల కృష్ణమూర్తి, సమతాసేవా సమితి కార్యదర్శి కళారత్న చింతా వెంకటేశ్వర్లు, కవి, రచయిత సాగర్ల సత్తయ్య, కవి బి. గోపీకృష్ణ, తెలంగాణ సాహితి కోశాధికారి ఎ. మోహన్‌కృష్ణ, కె.వి.ఎన్.ఎల్. ప్రసన్న కుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

స్త్రీవాద గొంతుకే 'చైతన్య బావుట'



అక్షరమంటే జ్వలించే స్ఫూర్తి. కొన్ని సందర్భాలను కలిపికుట్టి పతాక కాగదాలుగా ఎగరవేసే చైతన్యదీప్తి. దీనిని కవితామయం చేసే క్షణాలు కాలాన్ని విజయబావుటాగా రూపుదిద్దుతాయి. అలాంటి ఒక ప్రయత్నమే కవయిత్రి స్వరూప "చైతన్య బావుట" కవితాసంపుటిలో చేశారు. ఇందులో ప్రతి కవితలోనూ స్త్రీ వాదం గొంతుక బలంగా ఉట్టిపడుతుంది.

జీవితంలో ఎన్ని ఆటంకాలు, సవాళ్ళు ఎదురైనప్పటికీ వెనకడుగు వెయ్యకుండా లక్ష్యసాధనలో అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉండాలి అన్న స్ఫూర్తిని అడుగడుగునా వీటిలో నింపారు. శ్రీ శ్రీ 'మహాప్రస్థానం' చదివినప్పుడు ఎలాంటి భావోద్వేగానికి లోనవుతామో, అలాంటి ఉద్వేగభరితమైన మానసిక చైతన్యమే ఈ కవితాసంపుటిని చదువుతున్నపుడు కూడా కలుగుతుంది. ప్రతిదాంట్లోనూ పిడికిలి బిగించాలి, పోరాడాలి అన్న పిలుపు పరోక్షంగా ఆడజాతిని హెచ్చరించి మేల్కొలుపుతుంది. ఈ పోరాట స్ఫూర్తిని అడుగడుగునా రగిలించి మానసిక చైతన్యవంతుల్ని చేస్తుంది. ఈ ప్రేరణలోంచే కొత్త ఉత్సాహాన్నీ ఊపునీ కలిగిస్తాయి.

"జీవితంలో
ఎన్ని అటుపోట్లు ఎదురైనా
అసూయ అవమానం తోడై వచ్చినా
గమ్యం వదలొద్దు" అంటూ చేసిన ప్రత్యక్ష హెచ్చరికలు పుస్తకం చదవడం ముగించిన తర్వాత కూడా ఆలోచనల్లో వెంటాడుతుంటాయి.



ఎన్. లహరి, 9885535506

"రాబోయే విజయాలను
పిడికిట్లో చూడాలి
ఆ గెలుపు చప్పట్లు
గుండెల్లో మోగాలి" అన్నపుడు రగిలే ఉద్వేగభరిత క్షణాలు కాలాన్ని చైతన్యవీచికలతో మంత్రముగ్ధం చేస్తాయి. ఇలాంటి వాక్యాలు ప్రతి స్త్రీ తన గుండె గోడ మీద లిఖించుకోవాల్సిన చరణాలు. చైతన్యానికి మానసిక ఉత్ప్రేరకాలుగా ఇవి పని చేస్తాయి.

"మహిళ అంటే
ఎందుకు పనికి రాని అతివ కాదు
సమస్త శక్తులను
ఎదుర్కొనే ధీరవనిత" అంటూ ప్రస్తావించిన సందర్భ వాక్యాలు కదలిక ఉన్న ప్రతి మహిళాలోకాన్నీ మేల్కొలుపుతాయి.

'నేను' అన్న కవిత ఒక ప్రత్యేకత కలిగినది. అతివలోని

"జీవితంలో
ఎన్ని అటుపోట్లు ఎదురైనా
అసూయ అవమానం తోడై వచ్చినా
గమ్యం వదలొద్దు"
అంటూ చేసిన ప్రత్యక్ష హెచ్చరికలు పుస్తకం చదవడం ముగించిన తర్వాత కూడా ఆలోచనల్లో వెంటాడుతుంటాయి.

అన్ని కోణాల్నీ ఇది స్పృశిస్తుంది.

"కన్నీరు" శీర్షికలో మీరు చెప్పిన ప్రతి అక్షరం శతశతాంశమూ అక్షరసత్యం.

చివరిగా ఓచోట చెప్పినట్టు
"గెలుపు నాదైతే
ఓటమి కూడా నాదే కదా" అనే తార్కికస్పృహ చదువరుల్ని కట్టి పడేస్తుంది.

'యోధురాలు' కవితలో మీరు చెప్పినట్టు..
" ఈ ప్రపంచంలో యుద్ధం చేయాల్సి వస్తే
అందరికంటే గొప్పగా యుద్ధం చేసేది మా ఆడవాళ్ళే " అన్న పంక్తులు ఆత్మవిశ్వాసానికి ఒక ప్రతీకగా నిలబడతాయి.

"కవయిత్రిని నేను
కలాన్ని కదిలిస్తాను" అంటూ ఓచోట మీరు చేసిన భావప్రకటనలో అప్రయత్నంగా శ్రీశ్రీ స్ఫురిస్తాడు.

'ప్రకృతి కన్నీరు' శీర్షికలో వర్తమాన చరిత్రను వాస్తవికంగా కళ్ళకు కట్టించారు. నిజాన్ని నిర్భయంగా ప్రకటించారు.

"పంచాభూతాలను సైతం
శాసించాలనే పిచ్చి ఆశతో
మనిషి చేసే మారణకాండను చూసి
ప్రకృతి కన్నీరు పెడుతోంది" అన్న పంక్తులు పర్యావరణ పరిరక్షణకి మనిషి కలిగించే విఘాతాల్ని, ప్రదర్శించే విరుద్ధ వికృతచర్యల్ని, చేష్టల్ని ఆర్ద్ర స్వరంతో తూర్పారబడుతూ ఎండగడుతుంది.

"సమరశంఖం" కవితలో చెప్పినట్టు..
"దోపిడీ పాలకుల పంథాన్ని
ధ్వంసం చేసే అస్త్రశస్త్రాన్ని" అంటూ విడమర్చి చెప్పిన పలుకులు ప్రమాదఘంటికల్ని మోగిస్తాయి.

'మృత్యువు' అనే కవితలో
"నాకు చాలా పనులు ఉన్నాయి
నేను రాలేను
నీతో నువ్వే వెనితిరిగి
వెళ్ళిపో మృత్యువా" అని వ్యక్తీకరించడంలోని భావగర్భిత మార్మికత తాత్విక స్పృహతో పాఠకుల్ని వెంటాడుతుంది.

'అనాథ' శీర్షికలో..
"లోకం చూడాల్సిన పాపను
శోకం చీకటిలో ముంచేసింది
తల్లిదండ్రులకు లేని బాధ
చెయ్యని తప్పుకు
ఆ పాప అనాథ అయ్యింది" అంటూ రాసిన వాక్యాలు కంటతడి పెట్టిస్తాయి.

ఇలా వైవిధ్యపూరిత వస్తువు ఇతివృత్తాలతో, సరళమైన శైలితో, గాఢత ఉట్టిపడే వాక్య నిర్మాణంతో ఈ కవితాసంపుటి అమూలాగ్రం ఆకట్టుకుని చదువరులను కట్టిపడేస్తుంది. వీటిలో మీ సొంతగొంతు వినిపిస్తుంది. సామాజిక కోణాల్ని బహుముఖ రూపకోణాల్లో ఆవిష్కరిస్తారు. సమీప భవిష్యత్తులో మీ నుండి మరిన్ని మేలైన కవితాసంపుటులు అక్షరచిగురులు తొడగాలని ఆకాంక్షిస్తూ స్వరూప కవిత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ స్వాగతిద్దాం.

బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామా

- టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డితో భేటీ
- రెండు రోజుల్లో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-ఆమనగల్

బీఆర్ఎస్‌కు ఆ పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సీఎం కేసీఆర్‌కు పంపించారు. అలాగే, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బాలాజీసింగ్ కూడా బీఆర్ఎస్‌కి రాజీనామా చేశారు. అనంతరం వారు హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రెండ్రోజుల్లో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతామని ప్రకటించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పోటీ చేయాలని భావించారు. ఈ క్రమంలో అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మరోసారి అవకాశం కల్పించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని అధిష్టానం నచ్చజెప్పి హామీ ఇవ్వడంతో వెనక్కి తగ్గారు. దాంతో అధిష్టానం ఆదేశాల మేరకు 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కసిరెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అనుచరుల మధ్య నెలకొన్న భిన్నాభిప్రాయాలతో పార్టీలో సముచిత స్థానం దక్కకపోగా సంక్షేమ పథకాల అమలులో కసిరెడ్డి అనుచరులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తన అనుచరుల నుంచి వస్తున్న ఒత్తిడి మేరకు ఎమ్మెల్సీ కసిరెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేసిన అనంతరం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్.. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డిని పోటీకి దింపేందుకు కాంగ్రెస్ అధిష్టానం సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖ నాయకులతో కలిసి రెండు మూడు రోజుల్లో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ఎమ్మెల్సీ కసిరెడ్డి తెలిపారు.

టర్కీ పార్లమెంట్ వద్ద ఆత్మాహుతి దాడి..

ఇస్తాంబుల్ : టర్కీ పార్లమెంట్ భవనం సమీపంలో ఆదివారం ఉదయం ఆత్మాహుతి దాడి జరిగింది. ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయానికి సమీపంలోనే ఈ పేలుడు జరిగినట్టు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసు అధికారులు గాయపడ్డారని టర్కీ అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికయ వెల్లడించారు. ఆదివారం ఉదయం ఓ వాహనంలో వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు పార్లమెంట్ వద్ద ఇంటీరియర్ మంత్రిత్వశాఖ భవనంలో ఉన్న సెక్యూరిటీ జనరల్ డైరెక్టరేట్ కార్యాలయం గేటు వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. పేలుడు తర్వాత భద్రతా బలగాలకు, మిగిలిన ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగినట్టు టర్కీ మీడియా తెలిపింది. ఈ కాల్పుల్లో రెండో ఉగ్రవాది మరణించినట్టు పేర్కొంది. వేసవి సెలవుల అనంతరం పార్లమెంటు సమావేశాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. సమావేశాల ప్రారంభానికి కొన్ని గంటల ముందు ఈ దాడి జరగడం గమనార్హం.

కన్నడ రచయితలకు బెదిరింపు లేఖలు..

- నిందితుడు హిందూత్వ సంస్థ కో కన్వీనర్

బెంగళూరు : కర్నాటకలో హత్య చేస్తానంటూ పలువురు రచయితలకు గత కొంతకాలంగా బెదిరింపు లేఖలు రాస్తున్న వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇటీవలే ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) అధికారులు శివాజి రావు జాదవ్ (41)ను దావణగెరెలో అరెస్టు చేశారు. జాదవ్ దావణగెరె జిల్లా హిందూత్వ సంస్థ కో కన్వీనర్ కావటం గమనార్హం. 8వ తరగతి మధ్యలో ఆపేసిన జాదవ్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నాడు. గతంలో జాదవ్‌పై రెండు కేసులు నమోదయ్యాయి. అతని తండ్రి దావణగెరె నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో గ్రూపు-డీ ఉద్యోగి. రచయితలందరికీ జాదవ్ బెదిరింపు లేఖలు రాశాడని బెంగళూరు నగర పోలీసు కమిషనర్ బీ.దయానంద తెలిపారు. నాలుగు జిల్లాలవ్యాప్తంగా అనేక పోస్టు బాక్స్‌ల దగ్గర పెట్టిన సీసీటీవీ నిఘా ద్వారా నిందితుడిని గుర్తించారు. అరెస్టు చేసి 13 రోజుల పాటు పోలీసు కస్టడీకి పంపారు. రచయితలను హత్య చేస్తానని బెదిరిస్తూ లేఖలు రాసేవాడని కమిషన్ తెలిపారు.

భారత్‌లోని ఎంబసీలో కార్యకలాపాలను నిలిపివేస్తున్నాం : ఆఫ్ఘనిస్తాన్

న్యూఢిల్లీ : భారత్‌లోని తమ దౌత్య కార్యాలయంలో ఆదివారం నుంచి తమ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్టు ఆఫ్ఘనిస్తాన్ వెల్లడించింది. ఈ మేరకు శనివారం రాత్రి ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. భారత్‌లో ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయంలో ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి కార్యకలాపాలను నిలిపివేసే నిర్ణయాన్ని ప్రకటించినందుకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపింది. భారత్ ప్రభుత్వం నుంచి మద్దతు లేకపోవడంతో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది. ఆఫ్ఘనిస్తాన్, భారత్‌ల మధ్య ఉన్న చారిత్రాత్మక సంబంధాలను, దీర్ఘకాల భాగస్వామ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పటికీ.. ఈ నిర్ణయం తీవ్ర విచారకరం అని రాయబార కార్యాలయం తెలిపింది.

యూపీలో మరో నిందితుడి కాల్చివేత

- ఆరేళ్లలో 183 మంది బలి

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని పోలీసులు శనివారం కాల్చి చంపారు. వైద్య పరీక్షకు తీసుకొని వెళుతుండగా నిందితుడు తమ కస్టడీ నుండి తప్పించుకొని పారిపోయాడని, దీంతో ఆతని కాలిపై కాల్పులు జరిపామని పోలీసులు చెబుతున్నారు. పోలీసుల నుండి తప్పించుకొని వెళ్లిన రెండు గంటల వ్యవధిలో నిందితుడు ఓ నాటు తుపాకీని సంపాదించాడని వారు తెలిపారు. ఒక కాలువ సమీపంలో నిందితుడు కన్పించాడని, తమను చూసి కాల్పులు జరిపాడని, దీంతో తాము కూడా ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చిందని వివరించారు. అయితే నిందితుడు ఎలా తప్పించుకోగలిగాడన్నది పోలీసులు చెప్పడం లేదు. నిందితుడి మృతదేహం వద్ద తుపాకీ, కొన్ని తూటాలు లభించాయి. ఎదురు కాల్పులలో కొందరు పోలీసులు కూడా స్వల్పంగా గాయపడ్డారని అంటున్నారు. కస్టడీ నుండి నిందితుడు తప్పించుకునే సమయంలో విధినిర్వహణలో ఉన్న పోలీసులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

2017 మార్చి నుండి 2023 మార్చి వరకూ యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఉత్తరప్రదేశ్‌లో 183 మంది వ్యక్తులు ఎదురు కాల్పుల ఘటనల్లో చనిపోయారు. ఇవన్నీ ఎన్‌కౌంటర్లేనని పోలీసులు చెప్పారు. అయితే ఇవి ముందస్తు పథకం ప్రకారం జరిగిన ఘటనలేనని, చట్టాన్ని ఉల్లంఘించి పోలీసులు ప్రజల ప్రాణాలు పొట్టనపెట్టుకున్నారని హక్కుల కార్యకర్తలు ఆరోపించారు. ఈ ఘటనల్లో 4,947 మంది గాయపడ్డారు. వీరిలో చాలా మందికి కాలిపై గాయాలవడం గమనార్హం. యూపీలో జరిగిన ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సమగ్ర నివేదికలు కోరింది. అయితే ఇవి బూటకపు ఎన్‌కౌంటర్లు కావని, ప్రభుత్వ ప్రోద్బలంతో జరిగినవి కూడా కావని సర్కారు అంటోంది.

కార్పొరేట్ ప్రయోజనాల కోసమే...

అటవీ చట్టంలో మార్పులు

పర్యావరణానికి హానికరం

జీవనభృతి కోల్పోనున్న అడవి బిడ్డలు

న్యూఢిల్లీ : అధికారం చేపట్టినప్పటి నుండీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా కార్పొరేట్ శక్తులతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రయోజనం కలిగించేలా ప్రణాళికలు రచిస్తోంది. ఇందుకోసం అటవీ సంరక్షణ చట్టాన్ని సవరిస్తోంది. అటవీ భూములలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి, కార్పొరేట్ సంస్థలు లాభాలు దండుకునేందుకు సాయపడబోతోంది. అంటే ఇప్పటి వరకూ ప్రభుత్వ రక్షణలో ఉన్న అటవీ భూములు ఇకపై కార్పొరేట్, రియల్ ఎస్టేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతాయి. ఫలితంగా ఇప్పటి వరకూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్న అటవీ భూములు కనుమరుగవుతాయి.



సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

అటవీ ప్రాంతంలోని ప్రతి అంగుళం భూమినీ కాపాడాల్సిందేనంటూ 1996లో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ భూమి ఎవరి చేతిలో ఉన్నా లేదా ప్రభుత్వ రికార్డులలో అటవీ ప్రాంతంగా నమోదైనా కాకపోయినా సరే దానిని పరిరక్షించాల్సిందేనని స్పష్టం చేసింది. వాస్తవానికి అటవీ ప్రాంతానికి సంబంధించి ప్రభుత్వం వద్ద రికార్డులు అసంపూర్తిగా ఉన్నాయి. అడవులకు ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనం అస్పష్టంగా ఉంది. పైగా అది అన్ని రాష్ట్రాలలో ఒకేలా లేదు. అటవీ ప్రాంతాన్ని గుర్తించేందుకు ప్రతి రాష్ట్రంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని, వాటికి అధికారిక గుర్తింపు ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించింది.

మంత్రివర్యుల వితండవాదం

అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు చేయడాన్ని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ సమర్థించుకున్నారు. ప్రైవేటు వ్యక్తులు మొక్కలు నాటే ప్రాంతాన్ని కూడా అడవులుగా నమోదు చేసే అవకాశం ఉన్నదని, దీనివల్ల వారు ఆ భూమిని వేరే అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉండదని, ఫలితంగా ప్రైవేటు వ్యక్తులు మొక్కలు నాటేందుకు ముందుకు రారని, అప్పుడు పచ్చదనాన్ని ఎలా పెంచగలమని ఆయన వితండవాదం చేశారు. ప్రైవేటు వ్యక్తులలో భయాన్ని పారద్రోలి, వారు మొక్కల పెంపకం చేపట్టేలా ప్రోత్సహించడానికే చట్టాన్ని సవరిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే మంత్రి గారి వాదనలో పస లేదని అర్థమవుతోంది. ప్రైవేటు వ్యక్తులు మొక్కల పెంపకాన్ని ఆపేస్తారన్న ఆయన అనుమానాలకు ఆధారాలేవీ లేవు. పైగా అడవులకు, మొక్కల పెంపకానికి సంబంధించిన నిర్వచనాల మధ్య చాలా తేడా ఉంది.

వివరాలేవి?

వాస్తవానికి ప్రభుత్వ ఉద్దేశమేమంటే అటవీ ప్రాంత పరిరక్షణకు స్వస్తి చెప్పి, సువిశాలమైన అటవీ ప్రాంతాన్ని వాణిజ్య అవసరాల కోసం అనుమతించడం. అడవులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడితే పర్యావరణానికి ఎనలేని నష్టం చేకూరుతుంది. అధికారిక రికార్డుల ప్రకారం దేశంలో ఎంత అటవీ భూమి ఉన్నదో ప్రభుత్వం బయటపెట్టడం లేదు. ఆ వివరాలే తెలియనప్పుడు అందులో ఎంత భూమిని వాణిజ్య అవసరాలకు కట్టబెడతారో చెప్పడం కష్టం. అయితే అది గణనీయంగానే ఉండవచ్చునని మాత్రం ఘంటాపథంగా చెప్పవచ్చు. ఉదాహరణకు హర్యానాలోని ఆరావళి పర్వత శ్రేణి అడవుల రికార్డులో చేరలేదు. దీంతో ఆ ప్రాంతాన్ని వాణిజ్య అవసరాలకు వినియోగించడం తేలికవుతుంది. పైగా ఆ ప్రాంతం రాజధానికి సమీపంలో ఉంది. వాణిజ్య ప్రాజెక్టులకు ఆకర్షణీయమైన ప్రదేశంగా మారుతుంది.

చర్యలు శూన్యం

సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసి 18 సంవత్సరాలు గడచినప్పటికీ 2014 వరకూ హర్యానా, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలు అటవీ భూములను గుర్తించేందుకు, వాటిని అధికారిక రికార్డులలో చేర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది కేంద్ర ప్రభుత్వానికి వరంగా పరిణమించింది. ప్రభుత్వ రికార్డులలో లేని అటవీ భూములకు రక్షణను తొలగించి, వాటిని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు ప్రారంభించింది.

వాటిలో భాగంగానే అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు చేస్తోంది. ప్రభుత్వ చర్య సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తోందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. అడవులను సంరక్షించేందుకు వీలుగా వెంటనే కోర్టు ఆదేశాలను పాటించాలని రాష్ట్రాలకు చెప్పాల్సింది పోయి తానే న్యాయస్థానం ఆదేశాలను తుంగలో తొక్కేందుకు సిద్ధపడింది.

అడవిని నమ్ముకున్న వారు ఏం కావాలి?

అడవులను వాణిజ్య అవసరాల కోసం దోపిడీ చేస్తే పర్యావరణానికి హాని జరగడంతో పాటు అడవుల పైనే ఆధారపడి జీవిస్తున్న ప్రజల మనుగడ ఏమవుతుందోనన్న భయాందోళనలు కలగడం సహజం. అటవీ ప్రాంతంలో నివసించే వారు తమ జీవన భృతి కోసం చిన్న చిన్న అటవీ వస్తువులను సేకరించి విక్రయిస్తుంటారు. అడవులను నాశనం చేసి, వాటిని వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తే ఆ అడవి బిడ్డల బతుకులు ఏం కావాలి? వారికి ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వమూ ప్రత్యామ్నాయ జీవన వనరులను కల్పించలేదు. అందుకే దళితులు, ఆదివాసీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక సంఘాలు మోడీ ప్రభుత్వ చర్యలను నిరసిస్తున్నాయి. అయినప్పటికీ కేంద్రం మాత్రం మొండిగా చట్ట సవరణకు పూనుకుంది.

చీకట్లో చదువులు

యూపీలో 14 వేలకు పైగా స్కూళ్లకు కరెంటే లేదు

డిజిటల్ బోధన అంటూ యోగి సర్కారు గొప్పలు



లక్నో : రాష్ట్రంలో డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నామని, దీనివల్ల తరగతి గదిలో విద్యార్థులకు మరింత సమర్థవంతంగా బోధించే అవకాశం కలుగుతుందని ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. అయితే యోగి ప్రభుత్వం మాటలకు, చేతలకు ఏ మాత్రం పొంతన ఉండడం లేదు. విద్యను డిజిటలీకరణ చేయాలంటే ముందు పాఠశాలలకు విద్యుత్ సదుపాయం తప్పనిసరి. కానీ రాష్ట్రంలోని 14,630 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు కరెంటు సౌకర్యమే లేదు. వీటిలో గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలే ఎక్కువగా ఉన్నాయి. దీంతో స్మార్ట్ తరగతులు, ఆన్‌లైన్ బోధన వంటివి అక్కడ సాధ్యపడడం లేదు.

ఇటీవల జరిగిన ఓ సమీక్షా సమావేశంలో ఉత్తరప్రదేశ్‌లోని వేలాది ప్రభుత్వ పాఠశాలలకు కనీసం విద్యుత్ సదుపాయం లేదన్న విషయం వెలుగులోకి వచ్చింది.

ఫ్యాన్లు, లైట్లే లేనప్పుడు ఇక డిజిటల్ బోధనకు అవకాశం ఎలా ఉంటుంది? కొన్ని పాఠశాలల దరిదాపుల్లో ఎలక్ట్రిక్ స్తంభాలు కూడా లేవు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పాఠశాలలకు త్వరలోనే విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇస్తోంది. రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖ వద్ద ఉన్న రికార్డుల ప్రకారం ప్రయాగరాజ్‌లో 309, ప్రతాప్‌ఘర్‌లో 406, ఫతేపూర్‌లో 405 పాఠశాలలకు విద్యుత్ సదుపాయం లేదు. ఉత్తరప్రదేశ్‌లో వాతావరణం వేడిగా ఉంటుంది. దీనికితోడు కరెంటు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు చెమటలు కక్కుకుంటూ కాలక్షేపం చేయాల్సి వస్తోంది.

చలికాలంలో అయితే పాఠశాలలు తెరచిన కొద్ది సమయం వరకూ విపరీతమైన చలిగా ఉంటుంది. పైగా మంచు పడుతుండడంతో తరగతి గదిలో చీకటి వాతావరణం అలముకొని ఉంటుంది. ఫలితంగా విద్యా బోధన సాగడం లేదు. గత రెండు సంవత్సరాలుగా అధికారులు సమీక్షలు జరుపుతూ కొద్ది మొత్తంలో నిధులు విడుదల చేస్తున్నప్పటికీ అవి ఏ మూలకూ సరిపోవడం లేదు.

గ్రామీణ ప్రాంతాలలోని మూడు వేలకు పైగా పాఠశాలల సమీపంలో విద్యుత్ స్తంభాలే లేవు. కొన్ని పాఠశాలలకు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో మాత్రమే విద్యుత్ స్తంభం కన్పిస్తుంది. 123 పాఠశాలలకు అయితే నాలుగైదు కిలోమీటర్ల దూరం వరకూ విద్యుత్ స్తంభాలు లేవు.

పోనీ స్తంభాలు ఉన్న చోట అయినా పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారా అంటే అదీ లేదు. గ్రామీణ ప్రాంతాలలో రోజుకు కనీసం 18 గంటలు కరెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే పాఠశాలలు పని చేసే సమయంలో సైతం కరెంట్ ఉండడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

మా గ్రామానికి ఎందుకొచ్చావ్..?

- ఎమ్మెల్యే 'చల్లా'ను నిలదీసిన మహిళలు



నవతెలంగాణ- ఆత్మకూర్

హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలో ఆదివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి భంగపాటు కలిగింది. తమ గ్రామంలోని దళితులకు దళితబంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వని ఎమ్మెల్యే.. తమ గ్రామానికి ఎందుకు వచ్చినట్టని దళిత మహిళలు ఎమ్మెల్యేను నిలదీశారు. ఉన్న వాళ్లకే అన్ని ఇస్తూ పేద వాళ్ళకు అన్యాయం చేస్తున్నావంటూ మహిళలు ఆరోపించారు. దాంతో అక్కడి నుంచి ఎమ్మెల్యే ద్విచక్ర వాహనంపై వెనుదిరగడంతో.. మహిళలు ఆయన్ని వెంబడించారు. కాగా, భారీ పోలీసు బందోబస్తు మధ్య శంకుస్థాపన పనులు చేసి వెనుతిరిగారు. మీకు దళిత బంధు, డబుల్ ఇండ్లు ఇస్తానని ఎమ్మెల్యే ఒకవైపు చెబుతున్నా.. ఇంకెప్పుడిస్తారంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధాని ప్రకటన మరో ఎన్నికల జుమ్లా : సీపీఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామంటూ ప్రధాని మోడీ చేసిన ప్రకటనలు మరో ఎన్నికల జుమ్లా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ చట్టంలాగే ఈ ప్రకటనలు కూడా ఎప్పటికీ నెరవేరుతాయో ఎవరికీ తెలియదని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు రావడంతో ఓట్ల కోసమే గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామనీ, అలాగే గతంలో సాధ్యం కాదని చెప్పిన పసుపు బోర్డు కూడా పెడతామని ప్రధాని బూటకపు ప్రకటనలు చేశారని విమర్శించారు. పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను దాదాపు పదేండ్లు అవుతున్న అమలు చేయని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు నమ్మబోరని తెలిపారు. ఎన్ని మాయ మాటలు చెప్పినా బీజేపీకి ఎట్టి పరిస్థితుల్లో ఓట్లు వేయబోరని ఆయన స్పష్టం చేశారు.

ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్..

- భోపాల్‌లో సేఫ్టీ ల్యాండ్

భోపాల్ : భారత వాయుసేనకు చెందిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో పైలెట్ ముందు జాగ్రత్తగా హెలికాప్టర్‌ను భోపాల్ సమీపంలోని మైదాన ప్రాంతంలో సేఫ్టీ ల్యాండ్ చేశారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్)కు చెందిన ఎఎల్‌హెచ్ 111 హెలికాప్టర్ రోజువారీ శిక్షణలో భాగంగా భోపాల్ నుంచి చకేరికి బయలుదేరింది. అయితే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో పైలెట్ అత్యవసర ల్యాండింగ్ చేశారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేద ఐఏఎఫ్ వర్గాలు వెల్లడించాయి. హెలికాప్టర్‌లో ఉన్న పైలెట్‌లు, ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది క్షేమంగా ఉన్నారని తెలిపాయి. హెలికాప్టర్‌లో తలెత్తిన సాంకేతిక లోపాన్ని సరి చేసేందుకు ఓ ప్రత్యేక బృందాన్ని ఘటనా ప్రాంతానికి పంపినట్టు ఆ వర్గాలు పేర్కొన్నాయి.

జమ్మూకాశ్మీర్‌లో రూ. 300 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం..

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లో రూ. 300 కోట్ల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాంబన్ జిల్లాలో ఓ వాహనంలో తరలిస్తున్న 30 కిలోల కొకైన్‌ను పట్టుకున్నట్టు సీనియర్ పోలీస్ అధికారి ఆదివారం తెలిపారు. అతిపెద్ద డ్రగ్స్ రవాణాలో ఒకదానిని రికవరీ చేయడంతో పాటు ఇద్దరు పంజాబ్ వ్యక్తులను అరెస్టు చేసినట్టు జమ్మూ జోన్ ఏడీజీపీ ముకేశ్ సింగ్ వెల్లడించారు. అరెస్టయిన స్మగ్లర్లు జలంధర్‌కు చెందిన సరబ్‌జీత్ సింగ్, ఫగ్వారాకు చెందిన హనీ బస్రాగా గుర్తించినట్టు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిలోని బనిహాల్ వద్ద శనివారం రాత్రి 10.30గంటల సమయంలో ఓ వాహనాన్ని అడ్డుకున్నారు. తనిఖీ చేయగా.. అందులో భారీగా డ్రగ్స్ ఉన్నట్టు గుర్తించారు. ఇది చాలా హైగ్రేడ్ కొకైన్ అని, దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.300 కోట్లు ఉంటుందని తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

దేశంలో దారుణమైన పరిస్థితులు

కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరం

మహాసభలో ప్రముఖుల ఆందోళన



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

దేశంలో నెలకొన్న దారుణమైన పరిస్థితుల్లో కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరమని అఖిల భారత అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. పాలకుల ద్వారానే భారతదేశంలో ఫాసిజం అడుగుపెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) రాష్ట్ర మూడవ మహాసభలు హైదరాబాద్ బొగ్గుల కుంటలోని డాక్టర్ సి.నారాయణరెడ్డి నగర్ సారస్వత పరిషత్తులో ఆదివారం ప్రారంభమయ్యాయి. తొలుత అరసం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన శాలను జాతీయ ఇప్టా ఉపాధ్యక్షులు కందిమళ్ల ప్రతాపరెడ్డి ప్రారంభించారు. అనంతరం అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.రామారావు సభాధ్యక్షతన జరిగిన సభలో పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మణిపూర్‌లో ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం రెండు తెగల మధ్య అల్లర్లు సృష్టించారని, మెజార్టీ తెగను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని విమర్శించారు.

ఆ రాష్ట్రంలో అటవిక కార్యకలాపాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో కొత్త లక్ష్యాల సాధన దిశగా సాంస్కృతిక ఉద్యమం సాగాలని స్పష్టంచేశారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాలకులు మారినా వారు వేసిన విష బీజాలను తొలగించేందుకు దశాబ్దాల కాలం పడుతుందన్నారు. వాటిని తొలగించడం సాంస్కృతిక ఉద్యమం ద్వారానే సాధ్యమన్నారు. దేశంలో ప్రజా సాంస్కృతిక పునఃనిర్మాణం అవసరమని, ఇందులో అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ ఉర్దూ అరసం ఉపాధ్యక్షులు ఔదేశ్ రాణి మాట్లాడుతూ.. మనుషులను చంపాలని ఏ మతమూ చెప్పడం లేదని, కానీ మతం పేరుతో దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మహిళపై దాడి జరిగితే మతంతో ముడిపెట్టకుండా ఒక మహిళగానే చూడాలన్నారు. అనంతరం ఆర్‌వీ రామారావు మాట్లాడుతూ.. జాతీయవాదం పేరుతో మతోన్మాదం వెయ్యి పడగలతో వచ్చిందన్నారు. సెక్యులర్, సోషలిస్టు పదాలు అధికారంలో ఉన్న వారికి కంపరంగా మారిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015లో ప్రచురితమైన పత్రికా ప్రకటనల్లోనే సెక్యులర్, సోషలిస్టు పదాలు కనిపించలేదని గుర్తు చేశారు. మానవత ప్రయోజనాల కోసమే అరసం ఏర్పడిందన్నారు.

కందిమళ్ల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రగతిశీల కళాకారులు, రచయితలు ఏకం కావాల్సిన అవసరం వచ్చిందని స్పష్టంచేశారు. వేల్పుల నారాయణ మాట్లాడుతూ.. ప్రగతిశీలవాదులు, మతోన్మాదులగా రెండు వేర్వేరు దారులు ఉన్నాయని, ప్రజల వైపు ప్రశ్నించే గొంతుకలుగా అరసం నిలుస్తుందన్నారు. వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామికవాదులపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. సమావేశంలో అతిథులను అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ ఆహ్వానం పలకగా, అరసం రాష్ట్ర కార్యదర్శి డి.కమలారెడ్డి వందన సమర్పణ చేశారు. సభానంతరం కమలారెడ్డి రచించిన "నా జ్ఞాపకాలు", నాలేశ్వరం శంకరం రచించిన "కవితా స్రవంతి" పుస్తకాలను కె.శ్రీనివాస్ పాటు అరసం నేతలు ఆవిష్కరించారు.

వట్టే జానయ్యపై అక్రమ కేసుల వెనుక మంత్రి హస్తం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నల్లగొండ జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మెన్ (డీసీఎంఎస్), బీసీ నేత వట్టే జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు వెనుక విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హస్తం ఉందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జానయ్య సతీమణి రేణుక, తల్లి ఐలమ్మ ఆయన్ను లిశారు. బీఆర్ఎస్ పార్టీకి తాము రాజీనామా చేసినట్లు తెలిపారు. 500 మందితో కలిసి బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జానయ్యపై భూకబ్జాలు చేశారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆయనేమైనా ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో భూములు అడిగారా? అని ప్రశ్నించారు. జానయ్యపై అక్రమ కేసులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులను రాజకీయంగా ఎదగకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు.

సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

వనపర్తి వాసుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. పల్లెల నుంచి పట్టణాలకు వలసలు ఆగి పట్టణాల నుంచి పల్లెలకు తిరిగొస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డ వారంతా తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామాల్లో వచ్చిన మార్పులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మాదాపూర్ ప్లాటినం హైట్స్‌లో నిర్వహించిన హైదరాబాద్‌లోని వనపర్తి వాసుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. తాగునీటికి తల్లడిల్లిన స్థితి నుంచి ఇంటింటికి నల్లా నీటితోపాటు ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్నామన్నారు. వనపర్తి జిల్లా అయిందనీ, లక్ష ఎకరాలకు పైగా సాగునీరు వస్తున్నదని గుర్తు చేశారు.

14న తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకెళ్తాం

రాష్ట్ర ప్రభుత్వ, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండో పీఆర్సీ ప్రకటించాలనీ, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీ తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నేతలు జె. వెంకటేష్, జె. కృష్ణారెడ్డి, జె. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో 40 వేల మంది, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 90 వేల మంది పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేస్తానన్న వాగ్దానం నేటికీ అమలు చేయలేదన్నారు. ఆరునెలలకోసారి రెన్యూవల్ కోసం తిప్పలు పడాల్సి వస్తోందని వాపోయారు. తక్కువ వేతనాలు, మరోవైపు పనిభారంతో వారు సతమతం అవుతున్నారని చెప్పారు. జీతాలూ 15వ తేదీ దాటినా ఇవ్వడం లేదన్నారు. ఈ కాలంలో అనేకమంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆత్మహత్యలకు కూడా పాల్పడిన ఘటనలున్నాయని వివరించారు. ప్రతి నెలా ఐదో తేదీలోగా జీతాలివ్వాలనీ, ప్రభుత్వ గుర్తింపు కార్డులిచ్చి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళలకు ఆరు నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని విన్నవించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియామకాల్లో ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్ వర్కర్లకు ప్రాముఖ్యతనివ్వాలనీ, వారి సర్వీసు ఆధారంగా దశల వారీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిలోగా సమాన పనికి - సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రూ.10 లక్షలు ప్రమాద బీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించాలనీ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రయివేటుసెక్యూరిటీ గార్డ్‌ల నూతన సమన్వయ కమిటీ ఎన్నిక

- కన్వీనర్‌గా యాటల సోమన్న

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రయివేటు సెక్యూరిటీ గార్డ్స్,అలైడ్ వర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర నూతన సమన్వయ కమిటీని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా యాటల సోమన్న, కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా కె.ఈశ్వర్ రావు(రాష్ట్ర కేంద్రం), డి.స్రవంతి, బి.సత్యనారాయణ (అపోలో సెక్యూరిటీ యూనియన్), శ్రీకాంత్, ఎస్.రవి కుమార్ (బుద్ధపూర్ణిమ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్), రామకృష్ణ, రామారావు (నాచారం పారిశ్రామిక సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్), టి.సాంబయ్య, భాస్కర్ (వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్) తో పాటు మరో 10 మందితో నూతన రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే గిరిజన యూనివర్సిటీ : తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గత పదేండ్లుగా గిరిజన యూనివర్సిటీ గురించి పట్టించుకోని కేంద్రం ప్రభుత్వం, ఇప్పుడు దాని గురించి ప్రస్తావించటం రాబోయే ఎన్నికల్లో లబ్దిపొందాలనే కుట్రలో భాగమేనని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాం నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని విభజన హామీలో స్పష్టంగా పేర్కొన్నా ఇన్ని రోజులు ఎందుకు కాలయాపన చేశారని ప్రశ్నించారు. యూనివర్సిటీ కోసం గత పదేండ్లుగా గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తున్న తరుణంలో ప్రధాని హడావిడిగా ప్రకటన చేయటంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. విభజన హామీల్లో భాగంగా యూనివర్సిటీ ప్రారంభించి ఉంటే..ఈ పాటికి వందలాది మంది గిరిజన విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించేవారని తెలిపారు.

అటువంటి అవకాశం కోల్పోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నిల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గిరిజనులు బుద్ధి చెబుతారని గ్రహించే ఆదివారం ప్రధాని మోడీ రూ.900కోట్లతో సమ్మక, సారక్కల పేరుతో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారని తెలిపారు. ఇది గిరిజనుల విజయమేనని పేర్కొన్నారు.

7న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

- తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉద్యమ కార్యాచరణపై చర్చించేందుకు హైదరాబాద్‌లోని సర్వే ఆఫ్ ఇండియా ఎదురుగా ఓ హోటల్‌లో తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆదివారం సమావేశమైంది. ఈ సమావేశంలో జేఏసీ చైర్మెన్ కె.రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్వీనర్ వీఎస్ రావు, కో కన్వీనర్ యాదయ్య, సభ్యులు బి.జక్రయ్య ఎన్. బుద్ధవిషాల్, జి.రాములు, ఆర్.దశరథ పాల్గొన్నారు. చారిత్రాత్మక సమ్మె ప్రారంభమైన అక్టోబర్ 5న 'ఆర్టీసీ పరిరక్షణ-కార్మికుల త్యాగాల దినంగా పాటిస్తూ అమరుల త్యాగాలు స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించాలి' అని సమావేశం తీర్మానించింది.

7న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేపట్టాలని నిర్ణయించింది. 2017 నుంచి రావాల్సిన వేతన సవరణ, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ఆ నాటి బేసిక్, డీఏ, 30 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ చేపట్టి నాలుగేండ్ల ఎరియర్స్ చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసింది. 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతోపాటు సమానంగా చేస్తూ మాస్టర్‌పేస్కేల్‌లో ఫిక్స్ చేయాలని కోరింది.

2013 వేతన సవరణ ఎరియర్స్ 50శాతానికి సంబంధించిన బాండ్ల డబ్బులు ఇప్పటి వరకు 8.75శాతం వడ్డీతో సహా చెల్లించాలని కోరింది. 173 నెలల డీఏ ఎరియర్స్ డబ్బులు చెల్లించాలని విజ్ఞప్తి చేసింది. సీసీఎస్‌కు యాజమాన్యం చెల్లించాల్సిన అసలు వడ్డీతో కలిపి రూ.1078 కోట్లు చెల్లించాల్సి ఉందని పేర్కొంది. ప్రతి నెల రికవరీ చేసిన డబ్బులు అదే నెలలో చెల్లించాలని డిమాండ్ చేసింది. ఎస్ఆర్‌బీఎస్ రూ. 540 కోట్లు, పీఎఫ్ రూ. 1270 కోట్లు, ఎస్‌బీటీ రూ. 140 కోట్లు చెల్లించాల్సి ఉందని గుర్తు చేసింది. ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. రిటైర్ అయిన కార్మికులకు చెల్లించాల్సిన టెర్మినల్ బెనిఫిట్ డబ్బులు ఇవ్వాలని కోరింది. ఈ సమస్యలను పరిష్కరించకుండా విలీనం జరిగితే 43వేల మంది కార్మికులు తీవ్రంగా నష్ట పోతారని హెచ్చరించింది. అందువల్ల రాష్ట ప్రభుత్వం వెంటనే స్పందించి విలీనాని కంటే ముందే వాటిని పరిష్కరించాలని జేఏసీ డిమాండ్ చేసింది.

కాంగ్రెస్‌లో రాకపోకలు షురూ...

కొత్త నేతలు వస్తున్నా... పాత నేతలు పోతున్న వైనం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారు వస్తుండగా... పోయేవారు పోతున్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కీలకమైన నేతలు హస్తం గూటికి చేరుతుండగా...అది తట్టుకోలేక కొంత మంది నేతలు అసంతృప్తితో బయటకు పోతున్నారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైఎస్ చైర్మెన్ బాలాజీసింగ్ ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. కాంగ్రెస్‌లో చేరేందుకు సమ్మతి తెలిపారు. అనంతరం వారు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నట్టు సమాచారం. అక్కడి టికెటు ఆశిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి కూడా అందుకు అంగీకరించినట్టు సమాచారం. కసిరెడ్డికి కల్వకుర్తి టికెటు ఇచ్చి, ఏఐసీసీ కీలక పదవిలో ఉన్న వంశీచంద్‌ను మహబూబ్‌నగర్ పార్లమెంటు నుంచి పోటీ చేయించాలని అధిష్టానం భావిస్తున్నట్టు తెలిసింది. కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌లో చేరితే, కల్వకుర్తిలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారనున్నట్టు చెబుతున్నారు. అందుకే పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కూడా ఆ నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. అందులో భాగంగానే కొంత కాలంగా బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న కసిరెడ్డితోనూ రేవంత్ చర్చలు జరిపారు. కారుపార్టీలో సౌమ్యుడిగా పేరొందిన బాలాజీసింగ్‌కు రెండుసార్లు టికెట్ ఇస్తామని చెప్పినప్పటీ హామీ నెరవేరలేదు. అయితే ఆయనకు జెడ్పీ వైఎస్ చైర్మెన్ పదవిని అధికార పార్టీ కట్టబెట్టింది. అయినా ఆయన సంతృప్తిగా లేరని తెలుస్తోంది. చాలా కాలంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు బాలాజీసింగ్, గొలి శ్రీనివాసరెడ్డి మధ్య తీవ్రమైన విభేదాలు కొనసాగుతున్నాయి. రెండు వర్గాలుగా చీలిపోయిన వారు పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యకర్తలు కూడా నలిగిపోతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆ నలుగురు శాంతించలేదు. జైపాల్‌యాదవ్ ఏకపక్ష దోరణి, నియంతృత్వ పోకడలు, ఇతరులను అణతొక్కాలనే పద్ధతులతో విసిగిపోయినట్టు వారు పదేపదే తమ అనుయాయుల వద్ద వాపోయారు. ఈ పరిస్థితుల్లోనే తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను పార్టీలోకి తీసుకోవడాన్ని తప్పుపడుతున్నారు.

కాంగ్రెస్ వ్యతిరేకుల చేతిలో పార్టీ బందీ : తిరుపతి

జీవితాంతం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తులకు నాయకత్వం అప్పగించడంతో, వారి చేతిలో పార్టీ బందీ అయ్యిందని తిరుపతిరెడ్డి లేఖలో పేర్కొన్నారు.కొందరు నేతలు కేవలం నోట్ల కట్టలను నమ్ముకుని రాజకీయాలుచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నడిబజారులో వారు నవ్వులపాలు చేయడం ఖాయమని పేర్కొన్నారు. ఒక నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా ఇలాంటి పరిణామాలను జీర్ణించుకొలేక, చూస్తూ పార్టీలో ఉండలేక, బరువు ఎక్కిన గుండెతో పార్టీని వీడుతున్నానని తెలిపారు. కాంగ్రెస్‌లో ఇన్నాళ్లు తనకు అన్ని విధాలుగా సహకరించిన వారందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

మెదక్ జిల్లాలో కాంగ్రెస్‌కు షాక్ తగిలింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌రావు, మరోనేత నక్క ప్రభాకర్ కాంగ్రెస్‌లో చేరారు. వీరి ముగ్గురికి టికెట్లు ఖాయమని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో మెదక్ అసెంబ్లీ సీటు ఆశిస్తున్న కాంగ్రెస్ నేత, మెదక్ జిల్లా అధ్యక్షులు మణికంఠ తిరుపతిరెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. రేవంత్‌రెడ్డికి భారీ లేఖను రాశారు. మల్కాగిజిరి టికెట్ ఆశిస్తున్న కాంగ్రెస్ నేత నందికంటి శ్రీధర్‌కూడా అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది.

ఫలితాలు సాధించే ప్రభుత్వాలకు సిలబస్ 'తెలంగాణ మోడల్'

- బీఆర్ఎస్ ప్రభుత్వ విజయానికి ఈ పుస్తకం చిహ్నాం : పట్టణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫలితాలు సాధించాలనుకునే ప్రభుత్వాలకు 'తెలంగాణ మోడల్' పుస్తకం ఒక సిలబస్ వంటిదని రాష్ట్ర మంత్రి కేటీ రామారావు అన్నారు. ఈ పుస్తకం తమ ప్రభుత్వం సాధించిన విజయానికి అక్షరచిహ్నామని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన 'తెలంగాణ మోడల్' పుస్తకాన్ని ఆదివారం ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. తమ ప్రభుత్వం సాధించింది నేటి విజయమే కాదనీ, రేపటి విజయాలకూ దిక్సూచి అని చెప్పారు. కేసీఆర్ దార్శనిక ఆలోచనలతో ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశానికి ఎలా నమూనా అయ్యాయో ఈ పుస్తకంలో రచయిత పొందు పరిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీ శంకర్, శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్, నవలా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరజ్యోతి డాక్యుమెంటరీని ఆవిష్కరించిన కేటీఆర్

తెలంగాణ అమరువీరుల త్యాగాలను కొని యాడుతూ నిర్మించిన అమరజ్యోతి డాక్యుమెంటరీని రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆదివారం ఆవిష్కరించారు. పది నిమిషాల నిడివి గల ఈ డాక్యుమెంటరీలో 1969 నుంచి రాష్ట్రావతరణ వరకు సాగిన ఉద్యమచరిత్రలో ప్రాణత్యాగం చేసిన అమరుల ఔన్నత్యాన్ని అద్భుతంగా చిత్రించారు. సమైక్యవాదుల కుట్రల ఫలితంగా యువకులు బలిదానాలకు దారితీసిన నేపథ్యాన్ని, ప్రజలను పోరాటానికి పురికొల్పడం కోసం ప్రాణాలు త్యాగం చేసిన విద్యార్థి వీరుల త్యాగనిరతిని గుండెలు కదిలించేలా ఈ డాక్యుమెంటరీ వివరిస్తుందని కేటీఆర్ అన్నారు. దీనికి రచన, వ్యాఖ్యానం చేసిన శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, దర్శకులు బాదావత్ పూర్ణచందర్‌ను మంత్రి అభినందించారు. ఇదే సందర్భంలో తెలంగాణ వికాస సమితి ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ వ్యాసాల సంకలనం 'నడక' పుస్తకాన్ని, పర్యావరణ పారిశుధ్య అంశాలపై డాక్టర్ గాదె వెంకటేశ్ రాసిన 'కసువు' పుస్తకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.

'లఖింపూర్' దుస్సంఘటనకు వ్యతిరేకంగా రేపు నిరసన దినం

ఎస్‌కేఎం, కార్మిక సంఘాల పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లఖింపూర్ దుస్సంఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఈనెల 3న మంగళవారం నిరసన దినం పాటించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఆదివారం హైదరాబాద్‌లోని హిమయత్‌నగర్ మగ్దుంభవన్‌లో ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు పశ్యపద్మ, టి. సాగర్, ప్రభాకర్, బిక్షపతి, జక్కుల వెంకయ్య, నాగిరెడ్డి, ప్రసాద్, బాలమల్లేష్, ప్రసాద్, కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు బాలరాజ్, వెంకటేశ్వరరావు, సూర్యం, ప్రభు లింగం తదితరులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జాతీయ సంఘాల పిలుపులో భాగంగా లఖింపూర్‌ఖేరిలో రైతులు, విలేకరి మరణానికి కారణమైన అజయ్ కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలపాలని కోరారు. ఆయన్ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించిన రైతులను వాహనాలతో తొక్కించి కిరాతకంగా హత్య చేసిన మంత్రి కుమారుడు అశీష్ మిశ్రను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరారు. రైతాంగ ఉద్యమ సందర్భంగా మోడీ రైతులకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. పంటల మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలనీ, రుణ విముక్తి చట్టం తేవాలనీ, కార్మిక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం నెలకు రూ. 26వేలు ఇవ్వాలన్నారు. 57ఏండ్లు నిండిన వారందరికీ నెలకు పదివేలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ భద్రత, సామాజిక సేవల కోసం ప్రయివేటీకరణను రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించి రోజుకు రూ. 600 వేతనం చెల్లించి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలన్నారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో త్వరితగతిన అమలు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. కౌలు రైతులను గుర్తించి రుణార్హత కార్డులు ఇచ్చి వారికి బ్యాంకు రుణం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల విద్యుత్తు సరఫరా నికరంగా చేయాలని డిమాండ్ చేస్తూ... జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఆహార భద్రత సాధించడమే స్వామినాథన్‌కు నిజమైన నివాళి

పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని సాధించడంతోపాటు ఆహార భద్రతను సాధించటం ఒక్కటే డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు నిజమైన నివాళి అని ఎస్‌కేఎం రాష్ట్ర నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆయన మరణం రైతులకు, సామాన్య ప్రజలందరికీ వ్యవసాయ దేశ అభివృద్ధికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. దేశ ప్రజల ఆకలి తీర్చేందుకు, రైతు ఆత్మహత్యలను నివారించేందుకు, పంటల దిగుబడి పెంచేందుకు ఆయన అహర్నిశలు పాటుపడ్డారని తెలిపారు. పంటలకు పెట్టే ఖర్చుకు అదనంగా 50శాతం కలిపి మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. తద్వారా రైతు ఆత్మహత్యలు ఉండవంటూ 2006లోనే ఆయన కేంద్రానికి సూచించారని తెలిపారు. డాక్టర్ స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

అమెరికా 'చిప్ యుద్ధం' విఫలం!

వాషింగ్టన్: తన ప్రత్యర్థి దేశాల సైనిక, సాంకేతిక శక్తిని బలహీనపర్చటంతోపాటు ఆర్థికాభివృద్ధిని కుంటుపడేలా చేయటానికి ఉన్నతస్థాయి మైక్రోచిప్ సాంకేతికతను అందుబాటులో లేకుండా చేస్తే సరిపోతుందని అమెరికా భావిస్తోంది. ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ సాంకేతికత మీద, వాటిని ఉత్పత్తిచేసే యంత్రాలపైన అమెరికాకుగల గుత్తాధిపత్యాన్ని ఉపయోగించి ఏకపక్షంగా చైనా, రష్యా కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టటమే కాకుండా తన ఇతర మిత్రదేశాలతోను అమెరికా అదేపని చేసేలా వత్తిడి చేస్తున్నది.

సాంకేతికతపైన అమెరికాకుగల గుత్తాధి పత్యాన్ని ఉపయోగించి అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దీన్నే ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తున్నాడు. ఇదే నేటి నూతన ప్రచ్ఛన్న యుద్ధ సారం. దీనికి పునాదిగా అణ్వస్త్రాల కంటే కూడా చిప్స్ సాంకేతికతే ఉంది. భవిష్యత్తులో రాబోయే టెక్నాలజీలను అమెరికా తన నియంత్రణలో ఉండాలనుకుంటోంది. అయితే అమెరికా తన ప్రత్యర్థి దేశాలపైన ఎన్ని ఆంక్షలను, నియంత్రణలను విధించినప్పటికీ కాలక్రమంలో ఈ విధానం పనిచేయటంలేదని తేలిపోయింది. చైనా ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ విపరీతంగా పెట్టుబడి పెట్టి చిప్స్ సాంకేతికతపైన పట్టును సాధించింది. రష్యా కూడా చిప్స్‌ను తన అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేసుకోవటమే లేక వివిధ వనరుల నుంచి సేకరించటమో చేస్తోంది.

ఈ విషయంలో అమెరికా లక్ష్యాలు ఎందుకు విఫలమవుతున్నాయనే ప్రశ్న సహజంగా తలెత్తుతుంది. అన్నింటికంటే ముందుగా తెలుస్తున్నదేమంటే ఆంక్షలు విధిస్తున్న తీరు నేటి బహుళ ధ్రువ ప్రపంచంలో తానే అన్నీ అయి ఆధిపత్యం చెలాయించిన ఏకధ్రువ ప్రపంచం కాలానికి చెందినవి కావటమే. 1990, 2000 దశాబ్దాల్లో నెలకొన్న ఏకధ్రువ ప్రపంచం మీద అమెరికా ఆధిపత్యం సమగ్రంగా ఉండేది. అటువంటి స్థితిలో అమెరికా తనకు నచ్చని చిన్న దేశాలను తన ఆంక్షలతో దారిద్ర్యంలోకి జారుకునేలా చేసేది. అలా ఆయా దేశాలను తన దారిలోకి తెచ్చుకునేది. ఎందుకంటే అటువంటి చిన్న దేశాలను ఆర్థికంగాను, సాంకేతికంగాను వెలివేయటం చాలా తేలిక. అలా ఆంక్షలు విధించటం ఏకధ్రువ ప్రపంచ లక్షణం. ఆ రోజుల్లో అమెరికా చెప్పిందే చట్టం. మిగిలినవాళ్ళు చేసింది, చేయవలసింది ఆ చట్టాన్ని అనుసరించటమే. అయితే కాలం మారి బహుళ ధ్రువ ప్రపంచం ఆవిర్భవించినప్పటికీ అమెరికా విధానం మారలేదు. గతంలోవలే తనకు నచ్చని ప్రాబల్య దేశాలపైన కూడా ఆంక్షలను విధించి వాటిని తన దారికి తెచ్చుకోవచ్చునే భ్రమలో అమెరికా ఉంది. తన ప్రాబల్యం తగ్గి ఇతర దేశాల ప్రాబల్యం పెరగటంవలన తాను విధించిన ఆంక్షలను అమలుచేయటం అమెరికాకు కష్టతరమౌతోంది. చిన్న దేశాలపైన కూడా అమెరికా ఆధిపత్యం ఇంతకు ముందులా సాగటం లేదు. నిర్దాక్షిణ్య ఆంక్షలను విధించి ఉత్తర కొరియాను అణ్వస్త్ర నిరాయుధీకరణ చేసేలా చూడొచ్చని ఒకప్పుడు అమెరికా భావించింది. కానీ అలా జరగకపోవటానికి ఇటువంటి దేశాలకు గతంలోకంటే మరిన్ని ప్రత్యామ్నాయాలు అందుబాటు లో ఉన్నాయి. అలాగే రష్యా క్షిపణులు అచి రకాలంలోనే అడుగంటు తాయనే అమెరికా అంచనాకు భిన్నంగా రష్యా కూడా తనకు కావలసిన ఎలెక్ట్రానిక్ చిప్స్ ను వివిధ సాధనాల ద్వారా నిరాటంకంగా సేకరించుకోగలు గుతుంది. తను పోటీపడకుండా తన ప్రత్యర్థి దేశాలను సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోకుండా ఆంక్షలతో నిలువరించవచ్చనే భ్రమ అమెరికాకు ఉండటంవల్లనే ప్రస్తుత పరిస్థితి తలెత్తింది. తన ప్రత్యర్థి దేశాలకు సాంకేతికతను అభివృద్ధి చేసుకునే సామర్థ్యంలేదని, ఆంక్షలతో తన ఆధిపత్యాన్ని కొనసాగించగలననే భ్రమ అమెరికాకు ఉంది. మరోవిధంగా చెప్పాలంటే మరే దేశమూ మైక్రో చిప్ లేక సెమీ కండక్టర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకుతాముగా అభివృద్ధి చేసుకోజాలవని అమెరికా భావిస్తోంది. ఇదెలా ఉందంటే అణుబాంబును తాను మొట్టమొదటిగా కనుగొన్నది గనుక ఆ పని ఇతర దేశాలు చేయజాలవని అమెరికా భావించినట్టు అనిపిస్తోంది. నేడు మైక్రోచిప్ జాతీయ భద్రతకు కేంద్రకంగా మారినందున ఇతర దేశాలు ముఖ్యంగా చైనా తనకున్న అపారమైన ఆర్థిక, సాంకేతిక వనరులతో సెమీకండక్టర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చు కోజాలనదని భావించటం అమాయ కత్వమే అవుతుంది. ఇటువంటి భ్రమల వల్లనే అమెరికా మైక్రోచిప్ సాంకేతికను ఆయుధంగా మార్చి గ్లోబల్ సెమీకండక్టర్ సప్లై చైన్‌ను తెగ్గొట్టింది. మరోవిధంగా చెప్పాలంటే అమెరికా బహుళ ధ్రువ ప్రపంచ ఆవిర్భావాన్ని అడ్డుకోవాలనే ప్రయత్నంలో కాల ప్రవాహానికి ఎదురీదుతోంది. తాను నిరాటంకంగా ఆధిపత్యం చెలాయించిన ఏకధ్రువ ప్రపంచంలోకి కాలాన్ని వెనుకకు మరల్చటం అమెరికాకు సాధ్యపడ దనేది చారిత్రక సత్యంగా ఇప్పటికే నిలిచింది.

14 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకెళ్తాం

- రాష్ట్ర ప్రభుత్వ, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండో పీఆర్సీ ప్రకటించాలనీ, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీ తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నేతలు జె. వెంకటేష్, జె. కృష్ణారెడ్డి, జె. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో 40 వేల మంది, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 90 వేల మంది పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేస్తానన్న వాగ్దానం నేటికీ అమలు చేయలేదన్నారు. ఆరునెలలకోసారి రెన్యూవల్ కోసం తిప్పలు పడాల్సి వస్తోందని వాపోయారు. తక్కువ వేతనాలు, మరోవైపు పనిభారంతో వారు సతమతం అవుతున్నారని చెప్పారు. జీతాలూ 15వ తేదీ దాటినా ఇవ్వడం లేదన్నారు. ఈ కాలంలో అనేకమంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆత్మహత్యలకు కూడా పాల్పడిన ఘటనలున్నాయని వివరించారు. ప్రతి నెలా ఐదో తేదీలోగా జీతాలివ్వాలనీ, ప్రభుత్వ గుర్తింపు కార్డులిచ్చి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళలకు ఆరు నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని విన్నవించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియామకాల్లో ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్ వర్కర్లకు ప్రాముఖ్యతనివ్వాలనీ, వారి సర్వీసు ఆధారంగా దశల వారీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిలోగా సమాన పనికి - సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రూ.10 లక్షలు ప్రమాద బీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించాలనీ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మణిపూర్‌లో ఇంకా ఎందుకు పర్యటించలేదు

- మోడీని ప్రశ్నించిన చిదంబరం

రామేశ్వరం : మణిపూర్‌లో గత 150 రోజుల నుంచి హింసాకాండ కొనసాగుతున్నా.. ఆ రాష్ట్రంలో ఇంకా ఎందుకు పర్యటించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం ప్రశ్నించారు. ఈ 150 రోజుల్లో వివిధ దేశాలు, దేశంలోని అనేక రాష్ట్రాలను సందర్శించిన మోడీకి మణిపూర్ వెళ్లడానికి మాత్రం సమయం దొరకలేదని విమర్శించారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకూ రాహుల్ నిర్వహించిన పాదయాత్రకు సంవత్సరం పూర్తయిన సందర్భంగా రామేశ్వరంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చిదరంబరం ప్రసంగించారు. మణిపూర్‌లో పరిస్థితి ఇంకా అదుపులోకి రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. సుమారు 60 వేల మంది తమ సొంత రాష్ట్రంలో శరణార్థులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా సిబ్బంది కూడా (అస్సాం రైఫిల్స్, మణిపూర్ పోలీసులు) ఒకరితో ఒకరు ఘర్షణ పడుతున్నారని చిదంబరం ఆరోపించారు. మణిపూర్‌లో పరిస్థితిని నియంత్రించలేకపోవడానికి బీజేపీ, ప్రధాని మోడీనే కారణమని విమర్శించారు. కేంద్రం, మణిపూర్‌ల్లో బలహీనమైన పాలన ఉందని ఆరోపించారు. ప్రధానిమోడీ తన పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ పరిస్థితిని ప్రతిపక్షాలు ఎన్నిసార్లు లేవనెత్తినప్పటికీ ప్రధాని పట్టించుకోలేదని విమర్శించారు.2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

పార్కులో మహిళకు పోలీసుల లైంగిక వేధింపులు

- యూపీలో మరో దారుణం

లక్నో : కాబోయే భర్తతో కలిసి పార్కుకు వెళ్లిన మహిళను పోలీసులు లైంగికంగా వేధించారు. కోరిక తీర్చాలంటూ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. భారీగా డబ్బులు డిమాండ్ చేశారు. చివరకు రూ.1000 బలవంతంగా పేటీఎం ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 13న నోయిడాకు చెందిన 22 ఏళ్ల మహిళ, 23 ఏళ్ల కాబోయే భర్తతో కలిసి ఘజియాబాద్‌లోని సాయి ఉపవన్ పార్క్‌కు వెళ్లింది. పోలీస్ రెస్పాన్స్ వాహనంలో విధులు నిర్వహించే ముగ్గురు పోలీసులు ఆ జంటను వేధించారు. కాబోయే భర్త చెంపపై కొట్టారు. కోరిక తీర్చాలని ఆ మహిళను పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ కుమార్ బలవంతం చేశాడు. ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ జంటను విడిచిపెట్టేందుకు ఒక పోలీస్ పది వేలు, మరో పోలీస్ ఏకంగా రూ.5.5 లక్షలు డిమాండ్ చేశాడు. ఆ జంటను సుమారు మూడు గంటలపాటు వేధించారు. చివరకు ఆ మహిళ మొబైల్‌లోని పేటీఎం యాప్ నుంచి రూ.1,000 ట్రాన్స్‌ఫర్ చేసుకుని విడిచిపెట్టారు. ఆ తరువాత కూడా పోలీసులు ఆ మహిళను వేధించారు. సెప్టెంబర్ 19న రాకేష్ కుమార్ ఆమెకు ఫోన్ చేశాడు. తన కోరిక తీర్చాలని అసభ్యంగా మాట్లాడాడు. ఆమె ఆ కాల్‌ను రికార్డ్ చేసింది. సెప్టెంబర్ 22న ఆ ముగ్గురు ఆమె ఇంటికి వెళ్లడంతో, ఆమె విసిగిపోయింది. అత్యవసర నంబర్‌కు కాల్ చేసి, ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న ఘజియాబాద్ పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేశారు. ఆమెను లైంగికంగా వేధించిన పోలీసులపై పలు సెక్షన్ల కింద సెప్టెంబర్ 28న కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న కానిస్టేబుల్ రాకేష్ కుమార్, హోంగార్డు దిగంబర్ కుమార్‌తోపాటు మరో వ్యక్తి కోసం వెతుకుతున్నారు. పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ కుమార్‌ను సస్పెండ్ చేసినట్టు పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. హోంగార్డ్‌పై చర్యల కోసం ఆ విభాగానికి లేఖ రాసినట్టు చెప్పారు.

ఏషియన్ గేమ్స్‌లో ఎగిరిన తెలంగాణ జెండా



- రాష్ట్రానికి పతకాల పంట :
- ఇషా, నిఖత్ ,నందిని అద్భుత విజయాలు

హైదరాబాద్: ఏషియన్ గేమ్స్ లో వివిధ క్రీడా విభాగాల్లో తెలంగాణ ఆణిముత్యాలు సత్తా చాటి, రాష్ట్రం గర్వపడే విజయాలు సాధించారని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్ గారి ప్రోత్సాహంతో చైనా వేదిక గా జరిగిన ఏషియన్ గేమ్స్ లో తెలంగాణ ప్రతిభకు పతకాల పంట స్వంత మారిందన్నారు.ఈ ముగ్గరి విజయం తెలంగాణ రాష్ట్ర యువత లో కొత్త ప్రేరణ కలిగించిందన్నారు.ఇషా,నిఖాత్,నందిని ల కు మొదటి నుంచి అన్ని విధాలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అండగా నిలవడం వల్లే ఏషియన్ దేశాల ను వెనక్కి నెట్టేసి తెలంగాణ బంగారాలు విజేత లు గా నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతిభ కలిగిన క్రీడా కారులకు సీఎం కెసిఆర్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆంజనేయ గౌడ్ అన్నారు.

అత్యంత టాప్ బ్రాండ్‌గా రష్యన్ బ్యాంకు

మాస్కో : "వార్షిక బ్రాండ్ ఫైనాన్స్ యూరోప్ 500" రేటింగ్‌ను అనుసరించి ఐరోపా ఫైనాన్షియల్ సంస్థలన్నింటిలోకెల్లా అత్యంత బలమైన బ్రాండ్లలో ఒకటిగా రష్యా ప్రభుత్వ బ్యాంక్ సబర్(గతంలో సబర్ బ్యాంకు) నిలిచింది. లండన్ స్థావరంగావున్న బ్రాండ్ ఫైనాన్స్ కన్సల్టెన్సీ 5000 పెద్ద సంస్థలను పరీక్షించి 100 నివేదికలను ప్రచురించింది. అలాగే వివిధ దేశాలకు చెందిన వివిధ సంస్థలకు ర్యాంకులను కేటాయించింది. ప్రపంచంలోని 500 అత్యంత బలమైన యూరోపియన్ బ్రాండ్లకు 2023వ సంవత్సరంలో వార్షిక యూరోప్ 500లో చోటు లభించింది. ఒక బ్రాండ్ తన వ్యాపారాన్నిఎలా నిర్వహిస్తుంది, తన కస్టమర్ల విశ్వాసాన్ని ఎలా నిలుపుకోగలుగుతుంది, తన ప్రతిష్టకు ఎలా భంగం కలుగకుండా చూసుకోగలుగుతుంది, తన బ్రాండ్ విలువను ఎలా పెంపొందించుకోగలుగుతుంది, ఎంత తెలివిగా తన పెట్టుబడిని పెట్టగలుగుతుంది, ఎలా తన మార్కెట్‌ను అభివృద్ధి చేసుకోగలుగుతుందనే విషయాల ఆధారంగా సదరు బ్రాండ్ బలం ఉంటుంది. హెచ్ఎస్‌బీసీ, సటాండర్, బార్క్లేస్‌లను అధిగమించి సబర్ యూరోప్ లో నాలుగవ అత్యంత విలువైన బ్యాంకుగా నిలిచింది. అంతేకాకుండా 40 టాప్ బ్రాండ్లలో 37వదిగా సబర్ ఉంది. దీనికి తోడు ఐరోపా బ్రాండ్లలో మిచెలిన్, లాంబోర్ఘిని, రోలెక్స్ ను వెనక్కునెట్టి 7వ బలమైన యూరోప్ బ్రాండ్ గా సబర్ నిలిచింది. విదేశీ మార్కెట్ల పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉన్నప్పటికీ రష్యన్ బ్యాంకు గొప్ప ఫలితాలను ఇవ్వగలిగింది. అలానే అనేక ఇన్నొవేటివ్ ఉత్పాదనలను, ప్రపంచ స్థాయి సేవలను అందించగింది. అంతేకాకుండా 11కోట్ల ప్రయివేటు, కార్పొరేట్ క్లైంట్ల విశ్వాసాన్ని పొందగలుగుతోంది.



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను తెలంగాణ గీతా కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ విడుదల చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ నర్సింహా గౌడ్, మొల్కాపురి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

సమస్యలు లేని కాలనీలే లక్ష్యం : ఎమ్మెల్యే బలాల



నవతెలంగాణ - సంతోష్ నగర్

సమస్యలు లేని కాలనీలే తన లక్ష్యం అని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్ఐసీ కాలనీలో ఆదివారం పర్యటించారు. తర్వాత కాలనీల్లో నెలకొన్న సమస్యలపై కాలనీవాసులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి కాలనీలోని గీతామందిర్‌కు అదనపు గదితో పాటు, పై అంతస్తులో మహిళా భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులను నాలుగు రోజుల్లో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమ్మెకు కేవీపీఎస్ మద్దతు



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఆశా వర్కర్లు చేస్తున్న పోరాటానికి కేవీపీఎస్ మద్దతు ఉంటుందని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం మనోహర్ అన్నారు. సరూర్ నగర్ హాస్పిటల్ పక్కన ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మల్లెపాక వీరయ్య, ఆలేటి ఎల్లయ్యలు మాట్లాడుతూ 5 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరారు. ఇంకా తదితర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనియెడల గర్భిణులు, పిల్లతల్లులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, మల్లెపాక వీరయ్య, వెంకన్న, ఎండీ లతీఫ్, ఎల్ శంకర్, ఆశాలు, హేమలత, కమల, అరుణ, మాధవి, విజయలక్ష్మి, ఉమా రమణ, కృష్ణవేణి, క్రాంతి, లావణ్య, వెంకటమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైశ్యుల డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్తా

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- చైతన్యపురి

వైశ్యుల డిమాండ్లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, వారికి అండగా ఉంటానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సరూర్ నగర్ స్టేడియంలో వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో ఆదివారం వైశ్యుల ఆత్మగౌరవం -హక్కుల సాధన కోసం ' వైశ్య గర్జన' సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యమ సమయంలో కూడా ఎంతో మంది ఆర్యవైశ్యులు అండగా ఉన్నారని గుర్తు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కార్పొరేటర్లుగా వైశ్యులకు కొన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటికే 11 డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించామని, మరికొన్ని ఇండ్లు ఇస్తామని చెప్పారు.

అనంతరం కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వైశ్య జాతి కోసం ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఉప్పల్ బాగాయత్‌లో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమిపై కమిటీ వేసి అధికారిని నియమించాలన్నారు. ఏ పార్టీ, సంఘాలకు వ్యతిరేకం కాదు అని అన్నారు. రాజకీయంగా మనం ఎక్కడున్నామో ఆలోచించుకోవాలని అన్నారు.

గతంలో 15 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని గుర్తుచేశారు. కుల గణన చేయాల్సిన ఆర్య వైశ్య మహా సభ పై ఉందన్నారు. వైశ్య గర్జన సభ చీలికల కోసం ఆర్య వైశ్య మహా సభ ఎంతో ప్రయత్నం చేసిందన్నారు. పదవులు అనుభవించి, సన్మానాలు పొంది.. పదవీ విరమణ తర్వాత దొంగ దీక్షలు చేస్తున్నారని మండిపడ్డారు. జాతిని కించపరిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. పేద వైశ్యులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కోరారు. ఈ సభలో ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ, వైశ్య వికాస వేదిక ప్రధాన కార్యదర్శి నంగునూరు రమేష్, కోశాధికారి కండె రామ్ నరేష్, గౌరవ సలహాదారులు బుక్క ఈశ్వరయ్య, కోదుమూరి దయాకర్ రావు, కాచం సుష్మ, కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా, కల్వ సుజాత, సంఘం నాయకులు పాల్గొన్నారు.

డిమాండ్లు

1. వైశ్య కమిషన్‌ను స్థాపించాలి.
2. జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో వాటా కల్పించాలి.
3. వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి.
4. ఈడబ్ల్యూఎస్‌లో వర్గీకరణ తేవాలి.
5. విదేశీ విద్యా సహాయ నిధిని ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు అందించాలి.
6. వైశ్య బంధును ప్రారంభించాలి.
7.సమగ్ర కుటుంబ సర్వే నివేదికలో అగ్ర వర్ణాల వివరాలు, జన సంఖ్య , గణాంకాలు ప్రకటించాలి.
8.వైశ్య ఇండియన్ ఛాంబర్ ఆఫ్ అండ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ఆర్థిక చట్ట పరమైన వెసులుబాటు కల్పించాలి.
9. రాష్ట్ర వ్యాప్తంగా ఇండస్ట్రియల్ కారిడార్లలో వైశ్య పారిశ్రామిక వేత్తలకు 25 శాతం కేటాయించాలి.
10. వైశ్య ఉమెన్ ఎంపవర్మెంట్ కోసం ఉమెన్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలి.

వయోవృద్ధులకు ఘన సన్మానం



నవతెలంగాణ - వనస్థలిపురం

ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయి స్థలి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వైదేహి నగర్ సాయిబాబా గుడిలో 80 వసంతాల నిండిన వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ రవీందర్ కుమార్, మండల రెవెన్యూ ఆఫీసర్ సునీతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ 80 వసంతాల నిండిన వారికి ఎలక్షన్ల పోలింగ్ తేదీ ముందు రోజు వారి ఇంటికి వచ్చి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని, దీనికి అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసింహ యాదవ్, జీహెచ్ఎంసీ ప్రభుత్వాధికారి బలరామ్, వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజేందర్ రెడ్డి, లక్కరాజు ప్రశాంత్, శ్రీనివాస్, నాగరాజ్, వేణుగోపాల్, ప్రసాద్, రామిరెడ్డి, రామ్మోహన్, ఆదిత్య సురేష్, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రవీందర్ గౌడ్, హనుమంతరావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

'అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు'



నవతెలంగాణ - హయత్ నగర్

మన్సూరాబాద్ పెద్ద చెరువు కొలన్‌లో వినాయక నిమజ్జనం పనులను విజయవంతంగా పూర్తిచేసిన అన్ని శాఖల అధికారులకు జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన కొలనును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడు మాదిరిగానే ఈసారి కూడా అన్ని రకాల సౌకర్యాలతో బ్రహ్మాండంగా వినాయక నిమజ్జనం జరిగిందన్నారు. అదే విధంగా రానున్న బతుకమ్మ పండుగను దృష్టిలో పెట్టుకుని కొలనులో నీళ్లను మొత్తం తొలగించి..మళ్ళీ ఫ్రెష్‌గా నీళ్లను నింపుతున్నట్లు తెలిపారు.

ప్రతి పక్షాలకు ప్రజా సమస్యలపై అవగాహన లేదు

- సుధీర్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన శిక్ష వేస్తారు
- సామ రంగారెడ్డిపై మండిపడ్డ మాజీ కార్పొరేటర్లు



నవతెలంగాణ - వనస్థలిపురం

ప్రతి పక్షాలకు ప్రజా సమస్యలపై అవగాహన లేదని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, భవాని ప్రవీణ్‌లు అన్నారు. ఆదివారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిపై లేనిపోని అపవాదులు వేస్తే ప్రజలే తగిన శిక్ష వేస్తారని అన్నారు. తెలంగాణ ప్రజలను గాలి వదిలేసింది కేంద్రమా లేక రాష్ట్రమా అన్నది తెలంగాణ ప్రజలకు తెలుసు అని అన్నారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన మొత్తం వెయ్యి కోట్లు బకాయిలు ఉన్నాయని ఆరోపించడం అవివేకం అని మండిపడ్డారు. 118 జీవో పై అవగాహన లేని సామ రంగారెడ్డి.. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామ రంగారెడ్డి పరిస్థితి అవినీతిలో కూరుకుపోయిందన్నారు. రంగారెడ్డి సొంత సోదరులే ఆరోపిస్తూ, నిన్న కాక మొన్న మేనకోడలు ఆస్తి చీటింగ్ చేశావంటూ అవినీతి ఆరోపణలు భరిస్తున్న సామ రంగారెడ్డికి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. సమైక్య రాష్ట్రం ఉన్నప్పుడు టాక్స్‌లు, తెలంగాణ ఏర్పడ్డాక టాక్స్‌లు ఎంతవరకు తగ్గాయో గ్రహించే ఆలోచన లేని ప్రతిపక్ష నాయకుడికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ, ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిలు బలంగా ఉన్నారని తెలిసే..పని పాట లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ నాయకుడు స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా దేవిరెడ్డి



నవతెలంగాణ - హయత్ నగర్

ఎల్బీనగర్‌లో ఉన్న మైనార్టీలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే సతీమణి దేవి రెడ్డి కమల అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చింతల కుంటకు చెందిన వితంతు మహిళ అయిన జాహిదా బేగంకు గత కొంతకాలంగా ఆరోగ్యం బాగలేదు, అదేవిధంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన వితంతు పెన్షన్ కూడా రావడం లేదు. దీంతో ఆమె ఎమ్మెల్యే సతీమణిని కలిసి తన పరిస్థితిని విన్నవించుకున్నారు. జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి తక్షణమే స్పందించి..తన చారిటీ తరఫున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



నవతెలంగాణ- సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ రక్షా పురం, కంచన్ బాగ్, బాబా నగర్, రాజనర్సింహారెడ్డి కాలనీ, లలిత నగర్, గౌలిపురా లాల్ దర్వాజా, పాతబస్తీ ఈదీ బజార్ సంతోష్ నగర్ కాలనీ పరిధిల్లో ఆదివారం మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు సంతోష్ నగర్ సీఐ పి. శివ చంద్ర, డీఐ, సిబ్బందిలను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మీర్ పేట్

సర్వ మానవ సమానత్వం శాంతి స్థాపనే లక్ష్యంగా మొహమ్మద్ ప్రవక్త బోధనలు ఉంటాయని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ఆదివారం పాష్ కాలనీలోని మజీద్‌లో జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు. మౌలానా, మహ్మద్ అలీ, గుంషావళి, గులామ్ మహ్మద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శమని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి అన్నారు. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడలోని 5వ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఉన్న ముస్లిం సోదరులను మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డితో కలిసి ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - ఎల్బీనగర్

మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కామేశ్వరరావు కాలనీ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కందికంటి శ్రీధర్ గౌడ్, ఉస్మాన్, సమీర్, సర్వర్, సోహైల్, జఫ్పార్, ఇబ్రహీం, షౌకత్, మహమ్మద్, అఫ్జల్, నవాజ్, సాయి,రమేష్ పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రత మనందరీ బాధ్యత'



నవతెలంగాణ - ఎల్బీనగర్

చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్త ఆధ్వర్యంలోస్వచ్ఛ సేవా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, కాలనీ వాసులు చారీ, కృష్ణ మూర్తి, ప్రభాకర్, రవి, భాస్కర్, పటేల్, బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, వేణు చారి, భాగ్యక్క, యశోద, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ- వనస్థలిపురం

పరిసరాల పరిశుభ్రత మనందరీ బాధ్యత అని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వయంగా శారదా నగర్ పార్క్, ఆలయ పరిసరాలు, కమలానగర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షణపై ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడు మాత్రమే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఆర్ సంస్థ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్ పేట్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 31వ డివిజన్ శ్రీ విద్యా టౌన్ షిప్ కాలనీలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్‌లో సౌత్ అండ్ పార్కు, రాఘవేంద్ర కాలనీలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ ఆయా కాలనీలలో పేరుకుపోయిన చెత్తను, రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, కాలనీ వాసులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జవాన్ యాదయ్య, నాగోల్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - హస్తినాపురం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని నందనవనం వాంబే కాలనీ, అనుపమ నగర్, హస్తినాపురం సౌత్ కాలనీలలో ఆదివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుపమ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, హస్తినాపురం సౌత్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాజు గౌడ్, శ్రీశైలం, మమత మల్లేష్ గౌడ్, రేణుక సంగిశెట్టి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలో ఆదివారం సీపీఐ నాయకులు షేక్ మొహమ్మద్, స్థానిక నాయకులు రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, సీపీఐ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని అంజిరెడ్డి నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ భవనం నందు ఆదివారం జీహెచ్ఎంసీ శానిటేషన్, కాలనీ వాసులు కలసి స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, జీహెచ్ఎంసీ జవాన్ నరసింహ, ఎస్.ఎఫ్.ఏ సురేష్, యాదగిరి, శేఖర్, నరసింహ, శరత్, సాయిరాం నగర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ముకుంద రెడ్డి, సెక్రటరీ చంద్రపాల్ రెడ్డి పాల్గొన్నారు.





నవతెలంగాణ - హయత్ నగర్

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని మన్సూ రాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్సూరాబాద్ పరిధిలోని మహావీర్ హరినా వనస్థలి నేషనల్ పార్క్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ జనరల్ అండ్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ సి హెచ్ వెంకటేశ్వరా రావు, అధికారులు తారకేశ్వర రావు, రామర్, రామ మూర్తి, శివ శంకర్,ఉద్యోగ సంఘం నాయకులు సత్యనారాయణ, చంద్రయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. ఆదివారం ఉప్పల్ ఇండోర్ స్టేడియంలో షటిల్, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. పోటీల అనంతరం గెలుపొందిన వారికి ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడా ఆడడం అలవాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి చెందిన ఒలంపిక్స్ క్రీడాకారులు, ఇంటర్నేషనల్ క్రీడా పోటీల్లో బహుమతులు పొందుతున్నారని కొనియాడారు. విన్నర్ ఏఎస్ఆర్‌వీ రాజు, నవీన్, మొదటి రన్నర్స్ :భారత్ - సతీష్, రెండో రన్నర్స్ : శ్రీధర్ - మధు నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ముదిరాజ్, జగన్, నారాయణరెడ్డి శ్యామ్ బాలు తదితరలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం వంగేటి పర్వత్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర

ఆపదలో ఉన్న వారిని తమ వంతు సహకారంగా అందుకుంటామని బీఆర్ఎస్ కీసర మండల ఉపాధ్యక్షుడు వంగేటి పర్వత్‌రెడ్డి అన్నారు. గోధుమకుంట గ్రామానికి చెందిన కట్ట రాములు ఇటీవల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పర్వత్‌రెడ్డి మృతుడి కుటుం బానికి రూ. 10వేల ఆర్థిక సాయం, 50కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

బ్రహ్మపురి కాలనీ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ అసోసియేషన్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ ప్రెసిడెంట్‌గా విశ్వరూపచారి, జనరల్ సెక్రటరీగాయాకుబ్, ట్రెజరర్‌గా భూపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. వారిని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సన్మానించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం



నవతెలంగాణ-కాప్రా

స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ..గాంధీజయంతి పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇక నుంచి అసోసియేషన్ తరపున ప్రతి నెలలో ఒకరోజు స్వచ్ఛభారత్ నిర్వహిస్తామన్నారు. కుషాయిగూడను శుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చక్రపాణి, కిషోర్, బాబు, వాసుదేవ, వెంకటేష్, యాదయ్య గణేష్, బ్రహ్మచారి, నందు, సారా శ్రీధర్ జనార్ధన్ పాఠశాల ఇన్‌చార్జి బాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో గోపాలన్ జయంతి



వతెలంగాణ-కాప్రా

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక పక్షపాతి, స్వాతంత్ర పోరాట యోధులు ఏకే. గోపాలన్ 119వ జయంతి నిర్వహించారు. ఆదివారం కమలానగర్‌లోని సీఐటీయూ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో కోమటి రవి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పి.బిచారి, ఏకే గోపాలన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమం చేయటంతో జైల్లో పెట్టారని గుర్తు చేశారు. కార్మికుల సమస్యల కోసం పోరాటం చేశారని చెప్పారు. కేరళ మంత్రిగా పనిచేసి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అనంతరం సత్యనారాయణ ఆధ్వర్యంలో 'కార్మికులకు శాస్త్రీయ దృక్పథం మానవ పరిణామం' అనే అంశంపై పీబీ. అధ్యయన తరగతిని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఉన్నికృష్ణ, రాజమల్లు, జయరాజ్, శివరామకృష్ణ, శివన్నారాయణ, బాలు, శ్రీమన్నారాయణ, మూర్తి పాల్గొన్నారు.

మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రాగిడి లక్ష్మారెడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మధుర చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. వాసవీ శివనగర్ కాలనీ, కుషాయిగూడలోని ప్రజలకు నరసింహారెడ్డి, కాంగ్రెస్ నేత పోచయ్య గౌడ్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సతీష్‌గౌడ్, ఖదీర్, నీరజ్‌రెడ్డి, శ్రీనివాస్, హీరాలాల్ నాయక్‌లు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు రాగిడి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మెన్ రాజు, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం

- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ ఫమేలా సత్పతి



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శగా ఉన్నాయని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిష నర్ అండ్ డైరెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పీర్జాదిగూడలో ప్రజల భాగస్వామ్యంతో 100 శాతం చెత్త సేకరణ చేస్తుండటం అభినందనీయం అన్నారు. ఆదివారం మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి చెరువు వద్ద 'స్వచ్ఛతా హీ సేవా' (ఏక్ తారీక్-ఏక్ గంట ఏక్ సాత్) కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం సేకరణపై హర్షం వ్యక్తం చేశారు.స్వచ్ఛ కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.

సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కు సందర్శన

మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కమిషనర్ నమ్య, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్‌లోని సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కు, వైకుంఠధా మాన్ని సందర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజు, యుగేందర్ రెడ్డి, పోచ య్య, అనంతరెడ్డి, హరిశంకర్‌రెడ్డి, నాయకులు పెంటయ్య, రవీందర్, సతీష్‌గౌడ్, మనోరంజన్ రెడ్డి, రఘు వర్ధన్‌రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభ, ఐటీసీ, వావ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఏఈ భిక్షపతి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మురళీ, ప్రజలు పాల్గొన్నారు.

25 వ డివిజన్ లో "స్వచ్ఛత హీ సేవ"

శ్రమదానం కార్యక్రమంలో భాగంగా 25వ డివిజన్ ప్రభుత్వపాఠశాలలో కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో జావేద్ ఖాన్, రాజేశ్వరి, లక్ష్మీ, అనురాధ, వాణి, శివరాజు, మల్లారెడ్డి, వెంకట చారి, రవి, నాని పాల్గొన్నారు.

బోడుప్పల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- రాష్ట్ర కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కార్మికశాఖమంత్రి మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి మూడు నెలల్లోనే రూ.30 కోట్ల నిధులను కేటాయించామని స్పష్టం చేశారు. ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో రూ.30లక్షలతో సీసీరోడ్డు, 15 డివిజన్‌లో రూ.2కోట్ల 56 లక్షలతో సీసీరోడ్డు పనులు, 4వడివిజన్‌లో రూ.68లక్షల వ్యయంతో సీసీరోడ్డు, 3వ డివిజన్‌లో రూ.50లక్షలతో సీసీరోడ్డు, 2వ డివిజన్‌లోని కనకదుర్గ కాలనీలో రూ.85లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో అన్ని కాలనీల ప్రజలకు కనీస సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. కరోనా రెండేండ్లు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించినా ఆ తర్వాత కాలంలో బోడుప్పల్ కార్పొరేషన్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామన్నారు. 15వ డివిజన్ అభివృద్ధి కోసం ఈసారి బడ్జెట్‌లో రూ.6కోట్ల నిధులను కేటాయించామన్నారు. డ్రయినేజీ పనులు పూర్తి అయ్యాయని, రోడ్ల అభివృద్ధిని త్వరగా చే పడుతున్నామన్నారు. ఇప్పటికే కాంట్రాక్టర్లకు వర్క్ ఆర్డర్లను ఇచ్చామని వెల్లడించారు. 15వ డివిజన్‌లో కాంగ్రెస్ కార్పొరేటర్ ఉన్నా ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ వచ్చాక 24గంటలు విద్యుత్, తాగునీరు అందిస్తున్నామని ప ఏర్కొన్నారు. 15 వ డివిజన్ ప్రజలకు సేవచేయాలనే ధ్యేయంతో టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసిన సిగురు రేణు రవికుమార్‌ను డివిజన్ ఇన్‌చార్జిగా నియమించామన్నారు. సమ స్యలను రేణురవికుమార్ తన దృష్టికి తెచ్చిన వెంటనే రూ.30కోట్ల 6లక్షల నిధులను కేటాయించామన్నారు. ప్రజాసేవ కోసం రేణు తన ఇంటిలోనే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. ఏపని అయినా మల్లన్నతోనే సాధ్యమవుతుందన్నారు. బోడుప్పల్ రెడ్డి కాలనీలో పార్కు పెండింగ్ సమస్యను పరిష్కరించామని తెలిపారు. సీనియర్ సిటిజన్ల కోసం నూతన భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. గ్రీన్ సిటీకాలనీకి రోడ్డు సమస్యను పరిష్కరించామని మంత్రి మల్లా రెడ్డి స్పష్టం చేశారు. మేయర్, కార్పొరేటర్ల సహకారంలో బోడుప్పల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్, బీజేపీల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్. కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు కొత్త శ్రీవిద్య, కొత్త చందర్‌గౌడ్,సింగిరెడ్డి పద్మా రెడ్డి,కొత్త స్రవంతికిశోర్ గౌడ్,కొత్త దురమ్మగౌడ్, భూక్య సుమన్ నాయక్. గౌడ్, కో ఆప్షన్ మెంబర్ రంగ బ్రహ్మన్న గౌడ్, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్. పులకండ్ల జంగా రెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్, కొత్త విక్రం గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్, తాల్కా శత్రుజ్ఞ పులకండ్ల కీర్తన్ రెడ్డి,సిగురు రవికుమార్ ముదిరాజ్, గ్రేటర్ మాజీ ఉపాధ్యక్షుడు పాండురంగ, మున్సిపల్ సిబ్బంది,వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'పండుగలు ఐకమత్యానికి ప్రతీక'



నవతెలంగాణ-శామీర్‌పేట

పండుగలు ఐకమత్యానికి ప్రతీక అని జర్నలిస్టు తీన్మార్ మల్లన్న అన్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నాభిశిలా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాంలీల యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి గణేషుడి వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మాపూర్‌కు చెందిన పారుపల్లి నాగభూషణం, ఎల్లగొని కిష్టమ్మలు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను శనివారం రాత్రి పరామర్శించారు. కార్యక్రమంలో సింగం భాగయ్య, రవి, జైహింద్, శ్రీశైలం, నరేష్, రాకేష్, భాస్కర్, ప్రభాకర్, శ్రీనివాస్, వటెం శ్రీనివాస్, జహంగీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఆదివారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రామకృష్ణ, అశోక్, మహేష్, మహేష్‌గౌడ్, వెంకటేష్ గౌడ్ , ఆంజనేయులు, భాగయ్య, భాస్కర్, కృష్ణ, రాములు, మల్లేశ తదితరులున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేష్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ భిక్షపతి, ఉసర్పంచ్ అంజిరెడ్డి, వార్డు సభ్యులు సత్యనారాయణ, భూపాల్‌రెడ్డి, సుధాకర్, మురళీ, నాయకులు దత్తు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, రాజు, ఆంజనేయులు, స్వామి, అబ్దుల్, రమేష్ , వెంకటేష్ గౌడ్, సాయి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయి గౌడ్ , మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల 20వేలకు వినాయకుడి లడ్డు కైవసం



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సుతారిగూడెం గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన రమేష్ ముదిరాజ్ పాల్గొని లడ్డును రూ.2లక్షల 20వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది రోజులు పూజలందుకున్న విఘ్నేశ్వరుడి లడ్డును దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో చామకూర మహేందర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ రజితావెంకటేష్, మహేందర్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుతాం



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్‌ను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుతున్నామని మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌గుప్తా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో చెత్తను ఊడ్చి, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలంతా ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అప్పుడే రోగాలు ధరిచేరవన్నారు. చెత్తను చెత్త ఆటోలోనే వేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, పలు డివిజన్ ల కార్పొరేటర్లు కో -ఆప్షన్ మెంబర్స్, నాయకులు, విద్యార్థులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నరు.

లయన్స్‌క్లబ్ ఆధర్యంలో మెగా మెడికల్ క్యాంపు



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావు నగర్ చారిటబుల్ ట్రస్ట్, కళామిత్ర యూత్ అసోసియేషన్, కుషాయిగూడ ఆధ్వర్యంలో సంయుక్తంగా మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును లయన్స్ డిస్ట్రిక్ట్ 320-సి పూర్వ జిల్లా గవర్నర్ కెన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..లయన్స్‌క్లబ్ ద్వారా పేదల ప్రజలకు చేసే సేవలను అభినందించారు. జీఎస్‌టీ కోఆర్డినేటర్ మండా సురేష్ కుమార్ శిబిరం నిర్వాహకులను అభినందించారు. ఈ శిబిరంలో 200 మంది పరీక్షలు చేయించుకున్నారు. కంటి పరీక్షలను కమలా నగర్ ప్లానెట్ ఆప్టికల్స్ నిర్వాహ కులు సునీల్, అనిల్ బృందం చేశారు. బీపీ, షుగర్, ఇతర జనర ల్ పరీక్షలను డా. అమరేష్ గోగరిక చేశారు. దంత పరీక్షలను డా.హేమంత్ నాయకత్వంలో డా.ఆర్యాస్ డెంటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్స్ నిర్వహిం చారు. రవికుమార్ ఆధ్వర్యంలో సన్‌సీడ్ హాస్పిటల్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 8 మందికి కాప్రా, ఏఎస్ రావు నగర్ లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించారు. క్యాంపులో క్లబ్ ప్రెసిడెంట్ విజయకుమార్ కంతేటి, క్లబ్ సెక్రటరీ సిహెచ్ వరప్రసాద్, కోశాధికారి చందన్ రాజు, డా. హేమంత్, కళామిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు, ఈసీఐఎల్ కంపెనీ నుండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బండారి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్‌కు చెందిన వేణుగోపాల్ అనే ఆటో డ్రైవర్ ఆక్సిడెంట్ గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకుడు కటార్ల భాస్కర్ ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చేఎన్నికల్లో లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, అప్పుడే స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి అన్నారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకను పురస్కరించుకొని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేందర్‌రెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ హాజరై ర్యాలీని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేసిందన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలే అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్స్ సభ్యుడు ఫారూక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్, సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, నాయకులు రాజశేఖర్, సతీష్‌గౌడ్, మతీన్, రఫీక్ ఉన్నారు.

'మెకానిక్‌ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా'



నవతెలంగాణ-కాప్రా

కప్రా సర్కిల్‌లోని టూ వీలర్ మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చంటి పేర్కొన్నారు. ఆదివారం కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో కాప్రా సర్కిల్ టూ వీలర్ మెకానికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా చంటి ప్రధాన కార్యదర్శిగా బుద్ధుడు, కోశాధికారిగా వినోద్, ఉపాధ్యక్షులుగా బేతాళ కృష్ణ, వెంకట్, సంయుక్త కార్యదర్శిగా మహేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. సభ్యులుగా కొండల్, కృష్ణ, రాము, రాజిరెడ్డి, వెంకటేష్ ,లక్ష్మణ్, రాము, ము ఖ్య సలహాదారులు శ్రీను, శివ, మహేంద్రచారి ఉన్నారు. మాజీ అధ్యక్షులు మహేంద్రచారి చంటికి బాధ్యతలు అప్పజెప్పారు.

కాంగ్రెస్‌లో చేరికల జోష్



నవతెలంగాణ-బోడుప్పల్

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరిగింది. ఆదివారం మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బోడుప్పల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నేతలు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయకర్త తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మరో తొంబై రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. దాని కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాడాని కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డ్ సభ్యుడు బొమ్మకు రమేష్, మాజీ ఎంపీటీసీలు దేవరకొండ వీరాచారి, అశోక్ యాదవ్, యువజన నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ బోడుప్పల్ నగర మాజీ అధ్యక్షుడు కుమార్, ముదిరాజ్ సంఘం నాయకుడు రాజు హస్తం కండువా కప్పుకున్నారు. రేవంత్‌రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తరుణ్‌గౌడ్, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుశాంత్ గౌడ్, కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్, కల్యాణ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కొత్త ప్రభాకర్‌గౌడ్, నాయకులు బాలరాజ్‌గౌడ్, శంకరయ్య, వీరారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివశంకర్, దిలీప్‌రెడ్డి, రాజు, హరినాథ్‌రెడ్డి, రాజురెడ్డి, నవీన్, రాజు, జంగయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

70వ వారం అంబేద్కర్ జ్ఞానమాల



నవతెలంగాణ-కాప్రా

జమ్మిగడ్డ బీ.జే.ఆర్ కాలనీలో అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం 70వ వారానికి చేరింది. జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు ఫూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు సామాజిక కార్యకర్త జైనీ రాజేశ్వర్ గుప్తా పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం చదవాలని సూచించారు. శ్రమ దోపిడి నుండి రక్షణ పొందే హక్కు ఆర్టికల్ 23లో పొందుపరిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, బీజేఆర్ కాలనీ అధ్యక్షులు ఎస్.ఏ రహీం జీ.ఆర్. రెడ్డి నగర్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, జ్ఞానమాల టీం సభ్యులు నరసింహ చారి, దయానంద్, నరేందర్ రావు, చిన్నారావు, మెకానిక్ కొండల్, నాగేష్, చందు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు

నవతెలంగాణ-దుండిగల్



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆదివారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. మౌళిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

గణపతి నిమర్జనంలో పాల్గొన్న మున్నంగి కిరణ్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్‌లోని జయరాం నగర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమానికి జయరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎంకే యూత్ అధ్యక్షులు మున్నంగి కిరణ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు కిరణ్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నంగి కిరణ్ రెడ్డి మిత్ర బృందం, బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు, మండప నిర్వహకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రి అరుంధతి హాస్పిటల్ సౌజన్యంతో యాప్రాల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన , స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. దుండిగల్‌లోని మర్రి అరుంధతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే రూపాయి ఖర్చులేకుండా, 24 గంటలు వైద్య సేవలు అందు బాటులో ఉంటా యన్నారు. ఎంతో ఖర్చు తో కూడిన అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా అందుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని నిర్వాహకులు చెప్పారు. వారికి ఉచితంగా మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసి డెంట్ ఉపేందర్ రెడ్డి, శివ, రాజేష్, సుమన్ గౌడ్, మహేష్, బబ్లు, ఉత్తమ్ రెడ్డి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రతి ఒకరు కృషి చేయాలి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నేతృత్వంలో కమిషనర్ రామకృష్ణ రావు, ప్రజాప్రతినిధులతో స్వచ్ఛత హేయ్ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ తరికి ఏక్ గంట ఏక్ సాత్ పేరిట ఆదివారం ఒక గంట పాటు భవ్యస్ ఆనందం, తుర్కా చెరువు , బండారి లేఅవుట్ వద్ద మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం..అనే నినాదం లో కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మన నగరాన్ని పరిశుభ్రంగా మార్చడానికి నిజాంపేట్ స్వచ్ఛ ఫైటర్స్‌తో నగరం వెలుపల చెత్తను తొలగించడానికి మాతో చేతులు కలిపి కలిసిరండి, పచ్చటి మన నగరాన్ని గర్వపడేలా చేద్దాం అంటూ బండారి లేఅవుట్ వద్ద స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు కలుపు మొక్కలను తొలగించి, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కాగలరని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జ్యోతి నరసింహ రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, బొర్రా చందు ముదిరాజ్, ఎస్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు, విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పౌరులు పాల్గొన్నారు.



అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా 'స్వచ్ఛత హీ సేవా"లో భాగంగా కే.సత్యనారాయణ రావు నేతృత్వంలో మున్సిపల్ ఆఫీస్ పరిసరాలలో శ్రమదాన కార్యక్రమమును నిర్వహించారు. నవతెలంగాణ-దుండిగల్



గౌతమ్ నగర్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రాము యాదవ్ నవతెలంగాణ-మల్కాజిగిరి



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్... నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలి



● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన టైలరింగ్ శిక్షణా తరగతుల సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం కూకట్‌పల్లి ఎస్.కె.ఎస్.ఆర్ గార్డెన్స్ లోని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని, ఖార్డ్ సంస్థ ద్వారా శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖార్డు సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు సేవ చేస్తున్న సుమన్ దంపతులను అభినందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఖార్డు సంస్థ ద్వారా శిక్షణ తీసుకున్న వారందరికీ తన సొంత నిధులతో 1000 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఇందుకు అనుగుణంగానే ప్రత్యేకంగా మహిళల కోసం ఖైత్లాపూర్‌లో 4 వేల గజాలు స్థలంలో భవన నిర్మాణం చేపట్టి అక్కడే మహిళా బ్యాంకు ఏర్పాటు చేస్తామని మహిళలకు శిక్షణ తరగతులు కూడా అక్కడే నిర్వహిసామని ఆయన అన్నారు. దీనికి మదర్ తెరిసా మహిళా భవనంగా నామకరణం కూడా చేస్తామని ప్రకటించారు. ఈనాడు మహిళలు అన్ని రంగాల్లోనూ ముందు ఉండి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఖార్డు స్వచ్ఛంద సంస్థ సుమన్ దంపతులు నిరుపేదలకు తమ వంతుగా నిత్యవసరాలు అలాగే మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నారని వారిని అభినందించారు.

3 వ తేదీన జరగబోయే ప్రగతి నివేదన సభ 5 వ తేదీకి మార్పు, కొన్ని అనివార్య కారణాలవల్ల, మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న కూకట్‌పల్లి నియోజకవర్గం, ప్రగతి నివేదన సభ అక్టోబర్ 3 వ తేదీ నుండి అక్టోబర్ 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు మార్చడం జరిగిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. దయచేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు మహిళా నాయకులు ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఆయన కోరారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఐకమత్యంతోనే శాంతి సమాజం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హిందూ ముస్లింల ఐక్యతతోనే శాంతి సమాజం నెలకొంటుందని జీడిమెట్ల, బాలానగర్, సీఐలు పవన్ కుమార్, భాస్కర్‌లు అన్నారు. ఆదివారం మహమ్మద్ ప్రవక్త జయంతి "మిలాద్ ఉన్ నబి" వేడుకలు కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్, పరిధిలోని పలు ప్రాంతాల్లో ముస్లిం మైనారిటీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐలు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలపడంతో పాటు తమకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని విధాలుగా సహకరించిన ముస్లిం సోదరులను అభినందించారు. ముందుగా ఐడీపీఎల్ చౌరస్తా నుండి గురుమూర్తినగర్, గిరి నగర్, గాంధీనగర్, రంగారెడ్డి నగర్, మీదుగా ఆస్బెస్టాస్ కమాన్, చౌరస్తా వరకు పోలీసుల బందోబస్తు మధ్య ముస్లిం సోదరులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు షేక్ సాబేర్, ఎండి.యూసుఫ్, ఎండి.అజీముద్దీన్, షారుక్, ఇబ్రహీం, రియాజ్ ,రఫీక్, గఫార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోలీసు అధికారులను మైనార్టీ సోదరులు శాలువాతో సన్మానించారు.

అందరికీ మెరుగైన వైద్య సేవలు అందాలి



● కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాల్సిన అవసరం ఉందని గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఆదివారం షేనాయ్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కరమైన జీవనం నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం



నవతెలంగాణ-మల్కాజిగిరి

వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం సీనియర్ సిటిజెన్సును గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఘనంగా సత్కరించారు. మల్లికార్జున్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులను వయోవృద్ధులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీ రాజు బి.ఆర్.ఎస్ నాయకుడు రాము యాదవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



వయోవృద్ధులను సన్మానించిన రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శ్రీ భారతి సంగీత సాహిత్యాల సేవ అభినందనీయం



నవతెలంగాణ-కల్చరల్

శ్రీ భారతి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో జరుగుతున్న సంగీత సాహిత్య సేవలు అభినందనీయం అని ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా దీక్షితులు కళా వేదిక పై శ్రీ భారతి మ్యూజిక్ అకాడెమీ నిర్వహణలో ప్రఖ్యాత నటుడు పద్మవిభూషణ్ డాక్టర్.అక్కినేని నాగేశ్వరరావు శత జయంతిని పురస్కరించుకొని వివిధ రంగ ప్రముఖులకు శ్రీ భారతి అక్కినేని పురస్కార ప్రధానోత్సవం సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా తిరుమల గ్రూప్స్ అధినేత నంగునూరి చంద్రశేఖర్ పాల్గొని, సీనియర్ నిర్మాత దర్శకుడు నిట్టల గోపాల కృష్ణకు విశ్వ కళా చైతన్య భారతి బిరుదుతో, ప్రముఖ సినీ నటుడు పృథ్వీ రాజ్‌ను నట చైతన్య భారతి బిరుదుతో పెద్దింటి రామంను విశ్వ కళా చైతన్య భారతి బిరుదుతో, యోగా గురువు లక్ష్మీనారాయణ చార్యులును ఆత్మీయ సత్కారం చేసి మాట్లాడారు. సత్కార గ్రహీతలు వారి వారి రంగాలలో ఖ్యాతి పొందారని పేర్కొన్నారు. భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూపు వ్యవస్థాపకుడు టీ.ఎస్.వీ.ప్రసాద్ అధ్యక్షత వహించిన సభలో అమెరికాలోని వాలీ వేదిక ప్రతినిధి కే.శారద,మిమిక్రీ కళా కారుడు అర్. సీ. ఎం.రాజు,శ్రీనివాస్, బర్హాన్,సాయిబాబు, నాద స్వర నిపుణులు షేక్ హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ స్థాపకులు చింతలపాటి సురేష్ స్వాగతం పలుకుతూ అక్కినేనినితో తమ సంస్థకున్న అనుబంధాన్ని వివరించారు. డాక్టర్ సత్య శ్రీ అభినందనలు తెలిపారు.

మర్రికి మద్దతుగా... బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా ఆదివారం పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. మల్కాజిగిరి నియోజక వర్గం 133 బొల్లారం డివిజన్ పరిధిలోని తుర్కపల్లి కార్యకర్తలతో ఆత్మీయ పలకరింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి చేర్చుకున్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై వీరంతా పార్టీలో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు మర్రి చెప్పారు. కార్యకర్త లే పార్టీకి మూలం అని తెలిపారు. నేడు పార్టీలో చేరిన వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేష్, సీనియర్ నాయకులు పరుశురాం, రమణ రెడ్డి, సాయి సూర్య ఎంక్లేవ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి , జాయింట్ సెక్రటరీ ఐలయ్య యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసుల, సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

● హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాలనీవాసులు సభ్యులు సహకరిస్తేనే సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించుకొని ఆదర్శనగర్ అభివృద్ధి సాధ్యపడుతుందని హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శనగర్ సహకార గృహ నిర్మాణ సంఘం సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య అధ్యక్షతన శనివారం సాయంత్రం సమావేశ హాల్లో కమిటీ సభ్యులు, కాలనీవాసులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిదారులు చెల్లించే డబ్బులు సకాలంలో చెల్లించి, సహకరించాలని కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. కాలనీవాసులు ఏ సమస్య ఉన్న సంఘం కార్యాలయంలోని డైరెక్టర్ల బృందాన్ని, కమిటీ సభ్యులను సంప్రదించాలని సూచించారు. సొసైటీ డైరెక్టర్లు ఎం.దుర్గ, వి. ఆంజనేయు లు చారి, కే.నాగభూషణం, నాగదేషి రవికుమార్, పి.వి.ఎల్. నాంచారమ్మ ఎస్. చంద్రశేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం



● మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌కు రూ 48.80 లక్షల కొత్త సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేపించినందుకు గాను భగత్ సింగ్ నగర్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్, సురేష్ రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న జాంగిర్‌ను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మాట్లాడుతూ కార్పొరేటర్ సహకారంతో సుమారు రూ.42 లక్షలతో భూగర్భ డ్రయినేజీ పైప్ లైన్ వేయించుకున్నాము అని తెలిపారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. ప్రతి బస్తీ, ప్రతి కాలనీలకు అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం తన బాధ్యత అని, అందుకే తను ప్రతి రోజు ఏ బస్తీల్లో ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకొంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ అధ్యక్షుడు జహంగీర్, సంక్షేమ సంఘం నాయకులు అంజాద్ సైదులు, గడ్డం కిష్టయ్య, గోపాల్ దాస్ సైదులు, కరీం భాయ్, యాకస్వామి, స్థానిక బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మిలాద్ ఉన్ నబీ' వేడుకలు

● కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్



నమాజ్, రోజా, జకాత్, హజ్ వంటివి కచ్చితంగా పాటిస్తూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గమే రాజమార్గమని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ఆదివారం శోభన కాలనీ, గౌతమ్ నగర్ ముస్లిం సోదరులు పేదల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నవితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహమ్మద్ సలావుద్దీన్, ఇస్మాయిల్, లతీఫ్, తాజుద్దీన్, షేక్ కరీమ్, బీఆర్ఎస్ నాయకులు రవీంద్రనాథ్ గౌడ్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మిలాద్ ఉన్ నబీ పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే మధువరం కృష్ణరావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. నవతెలంగాణ-బాలానగర్



మిలాద్ ఉన్ నబీ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే కేపీ వివేకనంద్...నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



మిలాద్ ఉన్ నబీ వేడుకలో పాల్గొన్న సబితా అనిల్ కిషోర్ గౌడ్.. నవతెలంగాణ-నేరేడ్‌మేట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

సాంప్రదాయాలకు ప్రతిరూపంగా ఐక్యతకు మారుపేరుగా తెలంగాణ

● ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

పండగలు సంస్కృతులకు సాంప్రదాయాలకు ప్రతిరూపంగా ఐక్యతకు మారుపేరుగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందని దేశంలో కలిసి కట్టుగా జరుపుకునే పండుగలు అరుదుగా ఉన్నాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. ఆదివారం ఖైరతాబాద్ నియో జకవర్గంలోనీ అన్ని డివిజన్ల పరిధిలో జరిగిన బంజారాహిల్స్,జూబ్లీహిల్స్, సోమాజిగూడ వెంకటేశ్వర కాలనీ డివిజన్లలో మిలాడ్‌ఉన్‌నబీ శాంతి ర్యాలీలో పాల్గొన్న మైనార్టీ సోదరులతో అదనపు డీసీపీ, హనుమంతరావు,బంజారా హిల్స్‌ఏసిపి సుబ్బయ్య ఇన్‌స్పెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల స్వచ్ఛతాహి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇస్లావత్ వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ వెంకన్న మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అక్టోబర్ 1 న ఏ తారీఖ్ ఏ ఘంటా శ్రమదానం ప్రతి భారతీయ పౌరులు ఒకగంట పాటునా తనవిధిగా పాటించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లాలని పరిసరాలు శుభ్రంగా ఉంచాలని 100 సంవత్సరాలు చరిత్ర గల ఓయూ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్ది గుర్తించేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బి. భాస్కర్, బి. వీరబాబు, రవి నాయక్, రమేష్ నాయక్, వెంకటేష్,బి. శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆభరణాల ఆలయంగా వేగాశ్రీగోల్డ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆభరణాల ఆలయం అన్ని సంస్కృతులు సాంప్రదాయాలకు నిలయంగా వేగాశ్రీ గోల్డ్ అభివృద్ధి చెందడం, ఈ సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం శుభ పరిమాణంగా భావిస్తున్నామని వేగాశ్రీగోల్డ్ నిర్వాహకులు తెలిపారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్‌లోని అద్భుతమైన సంస్థ వేగా శ్రీగోల్డ్ అండ్ డైమండ్స్ అక్టోబర్ 1వ తేది నుండి ప్రత్యేక ఆఫర్లను ప్రకటించినట్లు తెలిపారు. మొదట డైమండ్ సిటి, ధర రూ.55,999 బంగారు ఆభరణాలపై మజూరీ లేదని, పోల్కీ ఆభర ణాలపై మేకింగ్ వేస్టేజ్ చార్జీలు లేవన్నారు. తమ కస్టమర్ల కోసం ఉత్తేజకరమైన ఉచిత- బహు మతులని కూడా సంస్థ అందిస్తుందని, ఈ ఆఫర్లు 10వ తేదీ వరకు కొనసాగుతుందని యజమానులు నవీన్ కుమార్ వనమా, మణిదీప్ ఏచూరి, కళ్యాణ్ కుమార్ గొల్ల, సుధాకర్ వనమా, శ్రీనివాసరావు తెలిపారు. 1) ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ ద్వారా ప్రీ-వెడ్డింగ్ ఫోటోషఊట్ పొందాలని, 2) సెలబ్రిటీతో ఫోటోషూట్‌లో పాల్గొంటారని, 3) ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్టతో మీ అందాన్ని మెరుగుపర్చుకొనే అవకాశం ఉంటుంద న్నారు.4) పెళ్లి ఆభరణాల కొనుగోలుపై ఉచిత కపుల్ బ్యాండ్‌లు, 5) ముగ్గురు అదృష్టవంతులైన విజేతలు ఇంటర్నేషనల్ హాలిడే (కపుల్ ట్రిప్) గెలుచుకునే అవకాశాన్ని పొందుతారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



● పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లో జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ముస్లిం సోదరులతో కలిసి జెండా ఊపి, ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హిందూ, ముస్లిం సోదరులు ప్రతి పండుగను ఎంతో ప్రశాంతంగా జరుపుకుంటున్నారని అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భగంగా (మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా) శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో నుంచి శాంతి హితంగా ఊరేగింపుగా ర్యాలీను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శ్రీ నగర్ కాలనీ మిలాద్ ఉన్ నబీ కమిటీ, మరియు, మైనార్టీ కమిటీ పాల్గొన్నారు. బోరబండ బస్టాప్ వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా ఆయన పాల్గొని శాంతి హిత ర్యాలీను విజయ వంతం చేసారు. అనంతరం శాంతికి చిహ్నం గా పావురాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షుడు అప్పు ఖాన్, తన్ను ఖాన్,ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజుకుమార్ పటేల్,డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్,మైనార్టీ అధ్యక్షుడు మన్సూర్ వెంగళరావు నగర్ డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు డా.అఫ్తాబ్, చిన్నా రమేష్,రహమత్ నగర్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారు ఐకమత్యంగా కలిసి మెలిసి ఉండాలి

● సెంట్రల్ జోన్ డీసీపీఎం వెంకటేశ్వర్లు, అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి



నవతెలంగాణ - ముషీరాబాద్

అన్ని వర్గాల వారు ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఉండాలని సెంట్రల్ జోన్ డీసీపీఎం.వెంకటేశ్వర్లు అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ ఇన్స్పెక్టర్ జహంగీర్ యాదవ్ తెలిపారు. మిలాద్ ఉన్ నబీ పండుగ ఉత్సవాలలో భాగంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భోలక్‌పూర్ సంబంధించిన ముస్లిం పెద్దలు భోలక్‌పూర్, పద్మశాలి కాలనీ, రంగానగర్, బాకారం, ముషీరాబాద్ మెయిన్ రోడ్, ఇందిరానగర్, మహాత్మానగర్ తదితర ప్రాంతాలలో దాదాపు రెండు వేల మందితో ర్యాలీనీ నిర్వహించారు.ఈ ర్యాలీ కి పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీకి స్వాగతం పలికేందుకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ముందు వెల్కమ్ స్టేజి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ జోన్ డీసీపీఎం. వెంకటేశ్వర్లు అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ ఇన్స్పెక్టర్ జహంగీర్ యాదవ్ ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్, బోలక్ పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన ,యువ నాయకులు ముఠా జై సింహ, వివిధ మతాలకు చెందిన పెద్దలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ. హిందూ, ముస్లిం సోదరులు కలిసి మెలిసి ఉంటారని గంగాజమున తహజీబ్‌కు మంచి ఉదాహరణగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు.అన్ని వర్గాల వారు ఐకమత్యంగా కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముషీ రాబాద్ పోలీస్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

త్వరలోనే పీఆర్సీని సాధిస్తాం: పింగిలి శ్రీపాల్ రెడ్డి



నవతెలంగాణ-సిటీ బ్యూరో

వారం రోజుల్లో ముఖ్యమంత్రితో సమావేశం ఉంటుందని ఆ సమావేశంలో పీఆర్సీ కమిటీని నియమించి ఐఆర్ ప్రకటిస్తారని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు.పీఆర్టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు బి. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నారాయణగూడలోని పీఆర్టీయూ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి.. చర్చించి సభ్యులు ఆమోదించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కార్పొరేట్ హాస్పిటల్లోనైనా వైద్యం చేసుకునే విధంగా నూతన హెల్త్ కార్డులను ప్రకటిస్తారని తెలిపారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను పునః ప్రారంభించిందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఎం పోస్టును మల్టీజోన్ పోస్టుగా చేయడం వల్ల చాలామంది ఉపాధ్యాయులు తాజా ప్రమోషన్లలో నాట్ విల్లింగ్ ఇచ్చారని, హెచ్ఎం పోస్టును జోనల్ పోస్ట్ గా మార్చాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్ఎం గా పదోన్నతి పొందిన సంఘ బాధ్యులు ముజతబ ఆలి, పీవీఎల్ఎన్ మూర్తి,ప్రతాపరెడ్డి, నరసరాజు,రుక్మిణి లను జిల్లా శాఖ తరపున శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల బాధ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

● కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛతగా ఉండడం ఎంతో అవసరమని మన చుట్టూ ఉన్న వ్యర్థాలు తొలగించుకొని శుభ్రంగా ఉండడానికి ప్రయత్నం చేయ డంలో అందరి సహకారం కావాలని సోమాజిగూడ కార్పొ రేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఆదివారం డివిజన్ పరిధిలో స్వచ్ఛతే సేవా కార్యక్రమాన్ని ఉద్దేశించి పారిశుద్ధ కార్మికులతో కలిసి ఆమె చీపిరి పట్టి విధుల్లో ఉడ్చి వ్యర్థాలు తొలగించడంలో ప్రతి ఒక్కరు సహకారం అవసరమని అందుకు అందరూ విధిగా పరిశుభ్రతను పాటించాలని కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు స్థానిక పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ సాయికృష్ణ హాస్పటల్‌లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శంకర్ నాయక్ వాళ్ల తండ్రి పక్షవాతంతో చికిత్స పొందుతు న్న విషయం తెలుసుకొని నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ ఠాకూర్ బాలాజీ సింగ్ ఆస్పత్రిలో పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మంచి వైద్యం అదేవిధంగా చూడాలని అన్ని విధాలు గా అండ గా ఉంటామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పన కోసం కృషి

● మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్





నవతెలంగాణ-బేగంపేట్

నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నామని, అందుకోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం బేగంపేట డివిజన్ పాటిగడ్డలోని మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ సమీపంలో రూ.40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల ను, పాటిగడ్డలోని బంగారు మహేశ్వరి దేవాలయం సమీపంలో రూ.19.40లతో చేపట్టనున్న ఎస్ఎస్ ఫ్లోరింగ్ పనులను, ఎయిర్ లైన్స్ కాలనీలో రూ.28 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, ఎయిర్ లైన్స్ కాలనీలోని పార్క్‌లో రూ.22 లక్షలతో చేపట్టనున్న జిమ్ ఏర్పాటు, హాల్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధానంగా రోడ్ల నిర్మాణం, అభివృద్ధితో పాటు డ్రయినేజీ, వాటర్ లైన్ ల ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. పజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆరీఫ్, శేఖర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహై సేవలో పాల్గొన్న మంత్రి : బేగంపేటలోని పాటిగడ్డ లో నిర్వహించిన స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీపురు పట్టి పారిశుధ్య సిబ్బందితో కలిసి రోడ్లను ఊడ్చారు.

మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-బేగంపేట్

కేంద్రమంత్రిగా నాలుగున్నర సంవత్సరాలలో తనను గెలిపించిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ చేరారు.బీజేపీ ఎస్సీ మోర్చా హైదరాబాద్ నగర జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సనత్ నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్, మహంకాళి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మహంకాళి జిల్లా యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, బన్సీలాల్ పేట డివిజన్ మోర్చా అధ్యక్షులు దీపక్, సెక్రెటరీ గణేష్ తదితరులు పార్టీలో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు,సురేష్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

15 నుండి ఎస్ కే క్రియేషన్ ఆధ్వర్యంలో దాండియా

● పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఈఓ శ్రీకాంత్



నవతెలంగాణ-కంటోన్మెంట్

నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 15 నుండి ఎస్ .కే. క్రియేషన్ ఆధ్వ ర్యంలో మల్లారెడ్డి గార్డెన్‌లో దాండియా నిర్వహిస్తున్నట్లు ఎస్కే క్రియేషన్ సీఈఓ శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం మల్లారెడ్డి గార్డె న్‌లో దాండియాకు సంబంధించిన దాండియా ధమాల్ 2023 ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్‌తో పాటు కో ఫౌండర్ సాయి కిరణ్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15 నుండి 24 వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 11 గంటల వరకు, ఈ దాండి యా కార్యక్రమం ఉంటుందన్నారు. ఎస్ కె క్రియేషన్ దాండియా ధమాల్ 2023కు సంబం ధిం చిన టిక్కెట్లు 5 నుండి ఆన్‌లైన్‌లో అందు బాటులో ఉంటాయని, మల్లారెడ్డి గార్డెన్స్‌లో ప్రత్యక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవెంట్ పట్నరస్ వంశీ.అఖిల్ అభిన య, రాజ్ శ్యామ్, వెంకట్,మౌనిక, తేజ, రుమిన్, దాండియా కళాకారులు తదితరులు పాల్గున్నారు

స్వచ్ఛంజలి కార్యక్రమాన్ని నిర్వహించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

మోండా డివిజన్‌లో పలు చోట్ల స్వచ్ఛంజలి కార్యక్రమాన్ని కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ రోడ్ స్వాతి హోటల్ వద్ద రైల్వే మొదలుకొని స్టేషన్ క్లాక్ టవర్ అమరవీరుల స్తూపం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహిం చారు. దీనిలో భాగంగా రోడ్లపై ఉన్న చెత్తచెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో దీపిక కస్తూర్బా కళాశాల విద్యా ర్థులకు, సఖి సెంటర్ టీంకు, సిటీ సివిల్ కోర్టు లీగల్ సెల్ రైల్వే సిబ్బందిక జీహెచ్ ఎంసీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రాంతీయ బ్రాండ్‌లతో కలిసి పని చేస్తున్నాం

● గ్రోత్, సీఎక్స్ఓ మేఘా అగర్వాల్

నవతెలంగాణ-బేగంపేట

meesho

అక్టోబర్ 6 నుండి ఎంతో ఆసక్తిగా ఎదురుచూ స్తున్న పండుగ 'మీషో మెగా బ్లాక్ బస్టర్ సేల్'ని ప్రకటించింది. కంపెనీ తన విలువైన కస్టమర్లకు యాక్సెసిబిలిటీ, స్తోమత, ఎంపిక, అనుభవాన్ని పెంచడం కొనసాగిస్తుందని నిర్వాహకులు తెలిపారు. 30 కేటగిరీలలో 14 లక్షల మంది విక్రేతలు, 12 కోట్ల ఉత్పత్తుల జాబితాలతో, మీషో భారతదేశంలోని కస్టమర్‌లు ఈ పండుగ సీజన్ నుండి ఎంచుకోవడానికి సరసమైన ఎంపికలను కలిగి ఉండేలా చూడాలని లక్ష్యంగా పెట్టు కుంది. గత సంవత్సరంతో పోలిస్తే, వ్యక్తిగత సంరక్షణ అండ్ అందం, ఇల్లు అండ్ వంటగది అలాగే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు కేటగిరీలు 100శాతానికి పెరుగుతాయని భావిస్తు న్నట్లు తెలిపారు. గ్రోత్, సీఎక్స్ఓ మేఘా అగర్వాల్ మాట్లాడుతూ, పెరుగుతున్న పండుగ డిమాండ్‌ను నెరవేర్చడానికి, మేము లక్షలాది మంది విక్రయదారులతో పాటు దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ బ్రాండ్‌లతో కలిసి పని చేస్తున్నాము. మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్, అక్టోబర్ 6న ప్రారంభమై, కోట్లాది మంది భారతీయుల పండుగ షాపింగ్ ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో ఉంది.

గాంధీ నగర్‌లో లాస్య నందిత పర్యటన

● స్థానికుల నుండి అనూహ్య స్పందన



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ఆదివారం ఐదో వార్డ్ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ బస్తీలో పాదయాత్ర నిర్వహించారు. బస్తీలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు డప్పుచప్పుళ్లతో లాస్యనందితకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి లాస్యనంద వివరిస్తూ స్థానికులను కలిశారు. స్థానికుల కు అందిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. లబ్దిదారుల బాగోగులను అడిగి తెలుసు కున్నారు. బీఆర్ఎస్ సర్కారు మరోసారి అధికారంలోకి వస్తే ప్రజలందరికీ న్యాయం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, స్థానిక బీఆర్ఎస్ వార్డు ప్రెసిడెంట్ పెద్దాల నర్సింహయాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు,కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

బాలాపూర్‌లో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ ప్రారంభం





ప్రారంభించిన మహానటి కీర్తిసురేష్

నవతెలంగాణ-బేగంపేట్/మీర్‌పేట్

అంగరంగ వైభవంగా బాలాపూర్‌లో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ ఫ్యామిలీ మాల్‌ను ఆదివారం మహానటి కీర్తిసురేష్ ప్రారంభించారు. బాలాపూర్ చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్‌లో గంటల తరబడి ప్రయాణాలు చేసి సిటీకి వెళ్ళి షాపింగ్ చేయవలసిన అవసరం లేకుండా 5 అంతస్థులు, 25,000 చ॥ అడుగులలో కుటుంబమంతటకీ షాపింగ్ ఒకోచోట చేసుకునేవిధంగాపట్టు, ఫ్యాన్సీ, హై-ఫ్యాన్సీ, చుడీదార్స్, వెస్ట్రన్వేర్, బెడ్ షీట్స్, మెన్స్ బ్రాండెడ్, కిడ్స్వేర్, ఎథినిక్వేర్తో సహా ఒక్కో విభాగానికి ఒక్కో అంతస్థు కేటాయిస్తూ ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ షాపింగ్ అనుభూతిని ఇస్తూ.. మార్కెట్ ధరల కన్నా తగ్గింపు ధరలకు విక్రయిస్తు న్నామని ఈ షాపింగ్ మాల్ ద్వారా మరో 300 మందికి ఉపాది కలిపిస్తున్నామని సం స్థ అధినేత అల్లక సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకను ఇంతటి ఘన విజయం చేకూర్చినందుకు, కస్టమర్లకు పోలీస్ శాఖ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పరిసరాలు శుభ్రత ప్రతి ఒకరి బాధ్యత





డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక డివిజన్, లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో జిహెచ్ఎంసి ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ఛత హి సేవ మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పారిశుద్ధ కార్మికులు (శానిటేషన్ సిబ్బందులతో) వైద్య ఆరోగ్యశాఖ ఆశా వర్కర్లతో కలిసి రోడ్ల పరిసరాల చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ హైదరబాద్‌నగర వ్యాప్తంగా మాస్ క్లీనింగ్ డ్రైవ్ ను చేపట్టాలని ఈ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ నగరం మొత్తం చేపట్టి నగరాన్ని సస్యశ్యామలంగా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ ఆఫీసర్ సోషల్యా రాంకీ సంస్థ అధికారులు, ఆశా వర్కర్లు, జిహెచ్ ఎంసి ఎస్ఎఫ్ఏ లు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి మనం అందించే సరైన నివాళి స్వచ్ఛభారత్

గాంధీ జయంతి సందర్భంగా ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్ అనే నినాదంతో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆదివారం తార్నాక చింతల్ అంబేద్కర్ నుంచి తార్నాక చౌరస్తా వరకు శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి. పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ పేరుతో తొమ్మిది సంవత్సరాల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ ఉద్యమాన్ని ప్రారంభించారని బండ కార్తీక రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీకి మన అందించే సరైన నివాళి అంటే అది స్వచ్ఛభారత్ అన్నారు.

హబ్సిగూడ డివిజన్‌లో రామంతాపూర్ హోమియోపతి కళాశాల లోహబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లింగరాజు కళాశాల సిబ్బంది విద్యార్థులు బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకటేష్ గుప్త, మహిళా మోర్చ అధ్యక్షురాలు,రాగి లతా వెంకట్ రెడ్డి,సాదినేని గీత జిహెచ్ఎంసి సిబ్బంది సూపర్ వైజర్ సుదర్శన్, జవాన్ సురేష్ పాల్గొన్నారు.

ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ఎన్సీసీ ఆధ్వర్యంలో

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎన్సీసి క్యాడేట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఓయూలో ల్యాండ్ స్కేప్ చెరువులో ఉన్న వ్య ర్థాలు అన్ని తొలగించి శుభ్రం చేశారు.అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఎన్సీసీ కోఆర్డినేటర్‌డా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇఫ్లూ ఆధ్వర్యంలో: ఇఫ్లూ ఆధ్వర్యంలో స్వచ్ఛత దివాస ను సందర్భంగా వీసీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. అధ్యాపకులు విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నవీన్ యాదవ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లోని కృష్ణవేణి హై స్కూల్ వద్ద, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బోరబండ నుంచి ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఆహార పదార్థా లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ముస్లిం సోద రులకు సూచించారు. అనేకమంది హిందూ, ముస్లిం సోదరులు పాల్గొని ర్యాలీగా వచ్చిన వారికి అభినందనలు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-బేగంపేట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని పిలుపునిచ్చిన సనత్ నగర్ కార్పొరేటర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్ర మాన్ని కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి చేపట్టారు పట్టణ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం శుభ్రత విషయంలో ముఖ్య భూమిక పోషిస్తుందని పరిశుభ్రత విషయంలో ముం దంజలో ఉందని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి సూపర్‌వైజర్లు అరవింద్, ప్రభాకర్, కైలాష్, బీఆర్ఎస్‌నాయకులు ఖలీల్ బేగ్, పుష్పలత, పద్మ , ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

నేడు డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం



-హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాత్మాగాంధీ జయంతి సంధ్భంగా నేడు హైదరా బాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పా టు చేయనున్నట్టు డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటి తెలిపారు. ఉదయం 10 గంటలకు సికింద్రాబా ద్‌లోని ప్యాట్నీ సెంటర్, హరిహరా కళాభవన్ వద్ద ఉన్న డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం ప్రారంభమవుతుంది తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని,ప్రతి ఒక్కరూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళి అర్పించాలని కోరారు. ఆసక్తి కలవారు క్యాంప్ ఇన్‌చార్జి శ్రీనివాస్ 9603408759కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని వెంకట్ తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలను శుభ్రంగా ఉంచుకోవాలి



-హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి సూచించారు. అదాశన్ సారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆదివారం పాన్ బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక అరోగ్య కేంద్రంలోని చెత్తను తొలగించి శుభ్రపర్చారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకట్ మాట్లాతూ ప్రతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాకానాను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి వైద్యాధికారులు, సిబ్బంది శ్రమదానం చేయాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో మాత్రమే ప్రజలకు ఆరోగ్యవంతమైన సౌకర్యాలు అందించగలుగుతామని తెలిపారు.

ప్రయివేట్ టీచర్స్ శ్రమ చాలా విలువైనది

ఇంటర్ బోర్డ్ ఆర్‌జేడీ జయప్రద బాయి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేటు టీచర్స్ విద్యారంగానికి చాలా సేవ చేస్తున్నారని, సమాజ నిర్మాణంలో వారు ఇప్పుడు చాలా కీలకమని, ప్రయివేటు టీచర్స్ లేనిదే విద్యారంగం ముందుకు పోని స్థితి ఉందని ఇంటర్మీడియేట్ ఆర్‌జేడీ బి.జయప్రద బాయి అన్నారు. ఏండ్లుగా విద్యారంగానికి సేవ చేస్తున్న ప్రయివేటు టీచర్స్ సేవలను గౌరవిస్తూ తెలంగాణ ప్రయివేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజిగిరి కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని లయన్స్ క్లబ్ హాల్‌లో భగత్‌సింగ్ 116వ జయంతిని పురస్కరించుకుని సీనియర్ ప్రయివేటు టీచర్స్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా జయప్రద బాయి మాట్లాడుతూ ప్రయివేటు టీచర్స్ సేవలను గుర్తిస్తూ అభినందన సభ నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రజా సైంటిస్ట్ టి.రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫిక్ దక్పథం కలిగించడంలో టీచర్స్ పాత్ర చాలా ముఖ్యం అన్నారు. తరగతి గదిలో కేవలం సాధారణ విద్యార్థులు మాత్రమే ఉండరని, భవిష్యత్ మేధావులూ ఉంటారని,40 మంది మెదడుకు పనిబెట్టే పని టీచర్స్ చేయాలన్నారు. సైన్స్ ప్రపంచాన్ని మార్చిందన్నారు. ఐన్‌స్టీన్ వల్ల సైన్స్‌లో విప్లవం వచ్చిందన్నారు. సాధారణ స్టూడెంట్‌గా ఉన్న ఐన్‌స్టీన్ గొప్ప మార్పు చేశారని తెలిపారు. ప్రశ్నే ఆయనను గొప్పవానిగా మార్చిందన్నారు. ప్రశ్నను పెంచితే సమాజం బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గొప్ప వాళ్ళను తయారు చేయడంలో నిజమైన ఆనందం ఉంటుందని చెప్పారు. టీపీటీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎ.విజయ్ కుమార్‌లి మాట్లాడుతూ భగత్ సింగ్ బ్రిటీష్ సామ్రాజ్య వాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టడానికి ఉరికొయ్యలను ముద్దాడాడు అన్నారు. తన ప్రాణాన్ని తణ ప్రాయంగా ఈ దేశ ప్రజలకోసం అర్పించాడని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం తన త్యాగం చేయటానికి కారణం అప్పటి తన టీచరే అని, వారి స్ఫూర్తితోనే భగత్‌సింగ్ గొప్ప వీర యోధుడిగా మారగలిగాడని, ఆ యోధుడి వీర మరణం వల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, అయన ఆశయ బాటలో పోరాటాల్లోకి వచ్చి యూత్ పోరాడాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాట యోధుల తయారీలో టీచర్ పాత్ర చాలా కీలకం అయ్యిందన్నారు. నేటి సమాజంలో అలాంటి వారి పాత్ర చేయాలంటే భగత్‌సింగ్ చరిత్రను నేటి విద్యార్థులకు చెప్పాల్సిన అవసరం ఉందని, ఆ బాధ్యత నేటి ప్రయివేటు టీచర్స్ మీద ఉందని చెప్పారు. అనంతరం టీచర్స్ డిమాండ్స్‌పై చర్చించారు. ప్రయివేటు టీచర్స్ సేవలను ప్రభుత్వం గుర్తించాలని, ప్రభుత్వం రిజిష్టర్ చేయాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, ఎక్స్పీరియన్స్ ప్రభుత్వం రిజిష్టర్ చేసి సరైన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి కొమ్ము విజయ్ అధ్యక్షత వహించారు. అనంతరం ఉప్పల్, కీసర ఎంఈఓ శశిధర్, టీచర్స్, లెక్చరర్స్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సంతోష్ రాథోడ్, టీపీటీఎల్‌ఎఫ్ నాయకులు నరేష్, టీచర్ సురేందర్, రవి, సునిల్, సాయి కిరణ్, 150మంది టీచర్స్ పాల్గొన్నారు.

చురుకైన జీవితానికి గుండె చాలా అవసరం

-కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్లేశ్వరరావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గుండెలో ఏ చిన్న ప్రాబ్లమ్ ఉన్నా మొత్తం శరీరం ప్రభావితమవుతుంది, ఎందుకంటే ఈ అవయవం శరీరం ద్వారా రక్తాన్ని పంపుతుంది. రక్తం శరీరంలోని ఇతర భాగాలకు ఆక్సిజన్, పోషకాలను అందిస్తుంది. గుండె సరైన సమయంలో రక్తాన్ని పంప్ చేయకపోతే, అది అనేక వ్యాధులకు దారితీస్తుంది. రక్తం చిన్న గొట్టాల గుండా వెళ్తుంది. వీటిని రక్త నాళాలు అంటారు. రక్తనాళాల్లో అడ్డుపడటం వల్ల గుండె ఆగిపోవచ్చు. చిన్న వయస్సులోనే గుండె ఆగిపోయే ప్రమాదాలు పెరుగుతున్నాయి, కానీ కొన్నిసార్లు నిశ్చల జీవనశైలి, ధూమపానం, ట్రాన్స్ ఫ్యాట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వంటి కొన్ని అంశాలు చిన్న వయస్సులో కూడా ఈ ప్రమాదానికి గురయ్యే అవకాశాలను పెంచుతాయి. వాస్తవానికి, గుండె ఆగిపోవడం అనేది గుండె రక్తాన్ని ప్రభావవంతంగా పంప్ చేయలేకపోవడమే. గుండె వైఫల్యానికి చికిత్స చేయకపోతే, అది వ్యక్తికి ప్రాణాంతకం కావచ్చు. కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్లేశ్వర్ రావు మాట్లాడుతూ 'గుండె ఆగిపోవడానికి గల వివిధ కారణాలు, వ్యాధి పరిస్థితిని బట్టి రోగులకు చికిత్స చేసేందుకు అనేక ఆధునిక పరిశోధనలు జరుగుతున్నాయి. అనేక చికిత్స ఎంపికలు గుండె వైఫల్యానికి సహాయపడతాయి. అలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ, చురుకైన జీవితాన్ని గడుపుతున్న చాలా మందిని మనం మన చుట్టూ చూస్తున్నాం" అని తెలిపారు. డాక్టర్ చెప్పిన ప్రకారం గుండె గురించి జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం, అయితే మీ జీవితంలో కొన్ని ప్రాథమిక విధానాలను చేర్చడం ద్వారా గుండె వైఫల్యాన్ని విజయంగా మార్చవచ్చు. దీన్ని చేయడానికి సమగ్ర వైద్య నిర్వహణ, జీవనశైలి మార్పులు అవసరం.

వైద్య నిర్వహణతో పాటు, రోజు వారీ జీవి తంలో చేర్చాల్సిన ముఖ్యమైన మార్పులు గుండె-ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం, సూచించిన మందులు తీసుకోవడం, మీ శారీరక లక్షణాలను పర్యవేక్షించడం, రెగ్యులర్ చెక్-అప్‌లు, ధూమపానానికి దూరంగా ఉండటం, ఒత్తిడిని నిర్వహించడం మొదలైనవి. జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చు.

వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంబర్‌పేట, తిరుమలనగర్‌లోని సహారా స్వచంద సంస్థ, అంతర్జాతీయ వద్దుల దినోత్సవం సందర్భంగా వద్దులకు ఆటల పాటల పాటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి భోజన వసతులు చేశారు. వ్యవస్థాపకుడు శ్రీరామగిరి నర్సింగ్‌రావు మార్గ దర్శకత్వంలో, సహారా సహాయం ప్రారంభించింది. మురికి వాడలో ఒంటరిగా నివసిస్తున్న అనాధ వద్దులను చేరదీసి, వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులను (బియ్యం, పప్పు, సబ్బులు, నూనె, పంచదార, సేమియా,టీపొడర్, రవ్వ, బిస్కెట్స్) సహారా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా సహారా సంస్థ ప్రెసిడెంట్ టి.ఎన్. బాలముకుంద్ మాట్లాడుతూ 'నేటి సమాజంలో న్న అనాధ వృద్ధులందరికీ ఓల్డ్ ఏజ్ హోంలు కట్టించి వారిని అందులో ఉంచి చూసుకోవడం, ఇటు ప్రభుత్వానికి, స్వచంద సంస్థలకు సాధ్యం కాద న్నారు. వృద్ధులు ఎక్కడైతే పుట్టి పెరిగి నివసిస్తున్నారో.. అక్కడే వారికి కావాల్సిన అవసరాలు తీర్చడం వల్ల వారు సమాజంలో కలసి మెలసి బతుకుతూ, సంతోషంతో జీవితం సాగించగలరని 'చెప్పారు. అనంతరం బోర్డు మెంబర్లు ముకేశ్ కుమార్ గాంధారి, వెంకటాద్రి, రాధికా రోహిణి, భాస్కర్ వద్దులనుద్దేశించి ప్రసం గిచారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సోషల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిఖత్ సుల్తానా, చంద్ర లేఖ, కల్పనా ఝా, రామ్ బాబు, పుష్కర్ బాలనాగు, రజిత, డీర్.హరిత, శిష్ట శాంతా, రఘువీర్, సువర్ణ లక్ష్మి, మురళీధరన్ నైర్, రామ్ మ్మోహన్, వెంకటేశ్వర్లు, తదితర దాతలు సరుకులు విరాళాలు అందించగా సహారా ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్లు ఎస్.సజిత, స్వీకర్, యువ వాలంటీర్లు అడబాల రమా, సాయి తరన్, సంహిత తదితరలు వద్దులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

డిసెంబర్‌లో మిసెస్ ఇండియా నేషనల్ ప్లాట్‌ఫామ్

-పాల్గొననున్న రెండు తెలుగు రాష్ట్రాల విజేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న మిసెస్ ఇండియా నేషనల్ ప్లాట్‌ఫామ్‌లో మిసెస్ ఇండియా తెలంగాణ-2023 విజేతలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొననున్నారు. నగరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మమతా త్రివేది మాట్లాడుతూ మిసెస్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విజేతలు, రన్నరప్‌లు, రాణు శర్మ, ఛాయాదేవి, డాక్టర్ విజయ శారద రెడ్డి, రాధిక రెడ్డి, కల్పనా కశ్యప్, రత్న మెహెరా, జి.స్మితి, శైలజా ముషమ్, అషు దేవి, డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి డిసెంబర్-2023లో జరగనున్న మిసెస్ ఇండియా నేషనల్ ప్లాట్‌ఫామ్‌లో 2 తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు తెలిపారు. మిసెస్ ఇండియా తెలంగాణ-2023 విజేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కిరీటం గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో పాల్గొటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి మోడల్ తన ప్రయాణం గురించి మాట్లాడుతూ ప్రతి వివాహిత మహిళలందరూ ముందుకు వచ్చి మిసెస్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్లాట్‌ఫామ్‌లలో వారి టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు అని తెలిపారు.

పరిశుభ్రత పాటించాలి

-మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పరిశుభ్రత పాటించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కాంపెయిన్‌లో భాగంగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరితతోపాటు ఆరోగ్య సిబ్బందితో కలసి కీసరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ పరిశుభ్రత, సరైన వ్యర్థాల నిర్వహణ ప్రాముఖ్యత, చెట్లను నాటడం, పరిశుభ్రత, వినియోగంలో భాగంగా హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడానికి గుడ్డ సంచులు వంటి పర్యావరణ అనుకూలమైన పునర్వినియోగ ఉత్పత్తులు, సమాజంలో పారిశుధ్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు స్థానిక సంఘాలు, మున్సిపల్ శాఖ అధికారులను నిమగ్నం చేయాలని సిబ్బందికి సూచించారు.

బీఆర్ ఎస్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ



డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ లోకి భారీగా చేరికలు అని ప్రజల్లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం పట్ల ఆదరణ నానాటికీ పెరుగుతోందని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్ట కు చెందిన వివిధ భాజపా తో పాటు వివిధ పార్టీల నేతలు బలదేవ్ రాజ్, పీ బలరాజ్, శివ కుమార్, నరసింహ, కుమార్, స్వామి, రాజు, బాబు లతో పాటు వడ్డెర సంఘాల నేతలు ఆదివారం సితాఫలమండీ లో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పద్మారావు గౌడ్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడిగా వ్యవహరించిన రోజు నుంచే సీ ఎం కెసిఆర్ కు ప్రజా సంక్షేమం పట్ల పూర్తి ఆలోచన ఉందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలనను సాగిస్తూ రాష్ట్రాన్ని ఆయన పురోగతి పథంలో నడుపుతున్నారని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని తాము కంచు కోటగా మార్చమని, అన్ని వర్గాలను నిత్యం ఆదుకుంటున్నామని తెలిపారు.తమ పట్ల విశ్వాసంతో వచ్చే వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. కార్పొరేటర్‌లు లింగాని ప్రసన్న లక్ష్మి, సామల హేమ, కంది శైలజ, నేతలు కిషోర్ కుమార్, రామే శ్వర్ గౌడ్, కరా టే రాజు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది బీఆర్ ఎస్ పార్టీలో చేరారు.

సోషల్ సైన్సు డీన్‌గా ప్రొ.అర్జున్‌రావు కుతడి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓయూ చరిత్రశాఖ సీనియర్ ప్రొఫెసర్ అర్జున్‌రావు కుతాడి ఓయు ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్సు డీన్‌గా నియమి తులయ్యారు.శనివారం ఆయన ఓయూ వీసీ ప్రొ. రవీందర్ చేతుల మీదుగా ఆడర్ కాపీ అందుకు న్నారు. అర్జున్ రావు 1997లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సికింద్రాబాద్ పీజీ కళాశాల నుంచి ప్రస్థానం ప్రారంభించి జనరల్ వార్డెన్, మెస్‌వార్డెన్, అకాడమిక్ ఆడిట్ సెల్ కో-ఆర్డినేటర్, సీడీసీ కో-ఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, గెస్ట్ హౌస్ డైరెక్టర్, సీడీసీ డైరెక్టర్‌గా పలు యూజీసీ, న్యాక్ కమిటీల్లో మెంబర్, దేశంలో పలు యూనివర్సిటీల్లో బీఓఎస్ మెంబర్ సేవలు అందించారు. ప్రస్తుతం అయిన సికింద్రాబాద్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ గా, చరిత్ర శాఖ బి ఓ ఎస్ గా పని చేసున్నారు. ట్రైబల్ సామాజిక వర్గానికి చెందిన అయిన డీన్ కావడం విశేషం. ఆయనకు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: KUKATPALLY
I.A No.4 of 2023 IN (O.S No.37 OF 2023)

Between:
Smt. Kanta Singhi and two others ... Plaintiffs
And
M. Rajashekar Reddy and two others ...Defendants

To,
R2) K. Ramakrishna S/o K. Narasimha Rao, R/o. Flat No. 401, Maruthi Enclave, Yellareddyguda, Hyderabad-500073.
R3) K. Charantej S/o K. Ramakrishna Rao, R/o. Flat No. 401, Maruthi Enclave, Yellareddyguda, Hyderabad-500073.

Whereas the above named Petitioners have filed the above petition against the above Respondents for grant of permanent injunction in respect of the Petition schedule of property, and costs and the matter is stands posted on 09-10-2023 for your appearance.

You, the Respondent No.2 and 3, are hereby required to appear before the Hon'ble Court either in person or through an advocate on 09-10-2023 at 10.30 a.m., failing which the matter would be decided in your absence ex-party in accordance with law.

(by Order of the Hon'ble Court)
A. SUDARSHAN REDDY, Advocate,
2-22-1/16/1T053, Flat No. 108.
Alluri Residential Complex, Bhagyanagar Colony, Kukatpally Hyderabad-500 072

IN THE COURT OF THE HONBLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM SPL MOBILE COURT AT SANGAREDDY
OS No 1797 of 2022

Between :
Battagalla Shiva Kumar ...plaintiff
And
BattagallaEshwarappa and others ..defendant

The plaintiff has filed the suit for partition and separate possession against the defendants herein vide OS No 1797 of 2022.

D6) Yerram Vijay Kumar S/o.Yerram ShankaraiahAged 57 years, Occ:Business, R/o.Villa No.32, Luxura Greens, New Bowenpally,Opp:Kendriya Vidyalaya , Tirumalgiri, Hyderabad-500011.

Please take notice that the case is posted for your appearance on 01-11-2023 At 10-30 A.M., either personally or through Counsel, if you fails to attend before the Hon'ble Court the matter will be heard and decided against you by setting you Ex-parte.

(BY ORDER OF THE COURT)
M/s.
JOSHI NARAYAN RAO
S.VAMSHIDHAR REDDY
ADVOCATES
Sangareddy District

IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT JUDGEAT SANGAREDDY
O.S.N.O.182 of 2022

Between:
Vishnuvardhan Goud S/o.Late Satya Goud. ....Plaintiff
AND
1. Ch.Ramakrishna S/o.Buchirayanam& others. ....Defendants

To,
The Divisional Manager, IBP Co., Ltd.,9-1-83 & 84, Sarojini Devi Road, Secunderabad, T.S. ....Defendant No.6

The plaintiff has filed the above suit for Recovery of Money against you and other defendants.

Please take notice that the above case is posted for your appearance on 12-10-2023 at 10.30 a.m. either personally or through counsel. If you fails to attend before the Hon ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.

//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K. RAJASHEKAR REDDY
Advocates
Sangareddy

IN THE COURT OF THE MV ACT CUM HON.BLE CHIEF JUDGE: CITY CIVIL COURT : HYDERABAD
O.P.NO. 374 of 2020

Between:
Shaik Iqbal ...Petitioner.
A N D
TGKPrasad Babu and others ...Respondents

To,
P. Ramu, S/o. P. Venkataiah, R/o. H. No. 6-3-661/K/102, Sangeeth Nagar, Kapadia Lane, Panjagutta, Hyderabad. ...... Respondent No.3

Please take notice that the above Case Vide OP no. 374/2020 is filed by the petitioner ie., Shaik Iqbal, seeking compensation for the injuries sustained to him, in a Road Accident occurred on 04-12-2019. on 04-12-2019 at about 10.20 hrs, while the petitioner was proceeding on his motor cycle and on the way when he reached in front of Joyalukas Jewellery, Panjagutta, one Car No. AP 09 CT 0339 belongs to Respondent No.1, ie., TGK Prasad Babu, who is owner/Respondent No. 1, land You the driver, ie, Respondent No 3, dashed to petitioner and he sustained grievous injuries. You, Respondent No. 3, is the driver of the said Car No. AP 09 CT 0339,0 hereby directed you to appear before the Hon'ble Chief Judge, City Civil Court at Hyderabad, on 05-10-2023 at 10.30 PM, or else you remain exparte and the case will be heard in your absence.

By order of the Court.
P. Sushanth,
Advocate,
Chaitanyapuri, Hyderabad.

IN THE CORT OF THE HON'BLE XII ADDTIONAL. CHIEF JUDGE AT: SECUNDERABAD
O.S.NO.98 OF 2013

Between:
Amir Ejaz Ali Khan & Others ....Plaintiffs
And
Amir Abbas Ali Khan died & others ....Defendants

To,
1. D.T.Naik, S/o. D.Bheema Naik Age: Major, flat No.101 (D4)
2. Vishwa Prasad Rao, S/o. K. Gopal Rao Age: Major, flat No,105 (D7)
3. Praveen kumar Saxena, S/o. P.C.Saxena Age: Major, flat No.304 (D8)
4. Charanjit Singh Pavuluri, S/o. Late Hamm Singh Anand Age: Major, flat No.306 (D10)
5. Chandra Shekar Sukumar, S/o. T.R.Chandrashekar, Age:Major, flat No.404 (D14)
6. Pushpa Bhargava W/o. Vinod Bhargava Age: Major, flat No. 406 (D17)
7. Nama U.Dayani , D/o. Nama Chandra Shekar Rao Age: Major, flat No.501 (D19)
8. G.Vinod kumar,S/o. G.Manohar Rao Age: Major, flat No.502 (D20)
9. A.Samitha Reddy, D/o. A.Sankara Reddy Age: Major, flat No;505 (D22)
I0.Achula Ramayya Mulukutla S/o. Late Venkata Sastry Mulukutla, Age: Major, flat No.702 (D36)
11.Rajyalakshmi Mulukuttla,D/o. Achula Ra Age: Major, flat No.702 (D37)
12.M/s.P.Monoharlal Jewellers& Exporters M/s. only company name Age: Major, flat No.707 (D41)
13.Nasim Banu, S/o. Kazim Ali Lalani Age: Major, flat No.804 (D46)
14. Zaki Ahmed, W/o. Late Shiek Mohaboob Age: Major, flat No.805 (D47)
15.Moise Peeyush phillippe- henry pranay, W/o. Moise france Emile Henry Age: Major, flat No.903 (D54)
16.Shamala polsani, D/o. Late Narayana Rao Age: Major, flat No.904 (D55)
17. Prem chander Rao Erraballi, S/o. Dayaka, Rao Erraballi Age: Major, flat No.905 (D56)
18. N.Padmavathi Ravi Chandra, W/o. M.R, handra Age: Major, flat No.906 (D57)

All 1-18 above are R/o. H.No.1-8-506/A 11 4, Sai Sagar heights, Prakash Nagar, Patigadda, Begumpet, clerabad-16.

19. Syndicate Bank, General Manager, R.P. Road Branch, Secunderabad. (D59)

This is to bring to your kind notice that Petitioner filed Petition for Succession Certificate against all concerned and another. The said proceedings stands posted to 24/08/2022. You are hereby called upon to appear before the court of Hon'ble I Senior Civil Judge, Hyderabad, on 24/01/2022 at 10.30A.M failing which the court shall proceed with the next step in the matter.

// Issued under the Orders of the Court //
A.SRINIVAS REDDY
ADVOCATE
H.NO. 6-1-190/6, MEHER NIVAS, OPP. UMNS HIGH SCHOOL, PADMARAO NAGAR, SECUNDEIRABAD-25
MOBILE: 9247140685

IN THE COURT OF THE MV ACT CUM HON'BLE XXVI ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT :HYDERABAD
O.P.NO. 2399 of 2022

Between:
Smt. Vijaya Lakshmi ...Petitioner.
AND
Zoom Car India Pvt Ltd and another ...Respondents

To,
Zoom Car India Private ltd, Rep by Sarvesh M Chillvanth, R/o. South Part, 4th Floor, P. No. 197, Kavuri Hills, Madhapur, Serilingampally, Ranga Reddy, Telangana. ...Respondent No.1

Please take notice that the above Case Vide OP no. 2399/2022 is filed by the petitioner ie., Smt. Vijaya Lakshmi, seeking compensation for the injuries sustained to him, in a Road Accident occurred on 05-10-2021. on 05-10-2021 while the petitioner was proceeding in a Car from Srishailam towards her village and on the way when the said car reached at outskirts of Domalapenta Village, Nagarkurnool, one Car No. TS 07 UF 8596, belongs to you, ie., Zoom car India Pvt Ltd, You the owner i.e., Respondent No. 1, respondent No. 3, who is the driver of the car, dashed to petitioner's car and she sustained grievous injuries. You, Respondent No. 1, is the owner of the said Car No. TS 07 UF 8596, is hereby directed you to appear before the Hon'ble XXVI Addl Chief Judge, City Civil Court at Hyderabad, or 05-10-2023 at 10.30 PM, or else you remain exparte and the case will be heard in your absence.

By order of the Court.
T. Prashanth Singh,
Advocate,
Chaitanyapuri, Hyderabad.

IN THE COURT OF THE HON"BLE PRINCIPAL JUNIOUR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: RAJENDRANAGAR
O.S.No.380/ 2023

Between
1.Machavaram Madhav Rao, S/o. Late. M. Lakshmaiah, Aged about 72 years, Occ: Business,
2. Machavaram Pavan Pretham, S/o.M.Madhav Rao,Aged about 42 years, Occ: Doctor,
3. Machavaram Pavani Sushma, D/o.M.Madhav Rao, Aged about 40 years,Occ: House wife, All are R/o. H.No.6-3-626,Flat No.1-A, Parameshwara Apartments, Anandnagar Colony, Khairatabad, Hyderabad-04. ...Plaintiffs
AND
1. Tahsildar, Rajendranagar Mandal, Ranga Reddy- District.
2. All Concerned. ...Defendants

NOTICE

The above Plaintiffs filed suit for declaration for declares them as legal heirs of late Smt. Machavaram Padmavathi, who died on 15.01.2020 leaving behind the above plaintiffs alone as her legal heirs. The said suit is posted on 09-10-2023 at: 10.30 AM for appearance of general public, If anybody having objections/ interest/claims, appear before the Hon'ble Principal Junior Civil judge: Ranga Reddy District, at: Rajendranagar on said date, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
S.VENKATESHAM
ADVOCATE
Address: # 403, Sri Laxmi Plaza Apartments, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad-500 082.
Mobile No.9848052623: Mail id:vnktshnirmala@gmail.com

IN THE COURT OF THE HON'BLE X ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICTAT :: L.B.NAGAR
O.S.No. 550 OF 2023

Between:
Devidi Vijaya Bhaskar Reddy and Others ...PLAINTIFFS
AND
All Concerned and Others ...DEFENDANTS

To,
1. All Concerned
2. The Tahsildar, Abdullapurmet Mandal, R.R.District. .... DEFENDANTS

It is hereby informed the General Public that the plaintiff's filed the above suit to declare them as the legal heirs of Late D. Bharathamma W/o Late D.Veera Reddy, and also to declare them as owners of below mentioned schedule property and the same is posted on 19-10-2023. If any person or persons are having any objection they may appear before the Hon'ble Court or otherwise the Hon'ble court may pass appropriate orders.

\\ By the order of the court//

SCHEDULE PROPERTY

All that House bearing No.4-9-108 in Plot No. 3 admeasuring 400 sq yards consisting of G+2 floors with 6387Sq.feet with RCC roof in Sy No's.138, 139, 140, 141, 142 and 114 Situated at Bhag Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and Bounded by:-
NORTH : 25 feet Road
SOUTH : 60 feet Road.
EAST : Plot No.4.
WEST : Plot No.2.

K.SRINIVAS REDDYA
DVOCATE
Resident :
(ACS) Pot No. 25, H.No. 4-12-522, Street No.5, High Court Colony,Vanasthalipuram, Hyderabad.
Cell No. 9440891830

IN THE COURT OF THE HON'BLE XIII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, VIJAYAWADA
I.A. NO. 774/2019 IN O.S. NO. 202 / 2012

Between:
Alapati Jagannadham Petitioner/Plaintiff
And
Yanamandra Manikya Mala and others ..Respondant/Defendants

To
The 2nd Respondent
Alapati Subrahmanyam, S/o late Dr. A.V.R.L. Ganapati Sastry,R/o F4, Sai Plaza -II, Geetha Nagar Colony,Sainadhapuram, Malkajgiri Mandal,Medchal District, Hyd - 500056.

పై నెంబరు పిటిషన్ లోని 2వ రెస్పాండెంట్ కు శ్రీ కోర్టువారు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా వాది యొక్క నోటీసు తీసుకొను నిమిత్తం ఉత్తర్వులు జారీచేసి యున్నారు. కావున సదరు 2వ రెస్పాండెంట్ ది. 20-10-2023 వ తేది ఉదయం గం. 10.30ని.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగాని హాజరై అక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

By order of the court
Sri. M. Samba Siva Rao,
Smt. M.V.L. Gopi Ratnam,
Sri. M. Koti Nagaiah,
Advocates,
D.No: 27-30-7, Akulavari street, Governorpet, Vijayawada -2.
Cell: 994809290

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: KUKATPALLY
(O.S No.37 OF 2023)

Between:
Smt. Kanta Singhi and two others Plaintiffs
And
M. Rajashekar Reddy and two others ...Defendants

To,
R2) K. Ramakrishna S/o K. Narasimha Rao, R/o. Flat No. 401, Maruthi Enclave, Yellareddyguda, Hyderabad-500073.
R3) K. Charantej S/o K. Ramakrishna Rao, R/o. Flat No. 401, Maruthi Enclave, Yellareddyguda, Hyderabad-500073.

Whereas the above named Plaintiff has filed the above suit against the above Defendants for grant of permanent injunction in respect of the suit schedule of property, and costs and the matter is stands posted on 09-10-2023 for your appearance.

You, the Defendant No.2 and 3, are hereby required to appear before the Hon'ble Court either in person or through an advocate on 09-10-2023 at 10.30 a.m., failing which the matter would be decided in your absence ex-party in accordance with law.

(by Order of the Hon'ble Court)
A. SUDARSHAN REDDY, Advocate,
2-22-1/16/1T053, Flat No. 108.
Alluri Residential Complex, Bhagyanagar Colony, Kukatpally Hyderabad-500 072

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

శ్రీ డివేరా మనోజ్ ఖన్నకు ఘన సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించినందుకు ఢిల్లీలో రాష్ట్ర రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా రాష్ట్రపతి పురస్కార అవార్డు పటేల్ నగర్‌కు చెందిన శ్రీ డేవేరా మనోజ్ ఖన్నా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయనను పలువురు పూల మాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాంబాగ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ (కట్టప్ప), మనోజ్, అరుణ్ జగపతి, కే.రేణుక తదితరులు పాల్గొన్నారు.

'గురువాయరప్పన్ సత్సంగ్ కు వరల్డ్ రికార్డ్స్‌లో చోటు'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గురువాయరప్పన్ సత్సంగ్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో సనా తన ధర్మ పరిరక్షణలో భాగంగా 400 మంది భగవద్గీతలోని 700 కంఠస్థ శ్లోకాలను 100 నిమిషాల పాటు పఠించి భారత వరల్డ్ రికార్డ్స్, కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుందని భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షులు లయన్ కె.వి.రమణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతటి అద్భుతమైన భారతీయ సనాతన ధర్మాన్ని ప్రచారం చేసేలా పరిరక్షిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తూ భక్తి, సనాతన ధర్మం వైపు ఆకర్షించేలా అద్భుతంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో శిక్షణ పొంది 400 మంది బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందడం గొప్ప విషయమన్నారు. గురువాయరప్పన్ సత్సంగ్ (హైదరాబాద్) సంస్థ నిర్వాహకురాలు సారికకు అతిథుల సమక్షంలో వరల్డ్ రికార్డ్స్ నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఛాయా, లావణ్య, సుభద్ర, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నారాయణమ్మ కాలేజ్ కు ప్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు ప్రదానం



నవలంగాణ-మెహదీపట్నం

షేక్ పేటలోని నారాయణమ్మ మహిళా ఇంజ నీరింగ్ కళాశాలను ప్రసిద్ధ " ప్రైడ్ ఆఫ్ నేషన్ 2023 సదరన్ ఇండియా "అవార్డు వరించింది. వివిధ రంగాలకు చెందిన అసాధారణ వ్యక్తులకు 'ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా' ఆధ్వర్యంలో ఏటా ప్రదానం చేసే ఈ అవార్డును ఇంజనీరింగ్ విద్యలో విశేష ప్రతిభ కనబరిచి నం దుకుగాను నారాయణమ్మ కళాశాల ఈ అవార్డు దక్కించుకుంది. నగరంలోని ఐటిసి హెూటల్లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ తమిళి సై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్‌రెడ్డికి ఈ అవార్డును బహు కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వివిధ రంగాలలో నిష్టా తులకు ఈ అవార్డులు ఒక ఇనిస్పిరేషన్‌గా పనిచేసి వారిని ఆయా రంగాలలో మరింత కృషిని చేయడానికి దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నారాయణమ్మ కళాశాల ఈ అవార్డు సాధించిన సందర్భంగా కళాశాల ఛైర్మన్ రాఘవరెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీవిద్య రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల తెలంగాణలోని అత్యుత్తమ మహిళా కళాశాల గా అవార్డు గెలుచుకుందని అలాగే దక్షిణ భారత దేశంలో గత 25 సంవత్సరాలుగా అత్యుత్తమ మహిళా కళాశాలగా గత 25 సంవత్సరాల నుండి పేరుగాంచిందని తెలియ జేశారు. తమ కళాశాలకు ఈ అవార్డు రావడంలో కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ కళాశాలను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆశా వర్కర్ల పై పని భారం తీవ్రస్థాయిలో పెరుగుతుంది

- పని భారం తగ్గించి కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, నగర కార్యదర్శి ఎం.వెంకటేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆశ వర్కర్ల పై పని భారం తీవ్ర స్థాయిలో పెరుగుతుందని తద్వారా మానసిక ఆరోగ్య సమస్యలు సంభవిస్తున్నాయని పని భారం తగ్గించి కనీస వేతనం 18 వేలకు పెంచాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆశా వర్కర్ల సమ్మె 7వ రోజులో భాగంగా ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా వద్ద కాలీఫ్లవర్స్ తో వినూత్నంగా నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన లో ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ లు హాజరై మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆశా వర్కర్లకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ 9,750/- ఇస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు అనేకసార్లు చెప్పడానికి నిరసనగా ముఖ్యమంత్రి ఆశాల చెవిలో కాలీఫ్లవర్ పెట్టొద్దని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు అనేక ఉద్యమాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు గత్యంతరం లేని పరిస్థితిలో సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ఆశలు సమ్మెకు వెళ్లలేదని రాష్ట్ర ప్రభుత్వం వాళ్లను సమ్మె చేసే విధంగా వ్యవహరి స్తుందన్నారు. పెరుగుతున్న ధరలు దృష్టిలో పెట్టుకొని ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేసి ఎన్నికలకు వెళితే రాజకీయంగా లబ్ది పొందుతారు లేని పక్షంలో రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఆశా వర్కర్ల సమ్మె కారణంగా ప్రజలకు వైద్యం అందడం లేదని ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం యూనియన్ నాయకత్వంతో వెంటనే చర్చలు జరిపి ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు కుమార్ స్వామి, సహాయ కార్యదర్శి మహేందర్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.అనిత కోశాధికారి రాణి, నాయకులు రాధిక, అనురాధ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



- యూపీహెచ్ సీ కార్వాన్ టు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫత్ తన్వీర్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్వాన్ టు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫత్ తన్వీర్ అన్నారు. ఆదివారం రహీంపుర బలరాం గల్లీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్వాన్ టు లో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఫత్ తన్వీర్ మా ట్లాడుతూ మనం నివసించే ప్రాంతాల్లో, మన ఇండ్లలో చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచు కోవా లని అప్పుడే ఆరోగ్యకరమైన జీవితాన్నిగడపగలుగుతామన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ శోభ, ఏఎన్ఎం రూప, డిఈవో రవి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పానీపూర క్లస్టర్ ఎస్‌పీ హెచ్ ఓ డాక్టర్ మల్లీశ్వరి

ప్రతి ఒక్కరు తమ చుట్టుపక్కల ప్రాంతాలను, తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పానీపూర క్లస్టర్ ఎస్‌పి హెచ్ ఓ డాక్టర్ మల్లీశ్వరి అన్నారు. ఆదివారం స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ఆవరణలో పెరిగిన పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటిపరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని, నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్. పీహెచ్ఎన్ నాగేశ్వరమ్మ ఏఎన్ఎంలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

క్వీని విక్టోరియాకు గోల్డ్ మెడల్



నవతెలంగాణ-అంబర్‌పేట

యూరపండంలోని సెరిబియా దేశ రాజధాని బెల్ గ్రీన్ లో జరిగిన వరల్డ్ ఓపెన్ వాటర్ పిన్ స్విమింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో భారత్ దేశం తరుపున పాల్గొన్న హైదరాబాద్‌లోని బర్కత్‌పురకు చెందిన క్వీన్ విక్టోరియా గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించింది. సెప్టెంబర్ 24 నుంచి 30వ తేదీ వరకు జరిగిన ఈ స్విమింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న క్వీని విక్టోరియా మూడు కిలోమీటర్ల మోలోపిన్లో గోల్డ్ మెడల్, ఒక కిలోమీటర్ పిసిల్వర్ మెడల్ సాధిం చి భారత కీర్తి పతాకాన్ని నలు దిశల చాటిచెప్పింది. ఈ పోటీలలో ప్రపంచ వ్యాప్తంగా 17 దేశాలు పాల్గొనగా గోల్డ్ మెడల్ సాదించిన తొలి భారతీయు రాలుగా క్వీని వికోరియా రికార్డు నెలకొల్పింది. ఈ పోటీలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, భారత్ తరుపున తొలిసారిగా ఈ పోటీలలో పాల్గొన్నానని ఆమె పేర్కొన్నారు.



రామ్‌లీల మైదానంలో జరిగిన సీపీఎస్ రద్దు ర్యాలీలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా అధ్య క్షులు నరేందర్ రావు, ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్, అశోక రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీసీలలో రాజకీయ చైతన్యాన్ని నింపాలి

- బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీలలో రాజకీయ చైతన్యం పెంపొందించి బీసీ చైతన్య సదస్సులు నిర్వహించాలని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ అన్నారు. ఆదివారం తన జన్మదినం సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ.ఆర్ కృష్ణయ్య, విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ రాగ్య అరుణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బర్క కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించకుండాబీసీల ఓట్లతో అధికారంలోకి రావాలని చూ స్తున్నాయని తెలిపారు. సీట్ల కేటాయింపులో అన్యాయం జరిగితే అన్ని రాజకీయ పార్టీల ప్రధాన కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజలను ఆకర్షించడానికి అనేక పథకాలు ప్రకటించడంలో అని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయని, బీసీలకు కావలసింది పథకాలు కాదని రాజ్యాధికారంలో వాటా కావాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, మద్దూర్ వెంకటేశ్ యాదవ్,నిరంజన్ యాదవ్, కృష్ణ, మధు, సందీప్, వేణు, తదితరులు పాల్గొన్నారు

డీఎస్సీ అభ్యర్థులకు కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలి

- డీఎస్సీ 2008 బిఈడి మెరిట్ క్యాండిడేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ - ముషీరాబాద్

హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని, సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీని అమలు చేసి తమకు న్యాయం చేయాలని డీఎస్సీ 2008 బాధితులు డిమాండ్ చేశారు. 13 సంవత్సరాలుగా తమకు అన్యాయం జరిగిందని.. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ 2008 లో నష్టపోయిన అభ్యర్థులు ఆదివారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉమా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ బాధితులు చేసిన నిరసన కార్యక్రమాలకు టిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. అభ్యర్థులు 13 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2008 ఎస్జిటిలో నష్టపోయిన బీఈడి మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు సుప్రీంకోర్టు తీర్పులు కూడా అనుకూలంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సత్యాగ్రహ దీక్షలో ఉపాధ్యక్షుడు సంగమేశ్, జయప్రకాష్, బాబు రెడ్డి, విజయలక్ష్మి, కృష్ణవేణి, బాలస్వామి, మురళి, రమేష్ ,నరేష్ ,చంద్రశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో విజయం సాధిస్తా : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నా విజయం నల్లేరుపై నడకలాంటిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ధీమా వ్యక్తం చేశారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రజలకు తాను చేసిన సేవ, అభివృద్ధి సంక్షేమ పథకాలు నన్ను విజయతీరాన నిలబెట్టనున్నాయని, 2018 కంటే భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ఆయన పేర్కొన్నారు. ఆదివారం బర్కత్పుర లింగంపల్లి చౌరస్తా వద్ద గల డివిజన్ అభివృద్ధి కార్యాలయంలో టీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ బద్దుల శిరీషా, సీనియర్ నాయకులు బద్దులు ఓం ప్రకాష్ యాదవ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గం ప్రజలు ఏ సమయంలో ఫోన్ చేసినాతానే స్వయంగా లిఫ్ట్ చేసి తానే స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకోని దానిని పరిష్కరిస్తు న్నానని, గతంలో ఏ ఎమ్మెల్యే ఈ విధంగా స్పందిం చలేదని ఆయన అన్నారు. అనునిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ సమ స్యలను పరిష్కరిస్తూ అంబర్‌పేట నియోజకవర్గాన్ని నగరంలోఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు. హిందూ, ము స్లీం స్మశాన వాటికలు నిర్మించామని, నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తాను చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథ కాలపై సంతృప్తి 'వ్యక్తం చేస్తు న్నారని ఆయన చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నావిజయాన్ని ఏ శక్తి ఆపలేదని అన్నారు.

దేవి నవరాత్రుల ఉత్సవాల ఏర్పాట్లను పెద్ద ఎత్తున చేపడతాం



నవతెలంగాణ-అంబర్‌పేట

గోల్నాక దుర్గానగర్లో దేవి నవరాత్రుల ఉత్సవాల ఏర్పాట్లను పెద్ద ఎత్తున చేపడతామని దుర్గానగర్ మైసమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు కె.దుర్గప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో కమిటీ కార్యవర్గ సమావేశంలో దేవి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరయి తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తమన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పా ట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి ఎనుగంటి నరేందర్, నాయకులు పర్వతాలు, శంకర్, రమణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి సహకారంతోనే సమస్యలు పరిష్కరిస్తున్నాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరి సహకారంతోనే ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో సఫలమవుతున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ డివిజన్‌లోని వైయస్సార్ పార్క్‌లో ఉపాధ్యక్షులు రజిని సీనియర్ నాయకులు సాంబశివరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో చేరారు. పార్టీ కం డువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు నిరంతరం తన వెంటే ఉన్నారన్నారు. ఆదర్శనగర్ కాలనీలో గతంలో వర్షం వస్తే ప్రజలు అటువైపు వెళ్లడానికి భయపడేవారని వారం పది రోజులైనా బురద తొలగి పోయేది కాదని అన్నారు. అటువంటి సమస్యను పట్టుదలతో పరిష్కరించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ ఆకుల అరుణ్, సోమన్, శ్రీధర్ గౌడ్, సదా ,గోపి, వినోద్ విన్సన్ రెడ్డి, హేమలత రెడ్డి లక్ష్మీ గణపతి దేవాలయం మచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సమృద్ధి స్కూల్ ఆఫ్ డాన్స్ కూచిపూడి 7వ వార్షికోత్సవం



- అలరించిన నాట్య మయూరిలా నృత్యం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఘనంగా సమృద్ధి స్కూల్ ఆఫ్ డాన్స్ కూచిపూడి ఏడవ వార్షికోత్సవం ఆదివారం కింగ్ కోఠి భారతీయ విద్యా భవన్‌లో సమృద్ధి స్కూల్‌ఆఫ్‌డాన్స్ (కూచిపూడి)ఏడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య సంధ్య శీర్షికతో 47 మంది శిష్యులతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సమృద్ధి స్కూల్ ఆఫ్‌డాన్స్ గురు సంగీత చంద్రశేఖర్ గత 22 సంవత్సరాల నుంచి కూచిపూడి రం గంలో ఉన్నట్లు, సంగీత చంద్రశేఖర్ గురువు అయినప్పటికీ ఆమె గురు డాక్టర్ పి రమాదేవి ఆధ్వర్యంలో ఇంకా నూతన విద్యను అభ్యసిస్తూ ఉన్నట్లు తెలిపారు. సంగీత చంద్రశేఖర్ జేఎన్టీయూలో బీటెక్ పట్టా పొంది ప్రవేట్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా పనిచేస్తున్నారు. కూచిపూడిలో డిప్లమా పూర్తి చేసుకున్నారు. కూచిపూడి నృత్యంలో నృత్యతి కళాక్షేత్రం ద్వారా నృత్య విలాసిని బిరుదు గ్రహీత, దూరదర్శన్ గ్రేడ్ ఆర్టిస్ట్. గురువులచే స్థిరమైన విద్య నేర్చుకోవాలని ఆమె అభిరుచి ఆమెను ఇలా గురువుగా మార్చేసిందని, దానితో గురు శిష్య పరంపర వారసత్వం 2017లో సమృద్ధి స్కూల్ ఆఫ్ డాన్స్ స్థాపించినట్లు తెలిపారు. ఈ పాఠశాల అత్యంత సాంప్ర దాయ పద్ధతిలో మరియు కూచిపూడి ఇష్టానుసారం కళారూపాన్ని వ్యాప్తి చేయడంపై దృష్టి సారిం చి పని చేస్తుందన్నారు. వినాయక కౌత్వం, జతిస్వరం, త్యాగరాజ కీర్తన, తిల్లానా ల పైన చిన్నారులు ప్రేక్ష కుల మరియు తల్లి తండ్రుల మనసులను దొచేశారు.వొకల్ శ్వేతా ప్రసాద్, నట్టు వాంగం సంగీత చంద్రశేఖర్, మృదంగం రేణుక ప్రసాద్, వాయిలిన్ శివకృష్ణ స్వరూప్, ఫ్లూట్ ఉమా వెంకటేశ్వర్లు, రిథమ్ వాచస్పతి వాయిద్య సహకారాలు అందించారు



గోల్నాకలో స్వచ్ఛ భారత్ కార్యక్రమ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ గౌతమ్ రావు, డివిజన్‌కన్వీనర్ మూల రవీందర్ గౌడ్, శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగా-అంబర్‌పేట

కాచిగూడ డివిజన్ భూమన్న గల్లీ శాలిని ఆస్పత్రిలైన్‌లో రూ.10లక్షలతో, లింగంపల్లిలోని రాఘవేంద్ర స్వామి గుడి వీధిలో రూ.10 లక్షలతో డ్రయినేజీ పైప్ లైన్ పనులకు ఆదివారం అం బర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మంత్రి కేటీఆర్ సహకారంతో అంబర్ పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో గతంలో ఎన్న డూ చూడని అభివృద్ధి అందిస్తున్నామని, ప్రజలు కోరిన అన్నీ సదుపాయాలను కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శి సదానందు, బాబు నాయకులు పాల్గొన్నారు.

తనకు టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తా

- గడ్డం శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

గోషామహల్ టికెట్ తనకు కేటాయిస్తే అన్ని వర్గాల ప్రజల అండదండలతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పూర్తి సర్వే నిర్వహించి ఫలితాల ఆధా రంగా తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించాలని ఆయన కోరారు.ఆదివారం కాచిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 6న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు గోషామహల్ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిసు న్నామని ఆయన తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో హైందవి విద్యా సంస్థలలో చదివిన 10వేల మంది విద్యార్థులు, గోషామహల్ నియోజకవర్గానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు పాల్గొం టారని ఆయన తెలిపారు. తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, బదులు ఓంప్రకాష్ యాదవ్, డాక్టర్ బద్దుల శిరీషా తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కలను నిజం చేసిన కేసీఆర్

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం లోని నిరుపేదల సొంతింటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే ముఠా గోపాల్ నియోజకవర్గంలో ముషీరాబాద్ డివిజన్ శివాలయం వద్ద శివాలయం చైర్మన్ శ్రీధర్ చారి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి పేదవాడి జీవిత ఆశయం సొంతింటి నిర్మాణం అన్నారు. అటువంటి పేదింటి సొంతింటి కల ను నిజం చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించి ప్రతి ఇంటి పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్రలో మిగిలిపోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రజనీకాంత్, మచ్చ కుర్తి ప్రభాకర్, కరికే కిరణ్, శంకర్, శివ ముదిరాజ్, రాజా దీన్ దయాల్, భాష పాక

బనారస్ రుచులను హైదరాబాద్‌కు తీసుకువచ్చిన తాజ్ ఫలక్ నుమా

- తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్ జనరల్ మేనేజర్ పర్విందర్ బూల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్ 'బెనారసి ముస్లిం ఘరానా థాలీ పాప్-అప్'ని హైదరాబాద్ కు పరిచయం చేస్తున్నందున బనారస్ గొప్ప వంటకాల విలాసవంతమైన వైభ వంలో మునిగిపోవ డానికి అక్టోబర్ 5న ఈ అద్భుతమైన గ్యాస్ట్రోనమిక్ అనుభవం ఉంటుందని తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్ జనరల్ మేనేజర్ పర్విందర్ బూల్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ అద్భుత కథల సెట్టింగులలో అహ్లాదకరమైన భోజన స్థలంగా నిలిచే 'గోల్ బంగ్లా'లో రాత్రిపూట అద్భుతమైన నగర వీక్షణలతో కనువిందు చేసే 'అడా'లో పాక శాస్త్ర నైపుణ్యాన్ని వెల్లడిస్తుందని తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్ జనరల్ మేనేజర్ పర్వింధర్ బూల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రాచరికపు మహెూన్నత విందు బనారస్ ఆహ్లాదకరమైన రుచులను నేరుగా మీ టేబుల్‌పైకి తీసుకువస్తుందని, ఇది దైవిక వంటకాలకు ప్రసిద్ధి చెందిన తాజ్ గాంజెస్, వారణాసి నగరానికి చెందిన చెఫ్ ఈ వంటకాల రుచులను వెల్లడిస్తారన్నారు.

ఈ రుచికరమైన వంటకాలను సం పూర్ణం చేయడానికి, పాప్-అప్ సాంప్రదాయ పానీయం 'చందన్ కాషెర్బెత్ 'ను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.



లవంగాలతో ప్రయోజనాలు

ఇండ్లలో మసాలా దినుసుల్లో వాడే లవంగాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇవి అందరికీ తెలుసు. వీటిని నాన్‌వెజ్ వంటకాలు లేదా మసాలా కూరలకే కాదు, ఇంకా చాలా రకాలుగా వాడవచ్చు. అద్భుత ప్రయోజనాలు పొందవచ్చు. అవేంటంటే...

- లవంగాలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ డామేజ్‌తో పోరాడటానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి.
- లవంగంలోని బలమైన జెర్మిసైడల్ లక్షణాలు పంటి నొప్పి, గొంతు, చిగుళ్ళు, పూతల నివారణకు సహాయపడతాయి.
- క్రిమినాశక, యాంటీవైరల్, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు లవంగాలలో సమృద్ధిగా ఉంటాయి. గొంతు నొప్పి, జలుబు, దగ్గు, తలనొప్పిని నయం చేయడానికి లవంగాలు సహాయపడతాయి.
- లవంగంలో ఉన్న యూజీనాల్ జీర్ణక్రియను మెరుగుపర్చడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియ బరువు తగ్గడానికి కీలకం. లవంగం సహజంగా జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.
- లవంగాలు ఫ్రీ రాడికల్ చర్యతో పోరాడటం ద్వారా, అందమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని ఇవ్వడానికి సహాయపడతాయి.
- లవంగాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. మరీ ముఖ్యంగా టీ తయారీలో లవంగాలను ఉపయోగించడం ద్వారా మంచి ప్రయోజనాలను పొందవచ్చు.

లవంగం టీ తయారీ విధానం :



- టేబుల్ స్పూన్ లవంగాలను మెత్తగా చేసుకోవాలి.
- ఓ గిన్నెలో, కప్పు నీరు పోసి తరువాత లవంగాల పొడి వేసి మరిగించాలి.
- మూడు నుంచి నాలుగు నిమిషాలు పాటు ఆగండి.
- కాస్త చల్లబడగానే వడబోసి తాగండి.

హాకీవాలి సర్పంచ్

హర్యానాకు చెందిన నీరూ యాదవ్ చిన్నతనం నుండి హాకీ పట్ల ఆసక్తి పెంచుకున్నారు. క్రీడతో పాటు చదువుపై దృష్టి పెట్టాలని కుటుంబం పట్టుబట్టింది. దాంతో ఆమె ఆట ఆడాలనే తన కలలను వదులేసుకున్నారు. చాలా ఏండ్ల తర్వాత ఆమె ఇప్పుడు 'హాకీవాలి' (హాకీ మహిళ) సర్పంచ్‌గా ప్రసిద్ధి చెందారు. రాజస్థాన్‌లోని జుంజును జిల్లాలోని లంబి అహిర్ గ్రామంలో పితృస్వామ్యాన్ని సవాలు చేస్తూ యువ హాకీ క్రీడాకారుల బృందాన్ని ఆమె ఏర్పాటు చేశారు. అమ్మాయిలకు క్రీడలతో పాటు ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అక్షరాస్యత, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కూడా నిర్విరామంగా పని చేస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

చాలా రోజుల తర్వాత నీరు అమ్మాయిలతో కలిసి మైదానంలోకి అడుగుపెట్టారు. వారికి వారి జీవితంలో ఉత్తమమైనదాన్ని అందుకునేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ అమ్మాయిలంతా హాకీ ఆడటానికి మూస పద్ధతులు, సంప్రదాయాలను ధిక్కరిస్తున్నారు. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 'ప్రస్తుతం మా వద్ద రెగ్యులర్‌గా హాకీ ఆడే అమ్మాయిల గ్రూప్ ఉంది. వారిలో కొందరు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆడటానికి వెళుతున్నారు. జాతీయ ఎంపికల కోసం కూడా శిక్షణ పొందుతున్నారు' అని అక్టోబర్ 2022లో ఆ గ్రామానికి మొదటి మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నీరు అంటున్నారు. అక్టోబర్‌లో ఆమె సర్పంచ్ అయినప్పుడు దేశం కోసం హాకీ ఆడాలనే కొంతమంది అమ్మాయిల కలల గురించి నీరూకి తెలుసు. ఒకప్పుడు తన కలను చంపేసుకున్న ఆమె శిక్షణకు అనుమతించమని అమ్మాయిల తల్లిదండ్రులను ఒప్పించడం ప్రారంభించారు.

సేవపై ఆసక్తితో...

"ఒకప్పుడు అమ్మాయిలు ఆడుకోవడానికి మైదానం లేదు. అందుకే సమీపంలోని ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయ మైదానంలో ఆడుకునేవారు. జట్టును ఏర్పాటు చేయడానికి, అమ్మాయిలకు శిక్షణ ఇవ్వడానికి కోచ్‌ని నియమించడానికి నా జీతం విరాళంగా ఇస్తున్నాను. ఇప్పుడు మేము గ్రామంలో మా సొంత మైదానాన్ని ఏర్పాటు చేసుకోగలిగాం" అని ఆమె అంటున్నారు. బీఈడీ, ఎంఈడీ డిగ్రీలతో పాటు గణితంలో ఎంఎస్సీ డిగ్రీ చేసిన నీరు ప్రస్తుతం పీహెచ్‌డీ కూడా చేస్తున్నారు. అయితే సర్పంచ్ సీటును మహిళా ప్రతినిధికి ప్రకటించినప్పుడు ఆమె లంబి అహిరిలో నివసిస్తున్న గృహిణి. లోకల్ గవర్నెన్స్‌పై ఎలాంటి ముందస్తు అవగాహన లేదు. కేవలం సామాజిక సేవపై ఉన్న ఆసక్తితో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. వెంటనే రైతుల జీవితాలు మెరుగుపరచుకోవడానికి, మంచి ధర, మార్కెట్ సౌకర్యం కల్పించడం కోసం ఆమె రైతుల ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయడానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. 'రైతులు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తీసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు కొనాలంటే గ్రామం నుంచి 10 కి.మీ.వెళ్ళాలి. ఎఫ్‌పీఓ ద్వారా ఆ సమస్యలన్నీ పరిష్కరించుకుని ప్రభుత్వ పథకాలను ఎలా పొందాలో కూడా రైతులు అవగాహన కలిగివున్నారు' అని ఆమె చెప్పారు.

అభివృద్ధి కోసం పథకాలు

గ్రామంలో ఆమె ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన (PMKVY) పథకం కింద బాలికల కోసం నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తద్వారా మహిళలు ఉపాధి కూడా పొందుతున్నారు. 'సుకన్య సమృద్ధి యోజన కింద ఆర్థిక పథకాల గురించి, వారి మొబైల్ ఫోన్‌లలో యూపీఐని ఎలా ఉపయోగించాలో మహిళలకు అవగాహన కల్పించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కూడా కలిసి పనిచేశాము' అని ఆమె అన్నారు. నీరు తన గ్రామంలో స్వయం-సహాయక బృందాలను స్థాపించారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల ప్రభావాన్ని తొలగించడానికి వివాహాల వంటి కమ్యూనిటీ సమావేశాలకు స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను అందించడానికి 'పాత్రల బ్యాంకు'ని కూడా స్థాపించారు. తద్వారా వ్యర్థ రహిత వివాహాలు జరిగేలా చర్యలు పెట్టారు.

అతి పెద్ద సవాలుగా...

"మేము తక్కువ వ్యవధిలో సోక్ పిట్‌లను కూడా తవ్వాము. వర్షపు నీటి సంరక్షణను ప్రారంభించాం, రోడ్లు వేశాం" అని ఆమె చెప్పారు. ఒక మహిళా సర్పంచ్‌గా నిర్ణయాలు తీసుకునే విషయంలో ఈ పురుషాధిక్య సమాజంలో అతిపెద్ద సవాలుగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. "గ్రామాల్లో నిర్ణయం తీసుకునేటపుడు పురుషుల ప్రభావం ఎప్పుడూ ఉంటుంది. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు కొందరి అహంభావాలు దెబ్బతిన్నాయి, కొంత అసంతృప్తి ఉంది. కానీ నేను చేస్తున్న పని ఫలితాలను చూసి వారు ఇప్పుడు నన్ను అంగీకరించడం ప్రారంభించారు' అని నీరు చెప్పారు. స్థానిక పాలనలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ఒక గొప్ప అడుగు అని ఆమె అంటున్నారు. భర్తలు తమ భార్యల పంచాయితీల బాధ్యతలు చేపట్టడాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మహిళలు ఎన్నికల్లో పోరాడవచ్చు, గెలవగలరు, సొంతంగా పరిపాలించగలరు అని ఆమె బలంగా నమ్ముతారు.



సామర్థ్యాలన్నీ మహిళలకు ఉన్నాయి

'పై స్థాయి నుండి మహిళలు వారి భర్తల జోక్యం లేకుండా పాలించినట్లయితే అప్పుడు పంచాయతీ స్థాయిలో కూడా మార్పు వస్తుంది' అని ఆమె అంటున్నారు. మహిళలు సమయ నిర్వహణ, మల్టీ టాస్కింగ్‌లో సమర్థవంతంగా ఉంటారు. మంచి నాయకులుగా ఉండడలిగే సామర్థ్యాలన్నీ మహిళలకు ఉన్నాయి. ఇటీవల కాలంలో గ్రామసభలకు ఎక్కువ మంది మహిళలు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యనే నీరు కౌన్ బనేగా కరోడ్‌పతిలో కూడా కనిపించారు. అక్కడ ఆమె లంబి అహిర్‌లో సానుకూల మార్పు గురించి పంచుకున్నారు. ఈ షోలో ఆమె రూ. 6.70 లక్షలు గెలుచుకున్నారు. ఈ డబ్బును ఆమె బాలికల క్రీడలను ప్రోత్సహించడానికి, పర్యావరణ పరిరక్షణ కోసం ఆమె నిర్వహించే అదిత్రి ఫౌండేషన్‌కు ఇచ్చారు. ఆమె పదవీ కాలానికి ఇంకా రెండేండ్లు ఉన్నందున తన గ్రామ అభివృద్ధి పట్ల నీరు మరింత దృష్టి పెట్టారు. "గ్రామంలో స్టేడియం నిర్మించాలన్నది నా కల. అలాగే గ్రామంలోని మహిళలకు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిర్దిష్ట స్థలం లేదు. వారి కోసం ఓ లైబ్రరీ ఏర్పాటు చేయాలి. దేశం కోసం హాకీ ఆడే అమ్మాయిల కోసం నేను కూడా ఎదురు చూస్తున్నాను' అంటూ ఆమె తన మాటలు ముగించారు.





మళ్లీ అవే వరాలు

(మొదటిపేజీ తరువాయి)

బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పలు జాతీయ రహదారులు, రైల్వేతదితర పనులకు పర్చువల్ పద్ధతిలో ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు న్యాయం చేయడానికి మహిళా బిల్లును తీసుకొచ్చామన్నారు. చేతివృత్తిదారులకు చేయూత ఇవ్వడానికే విశ్వకర్మ యోజన పథకం తెచ్చామన్నారు. ఆదివాసీలకు ములుగు ప్రాంతంలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేశామని, ఆ ప్రాంత ఆరాధ్య దైవమైన సమ్మక్క సారక్క పేరుతో రూ.900కోట్లతో విశ్వవిద్యాలయ్యాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో తెలంగాణలో పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు. 13,500 కోట్లతో రహదారులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఎకానమిక్ కారిడారితో తెలంగాణ రూపురేఖలు మారనున్నాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రహదారుల విధానంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలకు ప్రయాణం సులభతరమౌతుందన్నారు. గత పాలకులు ఏడు దశాబ్దాల కాలంలో ఖర్చు చేయని నిధులు రహదారుల కోసం 2500 కిలోమీటర్లకు లక్ష కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రైతుల కోసంఅనేక రాయితీలు కల్పిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ఏలుబడిలో 8500 కోట్లు పెట్టి 70 సంవత్సరాలు ధాన్యాన్ని కొనుగోలు చేస్తే... సంవత్సర కాలంలోనే 27 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలపై విమర్శలు గుప్పించారు. అవినీతి ఆరోపణలు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ లక్షల కోట్లు దండుకుంటుందని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనను అంతమొందించి బీజేపీకి అధికారం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్, జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, ఎంపీలు లక్ష్మణ్, సంజయ్, వీర బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్‌లో కోత

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేస్తూ 'సైనికుల్లో 40శాతం మంది వికలాంగ పెన్షన్‌తో పదవీ విరమణ చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వ వైఖరి గత తీర్పులు, నిబంధనలు, అంతర్జాతీయ నియమాలకు విరుద్ధంగా ఉంది' అని తెలిపారు. మోడీ ప్రభుత్వ విధానంపై అఖిల భారత మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘం కూడా నిరసన తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే సైనికులకు అతి తక్కువ ప్రయోజనాలు దక్కుతాయని విమర్శించింది.మోడీ ప్రభుత్వం పలు సందర్భాలలో సాయుధ దళాల ఉద్యోగ ప్రయోజనాలకు తూట్లు పొడిచిందని ఖర్గే గుర్తు చేశారు. దివ్యాంగ పెన్షన్‌పై పన్ను వేస్తామని 2019 జూన్‌లో ప్రకటించిందని, అగ్నిపథ్ పథకం, ఒకే ర్యాంక్ ఒకే పెన్షన్-2, ఎన్ఎఫ్‌యూ ఉపసంహరణ, వైద్య ప్రయోజనాల కుదింపు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు ప్రైవేటీకరణ వంటివి బూటకపు జాతీయవాదానికి నిదర్శనాలని ఆయన విమర్శించారు. అయితే అత్యున్నత స్థాయి సైనికాధికారి నేతృత్వంలోని కమిటీ చేసిన సిఫార్సుల ఆధారంగానే నూతన నిబంధనలను రూపొందించామని కేంద్ర రక్షణ శాఖ చెబుతోంది. నూతన నిబంధనల్లో రక్తపోటు, మధుమేహం వంటి జీవనసరళికి సంబంధించిన వ్యాధులను చేర్చినప్పటికీ అత్యంత ఎత్తయిన ప్రదేశాలలో విధులు నిర్వహించే సమయంలో వైకల్యం పొందిన వారు మాత్రమే దీనికి అర్హులని ప్రభుత్వం మెలిక పెట్టింది. మిగిలిన వారికి కేవలం ఎక్స్‌గ్రేషియా మాత్రమే చెల్లిస్తారు. పదవీ విరమణ చేసిన సైనికాధికారులలో ప్రతి సంవత్సరం 36-40% మంది దివ్యాంగ పెన్షన్ పొందుతున్నారని, అదే సాధారణ సైనికులలో ఇది 15-18శాతం మాత్రమేనని ఈ సంవత్సరం మార్చిలో ఇచ్చిన నివేదికలో కాగ్ తెలిపింది. గత ఐదు సంవత్సరాలలో రక్షణ పెన్షన్ల చెల్లింపులు పెరిగాయి. 2018-19లో రూ. 1.08 లక్షల కోట్లుగా ఉన్న పెన్షన్ చెల్లింపులు 2023-24 నాటికి రూ.1.38 లక్షల కోట్లకు చేరాయి. పెరుగుతున్న పెన్షన్ భారాన్ని తగ్గించుకునేందుకు ప్రభుత్వం నూతన నిబంధనలు తీసుకొచ్చింది. అయితే నూతన నిబంధనలను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ భీమ్‌సేన్ సెహగల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గత వారం ఆయన రక్షణ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు.

మేమొస్తే...2 లక్షల ఉద్యోగాల భర్తీ

- 14న సడక్ బంద్ : కోదండరామ్
- అదనంగా 258 ఓఎంఆర్ షీట్లు ఎక్కడివి? : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'అయ్యకు కాళేశ్వరం..అన్నకు టీఎస్‌పీఎస్సీ..చెల్లెకు సింగరేణి కమీషన్లు కురిపించే ఏటీఎమ్‌లుగా మారాయి. వారికి వాటి నుంచి వచ్చే కమీషన్లు తప్ప రాష్ట్రంలోని నిరుద్యోగులు పడుతున్న గోస కనపడటం లేదు. ఈసారీ కమీషన్ల ద్వారా వచ్చిన పైసలు పంచి కేసీఆర్ గెలవాలని చూస్తున్నడు. ఆయన ఎన్ని డబ్బులైనా పంచుకోనివ్వండి.. కిరాయి మనుషులను తెచ్చుకోనియ్యండి..సీసాలు పంచుకోనియ్యండి..రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులున్నరు. వారు తల్లిదండ్రులను, బంధువులను చైతన్యపరిచినా చాలు. కేసీఆర్‌ను ఇంటికి పంపడానికి 60 డేస్ టైమ్ కేటాయించండి. టీఎస్‌పీఎస్సీ రద్దు కోసం కాదు కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేయడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం. తెలంగాణకు పట్టిన చీడ, పీడ కమీషన్ల కేసీఆర్ మాత్రమే. బొక్కలో దాక్కున్న ఎలుకను బయటకు రప్పించాలంటే పొగబెట్టినట్టుగానే కేసీఆర్ ఫామ్ హౌస్, ప్రగతిభవన్‌ల నుంచి బయటకు రావాలంటే నిరుద్యోగ యువత కదలాలి. నిరుద్యోగ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించినట్టుగా ఈ నెల 14న జరగబోయే జాతీయ రహదారుల దిగ్బంధనం కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. మహబూబ్‌నగర్- హైదరాబాద్ (బెంగుళూరు-హైదరాబాద్ హైవే) జాతీయ రహదారిని దిగ్బంధించే బాధ్యతను ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, నేను తీసుకుంటున్నాం. నిరుద్యోగులంతా ఒక్కటై రోడ్డెక్కితే కేసీఆర్ గద్దె దిగుడు ఖాయమే' అని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి రెండు లక్షలకుపైగా ఉన్న ఖాళీలను వెంటనే డేట్ల వారీగా భర్తీ చేస్తామని ప్రకటించారు. ఖాళీ అయిన పోస్టులను కూడా వెనువెంటనే నింపుతామని హామీనిచ్చారు.

ఆదివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన చేయాలనీ, కొత్త బోర్డు ఆధ్వర్యంలోనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి నిరుద్యోగ నాయకులు శివానందస్వామి, మిత్రదేవి, మహేశ్ అధ్యక్షత వహించారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..పార్టీ ఫిరాయింపుదారులకు, రాజకీయ పదవులు దక్కనివారికి, దళారులకు పునరావాస కేంద్రంగా టీఎస్‌పీఎస్సీ మారిందని ఆరోపించారు. గుమస్తా స్థాయి లేని వారు గ్రూప్-1 పరీక్ష ఎలా నిర్వహిస్తారు? పేపర్ లీకేజీ జరిగినప్పుడే బోర్డును రద్దెందుకు చేయలేదు? అర్హులను నియమిస్తే ఈ పరిస్థితి వచ్చేదా? అత్యున్నత ఉద్యోగ నియామకాలు చేపట్టే బోర్డులో ఔట్‌సోర్సింగ్ సిబ్బందేంటి? కొందరు దళారులుగా మారి పోస్టులను అమ్ముకుంటున్నది వాస్తవం కాదా? లీకేజీలు, ఈ నిర్లక్ష్యానికి కారణం సీఎం కేసీఆర్ కాదా? ఐటీ మంత్రి తారక రామారావు టీఎస్‌పీఎస్సీ అవకతవకలపై ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్‌కు రూ.100 కోట్ల పరువు నష్టం చెల్లిస్తే ఆయన్ను ఎన్నయినా తిట్టొచ్చా? అని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్సీ అవతవకల విషయంలో సీఎంవో అధికారి రాజశేఖర్‌రెడ్డి, లింగారెడ్డి, పీఏను ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. గ్రూపు-1 పరీక్షపై హైకోర్టు సింగిల్, డబుల్ బెంచ్‌లు చెంపలు వాయించినా బుద్ధి రాలేదన్నారు. సచివాలయం నిషేధిత ప్రాంతమా? ఎవ్వరినీ లోనికి రానివ్వని అది అవసరమా? అని అన్నారు. కేసీఆర్‌కు లేనిది..కోదండరామ్‌కు ఉన్నది విశ్వసనీయతనే అన్నారు. పోరాటాన్ని కోదండరామ్ ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఆయన వెనకాల తాము నడుస్తామన్నారు.

14న సడక్ బంద్ : టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరామ్

నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ టీఎస్‌పీఎస్సీ బోర్డు రద్దు కోరుతూ ఈ నెల 14న సడక్ బంద్ చేపడుతున్నామనీ, అందులో భాగంగా కరీంనగర్, వరంగల్, సూర్యాపేట, మహబూబ్‌నగర్ గుండా హైదరాబాద్ వచ్చే నాలుగు జాతీయ రహదారులను దిగ్బంధించనున్నట్టు ప్రకటించారు. విద్యార్థులంతా రోడ్లమీదికొచ్చి ప్రభుత్వాన్ని స్తంభింపజేయాలని పిలుపునిచ్చారు. 16 పరీక్షలు లీకేజీ అయ్యాయంటేనే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అన్ని పరీక్షల్లోనూ అవతవకలు జరిగాయని ఆరోపించారు. అయితే, గ్రూపు-1 ప్రిలిమినరీలోనే సాక్ష్యాలు బయటపడి దొరికిపోయారని తెలిపారు. బిస్వాల్ కమిటీ రిపోర్టు, రిటైర్డ్‌మెంట్ల ద్వారా అయిన ఖాళీలు, ప్రభుత్వ రంగ సంస్థల్లోని పెండింగ్ పోస్టులను కలుపుకుంటే రాష్ట్రంలో 3.10 లక్షలకుపైగా ఖాళీలున్నాయన్నారు. 30 లక్షలకుపైగా ఉన్న నిరుద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటూ వారి మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నదనీ, ఇది కనీసం మానవీయత లేని ప్రభుత్వమని విమర్శించారు.

జనార్ధన్‌రెడ్డి, బోర్డు సభ్యులు తప్పుకోవాలి : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

గ్రూప్-1 ప్రిలిమినరీతో పాటు పలు పరీక్షల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిన టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి, బోర్డు సభ్యులు వెంటనే తప్పుకోవాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ రెండో సారి నిర్వహించినప్పుడు బయోమెట్రిక్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

అదనంగా 258 ఓఎంఆర్ షీట్లు ఎక్కడ నుంచి వచ్చాయని నిలదీశారు. టీఎస్‌పీఎస్సీ తప్పిదాలపై ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి వేధించడం అలవాటుగా మారిందన్నారు. ప్రభుత్వ తీరు వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. పేపర్లు ఎలా లీకవుతున్నాయి? ఎవరెవరు పరీక్ష రాశారు? ఉద్యోగాలు నిజాయితీ పొందిందెవరు? అక్రమ పద్ధతిలో సంపాదించిందెవరు? అనే దాన్ని తెలుసుకోవాలంటే సీఎంఓ కార్యాలయ, టీఎస్‌పీఎస్సీ సిబ్బంది, ఉద్యోగం పొందిన వారి కాల్‌డేటా తీస్తే దొంగలందరూ బయటపడుతారన్నారు.

ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ మాట్లాడుతూ..ఏ సమాజాన్నైనా మార్చగలిగే శక్తి యువతకు ఉందన్నారు. యువతకు అన్యాయం చేసే ఇలాంటి సర్కారు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రియాజ్, అశోక్(అశోకా ఇనిస్టిట్యూట్), విద్యార్థి నిరుద్యోగ వేదిక చైర్మెన్ చనగాని దయాకర్, 1969 ఉద్యమకారుల సంఘం నాయకులు కె.మోహన్‌రావు, జర్నలిస్టు వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశ్ నాయక్(ఓయూ), సురేశ్, గ్రూపు-1 పరీక్ష బాధితులు, డీఎస్సీ అభ్యర్థులు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

తెలంగాణలో బీజేపీకి డిపాజిట్లు రావు

(మొదటిపేజీ తరువాయి)

రామగుండం దశాబ్ది సభలో పాల్గొన్నారు. సాయంత్రం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో పాల్గొన్నారు. ఆయా సభల్లో ఆయన మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు అడగకుండానే అనేకమైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మాత్రమే అమలు అవుతున్నాయని తెలిపారు. మళ్ళీ మూడోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలకు మోసపోవద్దని ప్రజలకు సూచించారు. మోడీ రాష్ట్రంలో పర్యటిస్తూ రైతులకు రుణమాఫీ చేయకపోవడం వల్లనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు

మన రాష్ట్రంలో కాంగ్రెస్‌కు వారెంటే లేదని, వారి గ్యారంటీ స్కీమ్‌లను చూసి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. కర్నాటక, ఢిల్లీ నుంచి డబ్బు సంచులు తీసుకొచ్చి పంచేందుకు ప్రయత్నం చేస్తున్నారనిచ ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు కాంగ్రెస్ నుంచి డబ్బులు తీసుకుని బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ రామగుండం పర్యటనకు వచ్చిన సందర్భంలో సింగరేణి సంస్థను ప్రయివేటీకరణ చేయమని, అలాంటి ఆలోచన లేదని ప్రగల్బాలు పలికి, అనంతరం నాలుగు బొగ్గు గనులను వేలం వేశారని గుర్తుచేశారు. గుజరాత్‌లో అనుసరిస్తున్న విధంగా ఇక్కడ ఎందుకు చేయడం లేదని, గుజరాత్‌కు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. కార్పొరేట్ దోస్తులకు దేశాన్ని కట్టబెట్టేందుకు స్కీమ్‌లవారీగా ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్ముతూ వస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి ప్రాంత కార్మికులు కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు.

రాష్ట్రం ఏర్పాటుతో సింగరేణి సంస్థ మెరుగుపడిందని ఉత్పత్తిలో వేలకోట్ల లాభాల్లో ఉందని తెలిపారు. అందుకుగాను సింగరేణి ప్రాంత కార్మికులకు లాభాల్లో 32 శాతం వాటా రూ. 711కోట్లు అందజేస్తున్నామని తెలిపారు. దీపావళి బోనస్‌తో కలిపి సింగరేణి కార్మికులకు రూ.1000 కోట్లు లాభాల వాటా అందుతుందన్నారు. కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్‌రావు, ఎంపీ బోర్లకుంట వెంకటేష్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మెన్ కోలేటి దామోదర్, రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు, పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల ముందస్తు అరెస్టు

మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా అర్ధరాత్రి ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి గోదావరిఖని, ఎన్టీటీసీ, మంథని, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్, జూలపల్లి తదితర పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అరెస్టయిన వారిలో సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రామాచారి, ఎరవెల్లి ముత్యంరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, జి.జ్యోతి, వనజా రాణి, ఎన్.శంకర్, లక్ష్మారెడ్డి, మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద రాజేందర్, బూడిద గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి మానస్, బిల్డింగ్ వర్కర్స్ సంఘం నాయకులు ఉన్నారు.

4 నుంచి ఎలక్టోరల్ బాండ్ల విక్రయం

(మొదటిపేజీ తరువాయి)

అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం శనివారం అభివర్ణించారు ఇది బిజెపికి "బంగారు పంట" అని ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఢిల్లీలోని ప్రభువులకు నజరానాగా క్రోనీ క్యాపిటలిస్టులు తమ చెక్ బుక్‌లను తెరుస్తారు" అని ఆయన వ్యాఖ్యానించారు. .ఈ ఎలక్టొరల్ బాండ్లను కొనుగోలు చేసిన కేపిటలిస్టులు తమకు నచ్చిన రాజకీయ పార్టీకి విరాళంగా ఇస్తారు. అయితే, ఈ ఎలక్టొరల్ బాండ్ల సిస్టమ్ ప్రారంభించినప్పటి నుంచి దాదాపు 90 శాతానికిపైగా బాండ్లు బీజేపీ ఖాతాలో జమ అవుతున్నాయి. ఇది పెద్ద ఫ్రాడ్ అని వామపక్షాలు వీటిని ప్రవేశపెట్టినప్పుడే విమర్శించాయి. .మొదటి విడత ఎలక్టొరల్ బాండ్ల విక్రయం మార్చి 2018లో జరిగింది. ఎలక్టోరల్ బాండ్‌లను భారతీయ పౌరులు లేదా దేశంలో విలీనం చేసిన లేదా స్థాపించబడిన సంస్థలు కొనుగోలు చేయవచ్చు.గత లోక్‌సభ లేదా శాసనసభ ఎన్నికలలో పోలైన ఓట్లలో 1శాతం కంటే తక్కువ కాకుండా ఓట్లు పొందిన రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు ఎలక్టొరల్ బాండ్ల ద్వారా నిధులు పొందేందుకు అర్హులు.ఎలక్టోరల్ బాండ్ల పథకం దేశంలోని ఎన్నికల వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అత్యంత "దౌర్జన్య చర్యల"లో ఒకటి అని ప్రతిపక్ష పార్టీలే కాదు, పలువురు రాజకీయ విశ్లేషకులు కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.

మాల్దీవుల అధ్యక్షుడిగా మహ్మద్ ముయిజ్జు

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్ష పార్టీల కూటమి తరుపున ముయిజ్జు పోటీ చేశారు. ముయిజ్జు ఎన్నికతో మాల్దీవుల విదేశాంగ విధానంలో తీవ్రమైన మార్పులు రానున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సోలిహ్ ఓటమి భారత్‌కు పెద్ద దెబ్బగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముయిజ్జు తన ప్రచారం సమయంలో కూడా ఇదే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించేవారు. 'భారత్ ఫస్ట్' అనే విధానాన్ని సోలిహ్ అనుసరిస్తున్నారని ఆరోపించారు. మాల్దీవులు స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేశారు.

పతక హోరు

- ఒకే రోజు 15 మెడల్స్ కైవసం
- అవినాశ్, తేజిందర్‌లకు పసిడి
- షూటింగ్‌లో మరో బంగారు పతకం
- బ్యాడ్మింటన్ మెన్స్ జట్టుకు సిల్వర్
- జ్యోతి ఎర్రాజి, నందినిలకు వెండి, కాంస్యం
- హాంగ్జౌ 2023 ఆసియా క్రీడలు

హాంగ్జౌలో టీమ్ ఇండియా అథ్లెట్లు సత్తా చాటారు. ఆదివారం ఒక్కరోజే భారత క్రీడాకారులు ఏకంగా 15 పతకాలు సొంతం చేసుకున్నారు. అథ్లెటిక్స్‌లో అవినాశ్ సబ్లె, తేజిందర్ పాల్ సింగ్‌లు పసిడి సాధించగా.. షూటింగ్‌లో మరో గోల్డ్ మెడల్ దక్కింది. తెలుగు తేజాలు జ్యోతి ఎర్రాజి, నందిని అగసార ట్రాక్‌పై దుమ్మురేపారు. బ్యాడ్మింటన్‌లో మెన్స్ జట్టు చారిత్రక సిల్వర్ మెడల్‌తో మెరిసింది. 13 పసిడి, 21 రజతాలు, 19 కాంస్యాలు సహా 52 మెడల్స్ సాధించిన భారత్ పతకాల పట్టికలో నాల్గో స్థానంలో నిలిచింది.

నవతెలంగాణ-హాంగ్జౌ





ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో మన ప్రభంజనం మొదలైంది. మెన్స్ 3000మీటర్ల స్టీపుల్‌ఛేజ్‌లో అగ్రశ్రేణి స్ప్రింటర్ అవినాశ్ సబ్లె స్వర్ణం సాధించగా, మెన్స్ షాట్‌పుట్‌లో తేజిందర్ పాల్ సింగ్ బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ రేసును అవినాశ్ 8 నిమిషాల 19.50 సెకండ్లలోనే ముగించి స్వర్ణం దక్కించుకున్నాడు. జపాన్ స్ప్రింటర్లు సిల్వర్, కాంస్య పతకాలు సాధించారు. ఆసియా క్రీడల రికార్డు బద్దలుకొట్టిన అవినాశ్ సబ్లె పసిడి ప్రదర్శనతో మెరిశాడు. షాట్‌పుట్‌లో తేజిందర్ పాల్ సింగ్ అంచనాలను అందుకున్నాడు. ఫైనల్లో చివరి ప్రయత్నంలో ఇనుప గుండును 20.36 మీటర్ల దూరం విసిరిన తేజిందర్ పాల్ పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. ఫైనల్లో ఏకంగా మూడు సార్లు ఫౌల్ అయిన తేజిందర్ పాల్ 19.51, 20.06 మీటర్ల దూరం ఇతర ప్రయత్నాల్లో విసిరాడు. మహ్మద్ టోలో (సౌదీ అరేబియా), లియు యాంగ్ (చైనా)లకు రజత, కాంస్య పతకాలు దక్కాయి.



షూటింగ్‌లో మన గన్స్ మళ్లీ పేలాయి. మెన్స్ ట్రాప్ ఈవెంట్‌లో భారత్ బంగారం సాధించింది. కైనన్ డారియస్, జోరావర్ సింగ్, పృథ్వీ రాజ్ సైతం పతక వేటలో ఆసియా క్రీడల రికార్డు నెలకొల్పుతూ 361 స్కోరు సాధించారు. వరుసగా ఐదు సిరీస్‌ల్లో 74, 69, 72, 74, 72 పాయింట్లు సాధించిన మనోళ్ల గురి తప్పలేదు. కువైట్, చైనాలకు సిల్వర్, బ్రాంజ్ లభించాయి. మెన్స్ ట్రాప్ వ్యక్తిగత విభాగంలో కైనన్ కాంస్య పతకం సాధించాడు. 40 టార్గెట్లలో 32 టార్గెట్‌లను గురి పెట్టిన కైనన్.. మూడో స్థానంలో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు. చైనా, కువైట్ షూటర్లు గోల్డ్, సిల్వర్ సాధించారు. మహిళల ట్రాప్ జట్టు ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ దక్కింది. రాజేశ్వరి కుమారి, మనీశా, ప్రీతి త్రయం పతక వేటలో 337 స్కోరు చేసింది. చైనా షూటర్లు 357 స్కోరుతో ప్రపంచ రికార్డు నెలకొల్పి పసిడి పట్టగా..మనకు వెండి పతకం దక్కింది.

అథ్లెటిక్స్‌లో జోరు

అథ్లెటిక్స్‌లో అవినాశ్, తేజిందర్‌లు పసిడి నెగ్గగా.. ఇతర అథ్లెట్లు సైతం పతక వేటలో జోరు చూపించారు. మహిళల 1500 మీటర్ల రేసులో హర్మిలాన్ బైన్స్ సిల్వర్ మెడల్ సాధించింది. 4 నిమిషాల 12.74 సెకండ్లలో హర్మిలాన్ రేసు ముగించింది. మెన్స్ 1500 మీటర్ల రేసులో మనకు రెండు మెడల్స్ లభించాయి. సరోజ్ అజయ్ కుమార్ 3.38.94 సెకండ్లతో సిల్వర్ మెడల్ సాధించగా, జాన్సన్ జిన్సన్ 3.39.74 సెకండ్లతో కాంస్యం అందుకున్నాడు. ఖతార్ అథ్లెట్ మహ్మద్ 3.38.36తో గోల్డ్ సాధించాడు. మెన్స్ లాంగ్‌జంప్‌లో శ్రీశంకర్ సత్తా చాటాడు. చివరి ప్రయత్నంలో 8 మీటర్ల జంప్ చేసిన శ్రీశంకర్ రజత పతకం ముద్దాడాడు. చైనా అథ్లెట్లు గోల్డ్, బ్రాంజ్ అందుకున్నారు. మహిళల డిస్కస్ త్రోలో సీమ పూనియ కాంస్యం సాధించింది. ఫైనల్లో డిస్కస్‌ను 58.62 మీటర్లు విసిరిన సీమ పూనియ మెడల్ కైవసం చేసుకుంది. తెలుగు తేజాలు జ్యోతి ఎర్రాజి, నందిని అగసారలు ఆసియా క్రీడల మెడల్స్ అందుకున్నారు. జ్యోతి ఎర్రాజి మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో 12.91 సెకండ్లతో సిల్వర్ దక్కించుకుంది. తొలుత మూడో స్థానంలో నిలిచిన జ్యోతి.. చైనా అథ్లెట్ అనర్హతతో పతకం రంగు మెరుగుపర్చుకుంది. మహిళల హెప్టథ్లాన్ 800మీటర్లలో నందిని కాంస్యం అందుకుంది.



బ్యాడ్మింటన్‌లో సిల్వర్

భారత షట్లర్లు పసిడి చరిత్రకు అడుగు దూరంలో నిలిచారు. మెన్స్ జట్టు విభాగం ఫైనల్లో ఆతిథ్య చైనాపై ఆరంభంలో 2-0 ముందంజలో నిలిచిన భారత్.. చివరి మూడు మ్యాచుల్లో పరాజయం పాలైంది. 2-3తో పసిడి పతకం చైనాకు కోల్పోయింది. ఆసియా క్రీడల్లో భారత మెన్స్ జట్టుకు ఇదే తొలి సిల్వర్ మెడల్ కావటం విశేషం. తొలుత లక్ష్యసేన్ 22-20, 14-21, 21-18తో, సాత్విక్, చిరాగ్ జోడీ 21-15, 21-18తో విజయాలు నమోదు చేశారు. కిదాంబి శ్రీకాంత్ 22-24, 9-21తో, కపిల్, కృష్ణప్రసాద్ జోడీ 6-21, 15-21తో, మంజునాథ్ 12-21, 4-21తో నిరాశపరిచారు. సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ ఫిట్‌నెస్ కారణాలతో ఫైనల్‌కు దూరం కావటం భారత్‌ను గట్టి దెబ్బతీసింది.

నిఖత్‌కు కాంస్యమే

ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. మహిళల 50 కేజీల విభాగంలో 2-3తో థాయిలాండ్ బాక్సర్ రక్షత్ చేతిలో నిఖత్ అనూహ్య ఓటమి చవిచూసింది. తొలి రౌండ్లో 3-2తో పైచేయి సాధించినా..రెండో రౌండ్లో 2-3తో, మూడో రౌండ్లో 1-4తో నిరాశపరిచింది. సెమీస్‌లో ఓటమితో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది.

తిరువనంతపురంలో టీమ్ ఇండియా

- జట్టుతో పాటు ప్రయాణించని కోహ్లి



న్యూఢిల్లీ : భారత క్రికెట్ జట్టు కేరళ రాజధాని తిరువనంతపురానికి చేరుకుంది. ప్రపంచకప్ వార్మప్ షెడ్యూల్‌లో భాగంగా గువహటిలో ఇంగ్లాండ్‌తో ప్రాక్టీస్ గేమ్ వర్షం కారణంగా సాధ్యపడలేదు. దీంతో నెదర్లాండ్స్‌తో మంగళవారం రెండో వార్మప్ మ్యాచ్‌లోనే రోహిత్‌సేన మ్యాచ్ ప్రాక్టీస్‌కు అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గువహటి నుంచి ప్రత్యేక విమానంలో రోహిత్‌సేన తిరువనంతపురం చేరుకుంది. విమానాశ్రయానికి పెద్ద సంఖ్యలో వచ్చిన అభిమానులు 'ఇండియా.. ఇండియా' అంటూ నినాదాలు చేస్తూ భారత క్రికెట్ జట్టుకు ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్‌కు 15 కిమీ దూరంలో కోవలంలోని ఓ బీచ్ రిసార్ట్‌లో టీమ్ ఇండియాకు బస ఏర్పాటు చేశారు. వాతావరణం అనుకూలిస్తే సోమవారం ఉదయం భారత క్రికెటర్లు గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో ప్రాక్టీస్ సెషన్లో పాల్గొననున్నారు. ఇక టీమ్ ఇండియా సూపర్‌స్టార్ విరాట్ కోహ్లి జట్టుతో పాటు తిరువనంతపురానికి రాలేదు. వ్యక్తిగత కారణాలతో విరాట్ కోహ్లి ఆగిపోయినట్టు తెలుస్తోంది. నెదర్లాండ్స్‌తో వార్మప్ మ్యాచ్ సమయానికి కోహ్లి జట్టుతో చేరతాడని సమాచారం.

ఫైనల్లో నంద్యాల నర్సింహారెడ్డి జోడీ

ఓపెన్ టెన్నిస్ టోర్నీ



హైదరాబాద్ : నంద్యాల నర్సింహారెడ్డి, నీల్‌కాంత్ జోడీ మెన్స్ డబుల్స్ ఫైనల్లోకి ప్రవేశించింది. మెన్స్ 50 ప్లస్ డబుల్స్ సెమీఫైనల్లో సుధీర్ రెడ్డి, వెంకట్ రెడ్డి జోడీపై నంద్యాల జోడీ 8-6తో విజయం సాధించింది. 50 ప్లస్ మెన్స్ సింగిల్స్‌లో టాప్ సీడ్ నీల్‌కాంత్‌పై 8-4తో మెరుపు విజయం సాధించిన లగడపాటి శ్రీధర్ సెమీఫైనల్లో చోటు సాధించాడు. మరో క్వార్టర్‌ఫైనల్లో సుధాకర్ రెడ్డిపై 8-2తో ఎంవీఎల్ఎన్ రాజు ఏకపక్ష విజయం సాధించాడు. మెన్స్ 40 ప్లస్ డబుల్స్ క్వార్టర్స్‌లో కిరణ్, అఫ్రోజ్ జోడీ 8-5తో యోగేశ్, నాగేశ్‌లపై గెలుపొందగా.. సంజయ్, వహీద్ జోడీ రాంబాబు, కిరణ్‌లపై 8-7(7-4)తో విజయం సాధించారు. 40 ప్లస్ సింగిల్స్ సెమీస్‌లో మురళీధరన్‌పై 9-6తో నెగ్గిన విజేంద్ర గిరి ఫైనల్లోకి చేరుకున్నాడు. 30 ప్లస్ డబుల్స్‌లో కన్నన్, విజయ్ ఆనంద్‌లు 9-3తో ఈశ్వర్, వివేక్‌లపై గెలుపొందగా.. నిఖిల్, శ్రీరామ్ జోడీ 9-7తో గురునాథ్, మంజునాథ్‌లపై పైచేయి సాధించారు. 30 ప్లస్ సింగిల్స్‌లో విజయ్ ఆనంద్ 8-3తో చక్రధర్‌పై, ఈశ్వర్ 8-2తో గురునాథ్‌పై, కన్నన్ శెట్టి 8-0తో భరణిలపై గెలుపొంది సెమీస్‌లో అడుగుపెట్టారు.

ఐఎస్ఎస్ఓ నేషనల్ గేమ్స్ షురూ



హైదరాబాద్ : 2023 ఐఎస్ఎస్ఓ (ఇంటర్నేషనల్ స్కూల్స్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్) జాతీయ క్రీడలు అట్టహాసంగా ఆరంభమయ్యాయి. ఈ ఏడాది జాతీయ క్రీడల్లో భాగంగా బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్ ఈవెంట్లను హైదరాబాద్‌లోని ది గాడియం స్కూల్ నిర్వహిస్తుంది. ఈ క్రీడా ఈవెంట్లు అక్టోబర్ 2న ముగియనున్నాయి. ఈవెంట్ ఆరంభ కార్యక్రమంలో గాడియం స్కూల్ డైరెక్టర్ కీర్తీ రెడ్డి, షట్లర్లు ప్రియాన్షు రజావత్, కావ్య గుప్తా, బుద్దా అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బౌలర్లే కీలకం

- పాక్ వైస్ కెప్టెన్ షాదాబ్ ఖాన్



నవతెలంగాణ-హైదరాబాద్ : ఉత్తమ బౌలింగ్ వనరులు కలిగిన జట్టే 2023 ఐసీసీ ప్రపంచకప్ విజయం సాధించగలదని పాకిస్థాన్ వైస్ కెప్టెన్ షాదాబ్ ఖాన్ అన్నాడు. వరల్డ్‌కప్ వేట కోసం హైదరాబాద్‌కు వచ్చిన పాకిస్థాన్ క్రికెట్ జట్టు.. తొలిసారి మీడియాతో మాట్లాడింది. శుక్రవారం జరిగిన వార్మప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన పాకిస్థాన్..మంగళవారం ఆస్ట్రేలియాతో మరో వార్మప్‌లో పుంజుకునేందుకు సిద్ధమవుతోంది. 'ప్రస్తుతం మా ఫోకస్ ఆసీస్‌తో వార్మప్, హైదరాబాద్‌లో రెండు ప్రధాన మ్యాచ్‌లపైనే ఉంది. అహ్మదాబాద్‌లో భారత్‌తో పోరు గురించి ఇప్పుడే ఆలోచన లేదు. ప్రపంచకప్ ఫార్మాట్ సవాల్‌తో కూడున్నది. నాణ్యమైన బౌలింగ్ కలిగిన జట్టునే విజయం వరిస్తుందని నా అభిప్రాయం. ఇక్కడ పిచ్‌లు ఫ్లాట్‌గా ఉన్నాయి. బౌండరీలు చిన్నగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో బౌలింగ్ అంత సులభం కాదు. బ్యాటర్లను పరుగుల వేటలో నిలువరించి వికెట్లు తీయటం కఠిన సవాల్. మెరుగ్గా బౌలింగ్ చేసిన జట్టు విజయం సాధిస్తుందని అనుకుంటున్నాను. పాకిస్థాన్‌కు బలమైన బౌలింగ్ విభాగం ఉంది. ప్రపంచకప్‌లో మంచిగా రాణిస్తామనే నమ్మకం ఉంది. భారత్‌లో వేదిక మారే కొద్ది పరిస్థితులు మారుతాయి. అందుకు తగినట్టుగా వేగంగా పరిస్థితులకు అలవాటు పడటం కీలకం. సుదీర్ఘ టోర్నీలో ఫాస్ట్ బౌలర్ల ఫిట్‌నెస్ నిలుపుకోవటం అన్ని జట్లకూ కీలకమే. హైదరాబాద్‌లో పిచ్ రావల్పిండి పిచ్ తరహాలో అనిపించింది' అని షాదాబ్ ఖాన్ అన్నాడు. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మకు బౌలింగ్ వేయటం అంత సులువు కాదు. అతడు క్రీజులో కుదురుకుని పరుగుల వేట మొదలెడితే ఆపటం ఎవరి తరం కాదు. అత్యంత ప్రమాదకార బ్యాటర్ రోహిత్ శర్మ. భారత జట్టులో నేను అభిమానించే ఆటగాడు సైతం రోహిత్ శర్మ. బౌలర్లలో కుల్దీప్ యాదవ్‌ను ఇష్టపడతానని షాదాబ్ ఖాన్ తెలిపాడు. మంగళవారం ఆస్ట్రేలియాతో సాధన చేసింది.

మీడియా, ఫ్యాన్స్‌కు వీసా ఇప్పించండి!

ఐసీసీకి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వినతి



న్యూఢిల్లీ : పాత్రికేయులు, అభిమానులకు వీసా మంజూరు ప్రక్రియ వేగవంతం చేసేలా చూడాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కోరింది. అక్టోబర్ 5న 2023 ఐసీసీ ప్రపంచకప్ ఆరంభం కానుండగా.. పాకిస్థాన్ తొలి మ్యాచ్ అక్టోబర్ 6న ఆడనుంది. ఇప్పటికే తొలి వార్మప్ ఆడేసిన బాబర్ సేన.. మంగళవారం రెండో వార్మప్ సైతం ఆడనుంది. ప్రపంచకప్‌లో పాకిస్థాన్ తొలి మ్యాచ్‌కు మరో నాలుగు రోజులే ఉండటంతో.. పాకిస్థాన్ మీడియా, అభిమానులకు వీసా మంజూరు చేసేలా చూడాలని పీసీబీ కోరింది. పాకిస్థాన్ నుంచి సుమారు 50 మంది క్రీడా పాత్రికేయులు ప్రపంచకప్ కవరేజ్‌కు రానుండగా.. అభిమానులపై స్పష్టత లేదు. భారత్‌కు పాకిస్థాన్ ప్రియర్ రిఫరెన్స్ లిస్ట్ (పీఆర్‌సీ) జాబితాలో ఉండటంతో.. విదేశాంగ శాఖ, హోం శాఖ సహా క్రీడా శాఖ సైతం అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. స్పోర్ట్స్ జర్నలిస్ట్‌లకు వీసాలు ఇవ్వటంపై బీసీసీఐ నుంచి స్పష్టమైన హామీ లభించినా.. అభిమానులపై ఎటూ తేల్చలేదని సమాచారం. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఐసీసీని పీసీబీ కోరింది. ఐసీసీ ప్రపంచకప్ కోసం భారత్‌కు రానున్న పాత్రికేయుల వివరాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తున్నట్టు సమాచారం. దీనిపై రానున్న 2-3 రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

నవచిత్రం



బాలకృష్ణ

భావోద్వేగ భరితంగా ఉయ్యాలో.. ఉయ్యాలా

బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మిస్తున్న చిత్రం 'భగవంత్ కేసరి'. టీజర్ నుంచి ఫస్ట్ సింగిల్ వరకు ప్రమోషనల్ మెటీరియల్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మాస్ ఫీస్ట్ తర్వాత, ఎమోషనల్ రైడ్ కోసం సిద్ధంగా ఉండండి. ఈ సినిమా నుంచి రెండో సింగిల్ 'ఉయ్యాలో ఉయ్యాలా..' ఈనెల 4న విడుదల కానుంది అని మేకర్స్ తెలిపారు. ఈ పాట భగవంత్ కేసరి బంధాన్ని నిర్వచిస్తుంది. పోస్టర్‌లో బాలకృష్ణ నది ఒడ్డున కూర్చుని పాపతో సరదాగా గడుపుతున్నట్లు కనిపించింది. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. దసరా కానుకగా ఈ సినిమా ఈనెల 19న విడుదల కానుంది.

పైసా వసూల్ సినిమా



రత్నం కృష్ణ, నేహాశెట్టి, కిరణ్ అబ్బవరం, ఏ.ఎం.రత్నం

నిర్మాత ఏ.ఎం.రత్నం సమర్పణలో స్టార్‌లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్'. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈనెల6న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఏ ఎం రత్నం, అంబికా కృష్ణ, దర్శకుడు అనుదీప్‌లు ఈ వేడుకలో ప్రత్యేక అతిథులుగా అలరించారు.

ఈ సందర్భంగా నిర్మాత మురళీకృష్ణ వేమూరి మాట్లాడుతూ, 'నిర్మాణరంగంలో ఏ.ఎం.రత్నం మాకు అండగా ఉన్నారు. దర్శకుడు వర్క్‌హాలిక్ పర్సన్. కిరణ్, నేహాశెట్టి బాగా యాక్ట్ చేశారు' అని తెలిపారు.

'కిరణ్ అబ్బవరంతో భవిష్యత్తులో మరో సినిమా చేస్తా. ఆ సినిమాను నేనే డైరెక్ట్ చేస్తా. ఈ సినిమా మాత్రం పెద్ద హిట్ అవుతుంది' అని ఎ.ఎం.రత్నం అన్నారు. నాయిక నేహాశెట్టి మాట్లాడుతూ, "కథ విన్నాక ఎంతో నవ్వుకున్నాను. నేను పోషించిన రాధిక పాత్ర తర్వాత అంతగా గుర్తింపు తెచ్చే చిత్రమిది. పక్కా పైసా వసూల్ చేస్తుంది' అని చెప్పారు. 'ఇది పక్కా యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్. కాలేజ్ పూర్తిగా కాగానే ఎవరికైనా జాబ్, శాలరీ, ఆ తర్వాత అందమైన లవర్ కావాలనుకుంటారు. అలాంటి కథను ఎంటర్‌టైన్‌మెంట్ వేలో చెప్పాం. సక్సెస్‌పరంగా నేను సిక్స్ కొట్టడానికి దొరికిన లాస్ట్ బాల్ ఇది. తప్పకుండా సిక్సర్ కొడతా' అని దర్శకుడు రత్నం కృష్ణ అన్నారు.

హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మంచి సినిమా తీశారు. పూర్తిగా వినోదాత్మకంగా సాగే చిత్రమిది. నేహాశెట్టి చాలా సపోర్టివ్ హీరోయిన్. దర్శకుడు రత్నం కృష్ణ పట్టువదలని విక్రమార్కుడు. నేను నటించిన ఫస్ట్ అవుట్ అండ్ అవుట్ కామెడీ సినిమా ఇది. ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ అంతా దర్శకుడికే చెందుతుంది. ఈనెల 6న వస్తున్న ఈ చిత్రానికి కుటుంబ సమేతంగా చూడండి. గడిచిన మూడేళ్లగా ఎన్నో ఎత్తుపల్లాలను చూశా. ఆ సమయంలో అభిమానులు అండగా ఉన్నారు. అభిమానులు ఇచ్చిన సపోర్ట్‌కు ఏడాది సమయంలో మంచి విజయాలను అందిస్తా. అందరూ గర్వించేలా చేస్తాను' అని అన్నారు.

హేమలత లవణంగా రేణు దేశాయ్



రేణు దేశాయ్

రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు' ఈనెల 20న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న రేణు దేశాయ్ ఫస్ట్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో హేమలత లవణం అనే స్ఫూర్తిదాయక మైన పాత్రలో రేణు దేశాయ్ కనిపించబోతున్నారు. ఓ పసిబిడ్డని లాలిస్తున్నట్టు కనిపిస్తున్న రేణుదేశాయ్ ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ఈనెల 3న ఈ చిత్ర ట్రైలర్‌ని రిలీజ్ చేయనున్నారు మేకర్స్. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలకు చార్ట్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ ఈ చిత్రంలో హీరోయిన్స్.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: వంశీ, నిర్మాత: అభిషేక్ అగర్వాల్, సమర్పణ: తేజ్ నారాయణ్ అగర్వాల్, సహ నిర్మాత: మయాంక్ సింఘానియా, డైలాగ్స్: శ్రీకాంత్ విస్సా, డీవోపీ: ఆర్ మదీ, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా.

చంద్రబోస్‌కి ఘన సత్కారం



మురళీమోహన్, శ్రీలేఖ, చంద్రబోస్, ప్రదీప్, సుచిత్ర

జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన గేయ రచయిత చంద్రబోస్‌కి ఘనంగా సత్కారం జరిగింది. సినీ నటుడు ప్రదీప్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఈ వేడుక వైభవంగా జరిగింది. చంద్రబోస్ రచించిన గీతాల గురించి వారే స్వయంగా తమ మనసులోని మాటలను తెలియజేస్తూ, ఆ పాటను గాయనీ గాయకులు గీతామాధురి దీపు, పి విఎన్ఎస్ రోహిత్, సత్య యామిని, అతిథి భావరాజు, సాయి చరణ్ లతో పాడించడం విశేషం. మురళీ మోహన్, సంగీత దర్శకురాలు శ్రీలేఖ, ముప్పలనేని శివ, గీత రచయిత రామ జోగయ్య శాస్త్రి తదితరులు ఈ వేడుకలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. చంద్రబోస్ మాట్లాడుతూ, 'నా మొదటి పాటకు శ్రీలేఖ అద్భుతమైన బాణి ఇచ్చారు. నన్ను రామా నాయుడు ఎంతో ప్రోత్సహించారు. 95లో మొదలైన నా ప్రయాణం... 2023 వరకు 28 సంవత్సరాల్లో 800 సినిమాల్లో 3600పైగా పాటలు రాశాను. నాకు, నా జీవితానికి పరిపూర్ణత తీసుకు వచ్చిన సంవత్సరం 2023. ఫిబ్రవరిలో గోల్డెన్ గ్లోబ్, రెండవది హాలీవుడ్ క్రిటిక్స్ ఛాయిస్, మూడవది క్రిటిక్స్ అవార్డ్స్, నాలుగవది ఆస్కార్, ఐదవది బాంబే హంగామా అవార్డు, ఆరవది జాతీయ పురస్కారం. ఇలా ఈ ఏడాదిలో ఆరు అవార్డుల వర్షం కురిసింది. భార్యని అర్థాంగి అంటారు. నేను అర్థాంగి అనను పూర్ణంగి అంటాను' అని తెలిపారు.

రాక్షస కావ్యం రిలీజ్‌కి రెడీ



అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్

ఈనెల 6న రిలీజ్ కావాల్సిన 'రాక్షస కావ్యం' సినిమా మరో వారం ఆలస్యంగా ఈనెల 13న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ తెలిపారు. సిల్వర్ స్క్రీన్ మీద ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు పోస్ట్ ప్రొడక్షన్‌లో మరింత క్వాలిటీ కోసమే సినిమాని ఈనెల 13న విడుదల చేస్తున్నామన్నారు.

అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్‌పై దాము రెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మించారు. దీనికి దర్శకుడు శ్రీమాన్ కీర్తి. రా అండ్ రస్టిక్ మూవీగా ఇది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌తో పాటు పాటలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అమ్మ పాట, విలన్స్ ఆంథమ్ పాటలు ఇన్‌స్టంట్ హిట్ అయ్యాయి. ట్రైలర్ రిలీజ్ చేసిన నిర్మాత దిల్ రాజు ఈ సినిమా ఇవాళ్టి ట్రెండ్‌కు కావాల్సిన సినిమా అంటూ అప్రిషియేట్ చేశారు. ఈ అంచనాలన్నీ ఈనెల 13న థియేటర్స్‌లో రీచ్ అవుతామని మూవీ టీమ్ నమ్మకంతో చెబుతోంది.

థ్రిల్ చేసే అన్వేషి



అనన్య నాగళ్ల, విజయ్ ధరణ్ దాట్ల

విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరో, హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'అన్వేషి'. అరుణ శ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై వి.జె.ఖన్నా దర్శకత్వంలో టి.గణపతి రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 10న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత టి.గణపతి రెడ్డి మాట్లాడుతూ, 'నిర్మాతగా ఇది తొలి చిత్రం. మా డైరెక్టర్ వి.జె.ఖన్నా మంచి కథ, స్క్రీన్‌ప్లేతో సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. చైతన్ భరద్వాజ్ సంగీతం, కె.కె.రావు సినిమాటోగ్రఫీ విజువల్స్ ఆకట్టు కుంటాయి' అని అన్నారు.

'హీరో విజయ్ ధరణ్, సిమ్రాన్ గుప్తా చక్కగా నటించారు. అనన్య నాగళ్ల ఈ సినిమాలో కీ పాత్రని పోషించారు. ఆమె చుట్టూనే కథ తిరుగుతుంటుంది. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో నడిచే సినిమా. నిర్మాతలు రాజీపడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు' అని దర్శకుడు వి.జె.ఖన్నా చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బదిలీలు సాగాలి.. బడులు నిండాలి..



వరగంటి అశోక్
9493001171

"మేం ఎన్నికల విధుల్లో ఉన్నాం. మమ్మల్ని వేరే చోటికి బదిలీ చేయడం వల్ల సాధారణ ఎన్నికల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుంది. కావున ఈ బదిలీల ప్రక్రియను నిలుపుదల చేయాలి" అని కొంతమంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించారు. "సీనియార్టీ జాబితాలో అనేక తప్పులున్నాయి. ఈ జాబితాలతో పదోన్న తులు నిర్వహిస్తే మాకు అన్యాయం జరుగుతుందని" రంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు ఉపాధ్యాయులు న్యాయస్థానంలో కేసు వేశారు. లోపా లను సవరించే వరకు పదోన్నతుల ప్రక్రియ చేపట్ట రాదని వాదిస్తున్నారు. ఇవి అస్తిత్వ వాద పోకడలు. తమ స్వార్థం కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థకు మేలు చేసే ప్రక్రియలను సైతం ఆపేయాలని కోరడం అమానుషం, అహేతుకం. సంకుచితత్వ ధోరణులతో విద్యారంగానికి తీరని నష్టం చేకూర్చే ఇలాంటి కుట్రపూరిత చర్యలను ప్రతీ ఒక్కరు నిరసించాలి, అడ్డుకోవాలి. ఉపాధ్యాయుల బదిలీల వల్ల ఎన్నికల ప్రక్రియకు ఇబ్బందులు ఎదురవుతాయనుకుంటే దానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించే బాధ్యత ఎన్నికల కమిషన్ ది. అవసరమైతే ఎలక్షన్లు పూర్తయ్యే వరకు ఉపాధ్యాయులందరినీ యథావిధిగా పాతస్థానాల్లోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం, అధికారం ఎన్నికల సంఘానికి ఉన్నది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థల అధికారాలను, విధులను కూడా తామే నిర్వహిస్తున్నట్లు నటించడం సదరు ప్రధానోపాధ్యాయులకు మంచిది కాదు. అలాగే... సీనియారిటీ జాబితాలో లోపాలుంటే ఫిర్యాదుల ద్వారా వాటి సవరణకు అప్పీల్ చేసే అవకాశం విద్యాశాఖ కల్పించింది. ఇది తెలిసీ, బదిలీల ప్రక్రియకు ఆటంకం కలిగించాలని కొంతమంది ఉపాధ్యాయులు ప్రయత్నించడం అవివేకం, అసాంఘీకం. రాజధాని నగరానికి సమీపంలోని మొదటి కేటగిరి పాఠశాలల్లో పని చేస్తున్న తాము బదిలీల వల్ల నగరానికి దూరం కావాల్సివస్తుందనే అక్కసుతో ఈ ప్రక్రియకు ఆటంకపరిచే కుతంత్రాలివి. 23% హెచ్.ఆర్.ఎ కోల్పోవాల్సి వస్తుందనే నీచమైన చర్యలకు పాల్పడుతున్న వైనమిది. ఎంతో కాలంగా బదిలీలు, పదోన్నతులు లేక నైరాశ్యంలో ఉన్న మెజారిటీ ఉపాధ్యాయుల ప్రయోజనాలకు అడ్డుకట్ట వేస్తున్న స్వార్థ చింతననివి.

పదోన్నతుల వల్ల ఉపాధ్యాయులకు ఆర్థికంగా ప్రయోజనం, హోదా పరంగా ఉన్నతి చేకూరుతుందనేది వాస్తవం. అయితే, దీనివల్ల ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతా తీరుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 22 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా యని విద్యావేత్తలు చెబుతున్నారు. ఖాళీ గా ఉన్న 13,086 ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. గత 5 ఏండ్లుగా విద్యా వాలంటీర్లను నియమించకపోవడం వల్ల సబ్జెక్టు టీచర్ల కొరతతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. పదోన్నతుల వల్ల ఉన్నత పాఠశాలల్లోని ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఇక బదిలీల్లో మెజారిటీ ఉపాధ్యాయులు తాము కోరుకున్న స్థానాలను పొందుతారనేది కూడా నిజమే.

అయితే.. పాఠశాల మార్పు వల్ల ఉపాధ్యాయుల్లో మానసిక ఉల్లాసం పెరిగి, బోధనా పరమైన ఆసక్తి, నైపుణ్యం మెరుగవుతాయి. అంటే.. బదిలీలు, పదోన్నతుల వల్ల అంతిమంగా విద్యార్థులకు, పాఠశాలలకు, సమాజానికి మేలు జరుగుతుందనేది కాదనలేని వాస్తవం. అలాగే.. ఏర్పడిన ఖాళీల భర్తీ కోసం ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ చేపట్టడం మూలంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయి. గత 8 ఏండ్లుగా పదోన్నతులు లేవు, 5 ఏండ్లుగా బదిలీలు లేవు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2015లో పదోన్నతులు, 2018 లో బదిలీలు నిర్వ హించారు. కొన్నేళ్ళుగా ఉపాధ్యాయ సంఘాలు అనేక పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించి బదిలీలు, పదోన్నతులకు అంగీకరించింది, జీవో 5 ద్వారా మార్గ దర్శకాలను విడుదల చేసింది. ఫిబ్రవరి 1 నుండి షెడ్యూల్‌ను ప్రారంభించింది. జీవో 9 ద్వారా 317 కేటాయింపుల్లో వివిధ జిల్లాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుల మినిమం సర్వీసుతో సంబంధం లేకుండా పాత స్టేషన్ సర్వీసును పరిగణనలోకి తీసు కుని బదిలీల్లో



అవకాశం కల్పించింది. అయితే, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఫలితంగా 317 ఉపాధ్యాయుల ప్రయోజనార్థం వచ్చిన జీవో 9తో మిగిలిన బాధిత ఉపాధ్యాయుల్లో ఆశలు చిగురించాయి. కోర్టు సహకారంతో తమ డిమాండ్లు నెరవేర్చుకునే అవకాశాల కోసం దారులు వెతికేవారు పెరిగిపోయారు. సందట్లో సడేమియాలాగా బాధిత ఉపాధ్యాయులతో పాటు.. వ్యక్తిగత స్వార్థం కోసం కోర్టు మెట్లు ఎక్కేవారు బయలు దేరారు. తత్ఫలితంగా హైకోర్టులో కుప్పలుతెప్పలుగా కేసులు నమోదయ్యాయి. కేసుల వల్ల బదిలీల ప్రక్రియలో వాయిదాల పర్వం కొనసాగింది. ఎట్టకేలకు ఆగస్టు 30న బదిలీల ప్రక్రియకు మార్గం సుగమం చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఉపాధ్యాయుల్లో మళ్ళీ ఆశలు మొలకెత్తాయి. ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుండి బదిలీల ప్రక్రియకు పునః శ్రీకారం చుట్టడంతో ఉపాధ్యాయుల్లో ఆనందాతిరేకాలు వెల్లివిరిసాయి.

ఉపాధ్యాయులు ఇలా తీవ్రమైన ఆందోళనా భావానికి గురవ్వడానికి ప్రధాన కారణం 317జీవో అమలు చేసిన విధానం. జిల్లా, జోనల్ స్థాయి పోస్టు లను విభజించే క్రమంలో స్థానికతను పరిగణలోకి తీసుకోకుండా, కేవలం సీనియార్టీ ఆధారంగా చేసిన కేటాయింపుల వల్ల ఎంతోమంది ఉపాధ్యాయులు బలవంతంగా ఇతర జిల్లాలకు విసిరివేయబడ్డారు. మానసికంగా ఒత్తిడిలోఉన్న ఈ ఉపాధ్యాయులు స్థానికత కోసం కోర్టులో కేసు వేసి, సొంత జిల్లాకు వెళ్లే అవకాశాల కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తూ ఉన్నారు. 317 జీవో అమలు సందర్భంగా సీనియారిటీ జాబితాల్లో లోపాలు, అధికారుల తప్పిదాలు, అక్రమదందాల కారణంగా చాలామంది ఉపాధ్యాయులకు కేటాయింపుల్లో అన్యాయం జరిగింది. రకరకాల కారణాలతో వీరంతా కోర్టును ఆశ్రయించారు. అలాగే.. విభజిత నూతన జిల్లాల్లో కూడా బదిలీల సీనియార్టీ రూపకల్పన, జిల్లాల్లో ఏర్పడిన పోస్టుల లోటు, ఇతర అనేక విషయాల్లో న్యాయస్థానంలో పదుల సంఖ్యలో కేసులు పెండింగ్లో ఉన్నాయి. విద్యాశాఖను సంప్రదించి, లోపాలను సవరించుకోగలిగిన విషయాల్లో కూడా ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం శోచనీయం. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూలేదు. సమస్యల పరిష్కారం కోసం విద్యాశాఖ చొరవ చూపకపోవడం, భరోసానివ్వకపోవడం.. ఫిర్యాదులను కేవలం ఆన్లైన్ లోనే నమోదు చేయాలని పరిమితులు విధించడం, సీనియారిటీ జాబితాలు తప్పుల తడకలుగా రూపొందించడం వంటి కారణాల వల్ల బాధితులు శాఖాపరంగా పిర్యాదు చేయడం మాని కోర్టు తలుపు తడుతున్నారు. తమకు న్యాయం చేయగలిగేది న్యాయస్థానం మాత్రమేనని గట్టిగా నమ్ముతున్నారు. ఆఘమేఘాల మీద తీసుకొచ్చి, తమ జీవితాలతో చెలగాటమాడిన 317 జీవో అమలు తీరు అనుభవాన్ని గుర్తుకు తెచ్చుకొని ఉపాధ్యాయులు జడుసుకుంటున్నారు. చాలాకాలం తర్వాత వచ్చిన అవకాశం దూరమైతే, మళ్లీ ఎప్పుడొస్తుందో తెలియదు కాబట్టి ఈ ఛాన్స్ వదులుకోకూడదని నిర్ణయించుకుని న్యాయస్థానం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.

న్యాయమైన తమ డిమాండ్ల కోసం కేసులు వేసే వారు ఒకవైపునుంటే, తమ స్వార్థం కోసం బదిలీల ప్రక్రియను అడ్డుకోవాలని చూసే కపట నాటక పాత్రధారులు మరోవైపున్నారు. చిన్న చిన్న కారణాలను సాకుగా చూపి ప్రక్రియ వాయిదా కోసం ప్రయత్నాలు చేస్తున్నారు, కోర్టులో పిటిషన్లు వేసి పడిగాపులు గాస్తున్నారు. ఇది సరైంది కాదు. బదిలీలు, పదోన్నతులను వ్యక్తుల ప్రయోజనాల దృష్ట్యా కాకుండా వ్యవస్థ కోణంలో చూడాలి. విద్యార్థుల భవిష్యత్తుకు ఇది బాటగా పరిగణించాలి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనగా భావించాలి. ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం తీసుకుంటున్న చర్యలుగా నమ్మాలి. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల తల్లిదండ్రుల స్థానంలో ఉండి ఆ దృష్టితో వీక్షించాలి. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిరాటంకంగా, సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఉపాధ్యాయుల న్యాయమైన ఫిర్యాదులను, వాస్తవికమైన అభ్యంతరాలు పరిశీలించి, లోపాల సవరణకై ప్రభుత్వం పూనుకో వాలి, సరైన విధానాల అమలుతో ఉపాధ్యాయుల్లో నమ్మకాన్ని ప్రోదిచేసుకోవాలి. నమోదైన కేసుల్లోని వాస్తవాలను, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వ్యవస్థ బాగు కోసం అవసరమైన తీర్పులు ఇచ్చేదిశగా న్యాయస్థానం ఆలోచన చేయాలి. స్వార్థపూరితమైన ఆలోచనలతో న్యాయస్థానాన్ని సైతం తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించిన వారిని తగిన విధంగా శిక్షించాలి. వ్యవస్థలో లోపాలను సవరించలేని పరిస్థితులు నెలకొన్నప్పుడు వ్యక్తిగతంగా కొంత నష్టపోయినా ఉపాధ్యాయులు పాజిటివ్ దక్పథంతో ఆలోచించి బదిలీల ప్రక్రియకు దన్నుగా నిలవాలి. పాఠశాలల మనుగడ కోసం, విద్యార్థుల ప్రయోజనాల కోసం సామాజిక దక్పథంతో ఆలోచించి ఈ ప్రక్రియను సజావుగా జరిగేందుకు సహకరించాలి. తద్వారా 'బదిలీల ప్రక్రియ ముందుకు సాగాలి, ప్రభుత్వ బడులన్నీ ఉపాధ్యాయులతో నిండిపోవాలి' ■

> న్యాయమైన తమ డిమాండ్ల కోసం కేసులు వేసేవారు ఒకవైపునుంటే, తమ స్వార్థం కోసం బదిలీల ప్రక్రియను అడ్డుకోవాలని చూసే కపట నాటక పాత్రధారులు మరోవైపునున్నారు. చిన్న చిన్న కారణాలను సాకుగా చూపి ప్రక్రియ వాయిదా కోసం ప్రయత్నాలు చేస్తున్నారు, కోర్టులో పిటిషన్లు వేసి పడిగాపులుగాస్తున్నారు. ఇది సరైంది కాదు. బదిలీలు, పదోన్నతులను వ్యక్తుల ప్రయోజనాల దష్ట్యా కాకుండా వ్యవస్థ కోణంలో చూడాలి. విద్యార్థుల భవిష్యత్తుకు ఇది బాటగా పరిగణించాలి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనగా భావించాలి. ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం తీసుకుంటున్న చర్యలుగా నమ్మాలి.

'మహిళా సాధికారత' సాధ్యమేనా?





బండ్రు శోభారాణి
9866077399

"ఆకాశంలో సగం-అవనిలో సగం" అవకాశాల కోసం ఏండ్ల తరబడి ఎన్నో నినాదాలు ఇస్తున్నా, ఉద్యమాలు చేస్తున్నా మహిళలు ఈ 21వ శతాబ్దంలోనూ అన్యాయాన్ని, వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఉద్యమ నాయకత్వంలోనూ, దక్షతల్లోనూ, రాజకీయరంగంలోనూ, కుటుంబ బాధ్యతల్లోనూ ఇలా ఏకకాలంలో ఎన్నో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే వ్యక్తిత్వ హననానికి పాల్పడే కురుచ 'జీవులకు' ధీటుగా సత్తా చాటిన, చాటుతున్న మహిళా శిరోమణులు 'టార్చ్ బేరర్లు' మనకు ఎందరో ఉన్నా ప్రయాణించాల్సిన దూరం ఇంకా చాలానే ఉంది. దీని కోసం మహిళలు మాత్రమే కాకుండా పురుష ప్రపంచం కూడా చాలా శ్రమించాల్సి ఉంది. చట్టసభల్లో (పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలు) మహిళలకు రిజర్వేషన్లలను కల్పిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిల్లును తెచ్చి ఆమోదించిన ఈ తరుణంలో మహిళలకు చట్టసభల్లో ఇప్పుడున్న అవకాశాలు, కొత్తగా ఈ చట్టం అమలుకు కసరత్తు శరవేగంగానే జరిగిది. రాష్ట్రపతి ఆమోదముద్ర కూడా వేసింది. మంచి విషయమే కానీ... ఈ చట్టబద్ధ హక్కుల కోసం ఉద్యమించిన వారెవరు, భవిష్యత్తులో ఎలాంటి వ్యూహాన్ని మహిళాలోకం అనుసరించాలనేది కచ్చితంగా చర్చనీయాంశమే. ఇప్పుడు బిల్లును ఆమోదించి, ఏదో సాధించి నట్టుగా గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రంలోని బీజేపీ పెద్దలు, వెంటనే అమలు చేయడానికి ఎందుకు పూనుకోవడం లేదో చెప్పడం లేదు. ఇప్పటికే మహిళలు ఎన్నో త్యాగాలు చేసి, ఎంతో సమర్థ తను ప్రదర్శిస్తున్నా అవకాశాలకోసం ఇంకా ఎందుకు వేచిచూడాలి? మహిళలకు చట్టసభల్లో అవకాశాలను కల్పించే విధంగా ఉన్న అన్ని అవ కాశాలను ఎవరి ప్రయోజనాల కోసం కాలదన్ను తున్నారనేది భారతావని మహిళలకు అర్థం కాదని బీజేపీ పెద్దలు అనుకుంటున్నారేమో. జాతీయ వ్యాప్తంగా కోల్పోతున్న బీజేపీ ప్రతిష్టను, మహిళల ఓట్లను కొల్ల గొట్టాలనే ఆశలు తప్ప, మహిళలకు చట్టసభల్లో అవకాశాల ద్వారా సాధికారతను కల్పించడానికి చిత్తశుద్ధి లేదని తేటతెల్లమవు తోంది. ఏదో చేసినట్టుగా మహిళల దష్టిని ఆక ర్షించి, ఓట్లను దండుకోవాలనే యావతప్ప మహి ళలను మహారాణులను చేయాలనే కోరిక బీజేపీ పాలకులకు లేదని ఈ చట్టం అమలుకు షరతు లను విధించడం ద్వారా వారే చెప్పుకున్నారు.

ఇంకో పదేళ్ల తర్వాత అమలయ్యేదానికి ఇప్పుడు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు పెట్టి, బిల్లును ఆమోదించడంలో ప్రయోజనమేంటో భారత మహిళాలోకానికి చాలా స్పష్టంగా అర్థమవుతోంది. పోస్ట్ డేటెడ్ చెక్కుతో వచ్చే ఎన్నికల్లో మహిళల ఓట్లను కొనుగోలు చేయాలనే దురుద్దేశాన్ని మహిళలు సంపూర్ణంగా అర్థం చేసుకున్నారు. మహిళల శక్తి సామర్థ్యాల గురించి నోటితో పొగుడుతూ మాట్లాడేవాళ్లు, ఆచరణలో అవకాశాలను కల్పించడంలో మొండిచేయిని చూపిస్తున్నారు. పురుషులు అండలేకుండా, మహిళలు రాణించలేరనే పురుషాధిక్య భావజాలం, సనాతన చాందస భావజాలపు సాలెగూడు నుంచి బయటకు తీసుకురావడంలో రాజకీయ చైతన్యవాదులు ఇంకా చాలాదూరం ప్రయాణించాల్సి ఉంది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏర్పాటు కాకముందే మహిళలెందరో తెగించి, యుద్ధభూమిలో పోరాడి రాజ్యాన్ని సాధించుకున్నారు. 'రాజ్యం వీరభోజ్యం' అనే కాలం లోనూ రాణి రుద్రమదేవి వంటి వారెందరో తమ ప్రతిభాపాట వాలను ప్రదర్శించారు. పురాణేతి హాసాల్లోనూ ధైర్య శౌర్య ప్రతాపా లను చూపించి నవారున్నారు. కానీ నాగరికత పెరుగుతున్నదని ఢంబా చారం ప్రదర్శిస్తున్న నవీనకాలంలోనూ మహిళలను ఇంకా వంటింటికి పరిమితం చేయాలనే కుయు క్తులు అమలు చేస్తూనే ఉండటం బాధాకరం. వంటింటిని దాటి అంతరిక్షం దాకా మహిళలు ప్రయాణించడంలో ఎన్నో అవాంతరాలను మహిళలు దాటాల్సి వస్తోంది. గత శతాబ్ద కాలంలో మహిళామణులు కొందరు ఇలాంటి అవరోధాలను దాటి ప్రపంచ దేశాల్లో తమ ప్రతిభాపాటవాలు, శక్తిసామర్థ్యాలతో దేశాలకు నాయకత్వం వహించే స్థాయి దాకా చేరుకున్నారు. మహిళల హక్కుల కోసం, చట్టసభల్లో సమాన ప్రాతినిధ్యం కోసం ప్రపంచ వ్యాప్తంగా పోరాడిన మహిళలు చాలామంది ఉన్నారు. న్యూజిలాండ్ దేశంలో 19వ శతాబ్దంలోనే మహిళలకు చట్టసభల్లో సమానభాగం కావాల్సిందేనంటూ ఉద్యమం మొదలైంది. ఈ ఉద్యమం క్రమంగా ఐరోపా, అమెరికా, బ్రిటీషు, బ్రిటీషు వలసదేశాల్లోనూ ఆవరించింది. అమెరికా ఉమెన్ క్రిస్టియన్ టెఫరెన్స్ యూనియన్ అనే ఆర్గ నైజేషన్ సారథ్యంలో న్యూజిలాండ్ శాఖ ఆ దేశంలోని మహిళా హక్కులకోసం తీవ్రమైన పోరు సల్పింది. ఆంగ్ల భాషాసాహితీవేత్త జాన్ స్టూవర్ట్‌మిల్ రచనలు ఈ మహిళా ఉద్యమానికి ఉత్తేజాన్ని కల్పించాయి. న్యూజిలాండ్ దేశంలో జరిగిన ఈ మహిళా హక్కుల కోసం జరిగిన ఉద్యమానికి కాటె షఫర్డ్ నాయకత్వం వహించారు. ఆ దేశ ప్రధాని రిచర్డ్ సెడాన్ ఈ మహిళా బిల్లును వ్యతిరేకించినా రెండు ఓట్ల మెజారిటీతో (20-18) చట్టంగా మా రింది. అమెరికా దేశంలోని వైయమింగ్, ఉటాఫ్ రాష్ట్రాలు కూడా 1869, 1870ల్లోనే చట్టాలు చేశాయి. వీటితో పాటు 1907లోనే ఫిన్లాండ్, 1917లో కెనడా, 1918లో బ్రిటీషు, 1920లో అమెరికా దేశాలు మహిళలకు ఓటుహక్కును కల్పి స్తూ చట్టాలను చేశాయి. అయినా చాలా ప్రపంచ దేశాల్లో మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులే కావడం నాగరిక సమాజం సిగ్గు పడాల్సిన విషయం.

మన దేశంలోని చట్టసభల్లో మహిళలకు అవకాశాల కోసం పోరాడిన మహిళానేతలూ ఉన్నారు. పశ్చిమ బెంగాల్కు చెంది గీతా ముఖర్జీ (గీతా దీ) మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని చాలా ఏండ్లు పోరాటం చేశారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన గీతా ముఖర్జీ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలంటూ అనేక పోరాటాలు చేశారు. ఈ మహిళా బిల్లును ఆమోదించాలంటూ 27 ఏండ్ల కింద పార్లమెంటులో ప్రవేశ పెట్టినప్పుడు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి చైర్ప ర్సన్ గీతాముఖర్జీ ఉన్నారు. ఇలాంటి మహిళా నేతలు చాలామంది ఉన్నారు. అలా పోరాటం చేసిన వారిలో చాలా మంది ఇప్పుడులేకున్నా, వారి పోరాట ఫలాలు భావి తరాలకు అందకుండా ఉంటాయా? కాకుంటే ఇప్పుడు ఆమోదించిన బిల్లును, మరెప్పుడో అమలు చేస్తామని దాటవేయడం మహిళలకు ఆశలు చూపించి, ఓట్లను దండుకునే బీజేపీ ఎత్తుగడను దేశ మహిళలు అర్థం చేసుకుంటున్నారు. మహిళలకు సాధికారత, మహిళలకు నాయకత్వం అందించడం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమనేది రాజకీయాలకు అతీతంగా అందరూ గుర్తిస్తున్నారు. ఉక్కుమహిళగా పిలువబడి, భారత ప్రధానమంత్రిగానే ప్రాణాలను అర్పించిన ఇందిరా గాంధీని దళిత వాడల్లో, గిరిజన తాండాల్లో ఇప్ప టికీ స్మరించుకుంటున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని మాత్రమే అమలు చేసిన మహిళగా కాకుండా పురుషాధిక్యపు రాజకీయ ఎత్తులను ఎప్పటికప్పుడు చిత్తు చేయడంలోనూ, పొరుగు దేశాలను కట్టడిచేసి భారతదేశ చరిత్రను ప్రపంచ దేశాల్లో కీర్తి పతాకను ఎగుర వేయడంలోనూ ఇందిరమ్మ చూపించిన ధీర, శౌర్య ప్రతాపాలను దేశ మహిళలంతా ఆదర్శంగా తీసుకుని, అనుసరించాల్సిందే. స్థానిక సంస్థల్లో మహి ళలకు రిజర్వేషన్ల కోసం 1987లో రాజ్యాంగ సవరణ ద్వారా అవకాశం కల్పించిన చరిత్ర కూడా రాజీవ్ గాంధీ ప్రధానిగా సాధించినదే. ఈరోజు దేశంలోని అన్ని స్థానిక సంస్థల్లో మహిళలకు నాయకత్వ అవకాశాలు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఈ చట్టం ద్వారానే సంక్రమించిన విషయాన్ని ఎవరైనా కాదనగలరా? తెలంగాణ ఏర్పాటు చేయడంలో యూపీఏ చైర్‌పర్సన్ సోనియమ్మ చూపించిన తెగువ, త్యాగం కూడా ఇందిరమ్మ వారసురాలిగా తెలంగాణ ప్రజలకు 'అమ్మ' నిలిచింది. ఇలాంటి మహిళానేతలు, ఆదర్శమూర్తులు, త్యాగధనులైన తల్లుల వారసత్వంలో దేశ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకెళ్లి దేశకీర్తి మకుటంలో నిలుస్తారనే విషయంలో ఎవరికీ తెలంగాణలో సందేహం లేదు.

లిక్కర్ దందాలో ఇరికిపోయి, తప్పించుకునే మార్గం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డం పెట్టుకున్న కల్వకుంట్ల కవిత నిర్వాకంతో తెలంగాణ మహిళలకు అప్రతిష్టను తెచ్చిపెట్టింది. ఈ దందాలో 33 శాతం కోసం ఢిల్లీ వీధుల్లో తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ఆమె ఏదో సాధించినట్టు ఫోజులు కొట్టడం హాస్యాస్పదం. ఒక తెలంగాణ మహిళగా లిక్కర్ దందాలో కవిత నిండా మునిగిపోవడంతో దేశమంతా ముక్కున వేలేసుకుంది. ఈ కవిత లాంటి వారెప్పుడూ తెలంగాణ వారసత్వాన్ని అందుకోలేరు. నిజంగానే కవితకు మహిళల మీద ప్రేమ ఉంటే బీఆర్ఎస్ (టీఆర్ఎస్) టికెట్ల జాబితాలో 33 శాతం రిజర్వేషన్లు కావాలని, ఆమె తండ్రి చంద్రశేఖర్‌రావు ఇంటిముందు బైఠాయించి ఉండేది. దీనికి ఏ చట్టం అడ్డువచ్చింది? మహిళలకు బీఆర్ఎస్ టికెట్లలో 33 శాతంకోసం కొట్లాడి, ఏదో సాధించినట్టుగా చెప్పుకుంటున్న కవితను తెలంగాణ సమాజం ఎప్పటికీ ఆమోదించదు. తెలంగాణలో చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి వీరవనితల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వారెందరో ఉన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఈ వీరవనితలే ఆదర్శం. వారి బాటలోనే తెలంగాణ మహిళాలోకం కీర్తి ప్రతిష్ఠలను దేశానికి చాటించి తీరుతుంది. ■

పార్టీ ఫిరాయింపు చట్టానికి గల మరొక పేరు?

దీపిక

డాక్టర్ అలీ సార్, 9494228002
భారత రాజ్యాంగ నిపుణులు



1. భారత రాజ్యాంగాన్ని ఐరావతంతో పోల్చినవారు?
1. కెటి షా 2. గోపాలస్వామి అయ్యంగార్
3. హెచ్.వి. కామత్ 4.అంబేద్కర్

2. క్రింది వాటిలో సరికానిది గుర్తించండి?
1. అత్యధిక కాలం పట్టిన రాజ్యాంగం ఆస్ట్రేలియా రాజ్యాంగం.
2. అతి పెద్ద రాజ్యాంగం - భారత రాజ్యాంగం
3. అతి చిన్న రాజ్యాంగం - చైనా రాజ్యాంగం.
4. పై అన్నీ

3. క్రింది వాటిలో సరైనది గుర్తించండి.
1. ప్రస్తుతం ప్రాచీన హోదా ఉన్న భాషలు ఆరు.
2. జాతీయ హిందీ దినోత్సవాన్ని సెప్టెంబరు 14న జరుపుకుంటారు.
3. ప్రపంచ హిందీ దినోత్సవాన్ని జనవరి 10న జరుపుకుంటారు.
4. పైవన్నీ

4. పార్టీ ఫిరాయింపు గల మరొక పేరు/ పేర్లు.
ఎ. వాకా జంపింగ్ 2. ఫ్లోర్ క్రాసింగ్ సి. పార్టీ హాపింగ్
1. బి,సి 2. ఎ,బి 3. ఎ,సి 4. ఎ,బి,సి

5. తెలుగు భాష ఏ సం.లో ప్రాచీన భాష హోదాను పొందింది?
1. 2008 2. 2005
3. 2014 4. 2013

6.పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం క్రింది ఏ సందర్భాల్లో సభ్యులు సభ్యత్వాన్ని కోల్పోతారు.
ఎ. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా సభలో తన ఓటు హక్కును వినియోగించుకున్నపుడు
బి. ఒక పార్టీకి చెందిన 2/3 వంతు మంది ప్రజాప్రతినిధులు ఇతర పార్టీలో విలీనం అయినపుడు
1. ఎ,బి 2. ఎ మాత్రమే
3. బి మాత్రమే 4. ఏది కాదు.

7. జతపరుచుము.

భాష	ప్రాచీన హోదా పొందిన సం.
ఎ. సంస్కృతం	1. 2008
బి. ఒడియా	2. 2013
సి. మళయాళం	3. 2014
డి. కన్నడ	4. 2005

1.ఎ1,బి2,సి3,డి4 2. ఎ4,బి3,సి2,డి1
3.ఎ4,బి2,సి3,డి1 4. ఎ3,బి2,సి1,డి4

8. రాష్ట్రపతిని తొలగించే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుండి గ్రహించారు?
1. బ్రిటిష్ రాజ్యాంగం 2. అమెరికా రాజ్యాంగం
3. కెనడా రాజ్యాంగం 4. ఐర్లాండ్ రాజ్యాంగం

9. భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ దేని గురించి పేర్కొంటుంది?
1.అస్సాం,మేఘాలయ, మిజోరాం, త్రిపుర రాష్ట్రాల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతుల పరిపాలన వివరాలు.
2. భారతదేశంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతుల పరిపాలన వివరాలు.
3. అస్సాం,మేఘాలయ, మిజోరాం త్రిపుర రాష్ట్రాల్లో షెడ్యూల్ తెగల పరిపాలన వివరాలు.
4. ఏది కాదు.

10. సమీకృత న్యాయ వ్యవస్థ అనే అంశం ఏ దేశ రాజ్యాంగం నుండి గ్రహించారు?
1. జపాన్ 2. జర్మనీ
3. కెనడా 4. బ్రిటిష్

11. క్రింది వాటిలో సరైనవి గుర్తించండి.
1.కొత్త రాష్ట్రాల విలీనం ఏర్పాటు - సాధారణ మెజార్టి పద్ధతి.
2. ప్రాథమిక హక్కులు - ఏకపక్ష ప్రత్యేక మెజార్టీ పద్ధతి.
3. నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణ - ఏకపక్ష మెజార్టీ పద్ధతి.
4. 1 మరియు 2

12. రాష్ట్రపతి రాజ్యసభకు 12 మంది విశిష్ట వ్యక్తులను నామినేట్ చేసే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుండి గ్రహించారు?
1. ఆస్ట్రేలియా 2. ఐర్లాండ్
3. ఫ్రెంచి 4. నార్వే

13. జతపరుచుము.

భాగము	అంశము
ఎ. 18వ భాగం	1. నానావిధ అంశములు
బి. 8వ భాగం	2. అత్యవసర నిబంధనలు
సి. 19వ భాగం	3. కేంద్ర పాలిత ప్రాంతాలు
డి. 13వ భాగం	4. అంతరాష్ట్రీయ వర్తక వాణిజ్యాలు

1.ఎ2,బి3,సి1,డి4 2. ఎ1,బి2,సి3,డి4
3.ఎ2,బి1,సి3,డి4 4. ఎ4,బి3,సి1,డి2



14. క్రింది వాటిలో సరియగు అంశం / అంశాలు ఏవి?
ఎ. అవశిష్ట అధికారాలు కెనడా రాజ్యాంగం నుండి స్వీకరించారు.
బి. చట్టం మూలాన సమాన రక్షణ అమెరికా రాజ్యాంగం నుండి స్వీకరించారు.
సి. క్యాబినేట్ తరహా విధానం బ్రిటిషు రాజ్యాంగం నుండి స్వీకరించారు.
డి. సమాఖ్య నమూనా అమెరికా రాజ్యాంగం నుండి స్వీకరించారు.
1.ఎ,బి,సి 2. బి,సి,డి
3. ఎ,బి,సి,డి 4. ఎ,డి

15. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే పద్ధతిని ఏ దేశ రాజ్యాంగం నుండి స్వీకరించారు?
1. జర్మనీ 2. జపాన్
3. దక్షిణాఫ్రికా 4. కెనడా

16. క్రింది వాటిలో సరికానివి గుర్తించండి.
1. నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణ - ఆర్టికల్ 83
2. పార్లమెంటులో కోరం నిర్ణయించడం - ఆర్టికల్ 100(3)
3. సభాహక్కులు - ఆర్టికల్ 105
4. పైవన్నీ

17. తాత్కాలిక సభాధ్యక్షులు నియామకం అనే అంశం ఏదేశ రాజ్యాంగం నుండి స్వీకరించారు?
1. నార్వే 2. దక్షిణాఫ్రికా
3. ఫ్రెంచి 4. ఆస్ట్రేలియా

18. భారత రాజ్యాంగం లోని ఏ భాగము షెడ్యూల్ మరియు ఆదివాసి ప్రాంతాల గురించి తెలియజేస్తుంది?
1. 11 2. 10
3. 12 4.9

19. భారత రాజ్యాంగంలో సహకార సంఘాల గురించి తెలియజేసే ఆర్టికల్స్ ఏవి?
1.243(zH) - 243 (zT) 2. 244 - 244 (m)
3. 243 (పి) - 243 (zG) 4. 264 - 300 (m)

20. జతపరుచుము.

ఎ. కేంద్ర పాలిత ప్రాంతాలు	1. 343-351
బి. కేంద్ర రాష్ట్ర సంబంధాలు	2. 245-263
సి.అంతర్జాతీయ వర్తక వాణిజ్యాలు	3. 239-242
డి. అధికార భాష	4. 301- 307

1.ఎ1,బి2,సి3,డి4 2. ఎ3,బి2,సి4,డి1
3.ఎ3,బి2,సి1,డి4 4. ఎ4,బి2,సి3,డి1

21. రాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయ సలహా పొందే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుండి స్వీకరించారు?
1. నార్వే 2. దక్షిణాఫ్రికా
3. కెనడా 4. అమెరికా

22. భారత రాజ్యాంగమును సాధారణ పరిస్థితుల్లో అది సమాఖ్యగాను అసాధారణ పరిస్థితుల్లో అది ఏక కేంద్రంగాను పని చేస్తుందని పేర్కొన్నవారు?
1. మోరిస్ జోన్స్ 2. అంబేద్కర్
3. గ్రాన్‌విల్ ఆస్టిన్ 4. కేసీవేర్

23. అంతర్జాతీయ మాతృభాషల దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
1. ఆగస్ట్ 29 2. ఫిబ్రవరి 21
3. సెప్టెంబరు 10 4. ఆగస్ట్ 29

24. క్రింది వాటిలో సరైన అంశం / అంశాలు గుర్తించండి.
ఎ. రాజ్యాంగప్రవేశికలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, అనే భావనలు ఫ్రెంచి రాజ్యాంగం నుండి స్వీకరించారు.
బి. రాజ్యాంగ ప్రవేశికలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే భావన రష్యా రాజ్యాంగం నుండి స్వీకరించారు.
1.ఎ,బి 2. ఎ 3. బి 4. ఏది కాదు.

25. జతపరుచుము.

అంశం	దేశ రాజ్యాంగం
ఎ. సంయుక్త సమావేశం	1. బ్రిటిషు రాజ్యాంగం
బి. గవర్నర్ నియామకం	2. ఆస్ట్రేలియా రాజ్యాంగం
సి. రాజ్యాంగ సవరణలో రాష్ట్రాల ప్రాతినిధ్యం	3. అమెరికా రాజ్యాంగం
డి. శాసన నిర్మాణ ప్రక్రియ	4. కెనడా రాజ్యాంగం

1.ఎ1,బి4,సి3,డి2 2. ఎ2,బి4,సి4,డి3
3.ఎ1 ,బి2,సి3,డి4 4. ఎ2,బి4,సి3,డి1

సమాధానాలు

1.3	2.3	3.4	4.4	5.1
6.2	7.2	8.2	9.2	10.4
11.4	12.2	13.1	14.1	15.1
16.1	17.3	18.2	19.1	20.2
21.3	22.2	23.2	24.1	25.4

కరెంట్ అఫైర్స్

- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545



నోబెల్ పురస్కారం నగదు పెంపు

నోబెల్ బహుమతి గ్రహీతలకు ఇచ్చే నగదు మొత్తాన్ని ప్రస్తుతమున్న ఒక మిలియన్ క్రొనార్ల (74.80 లక్షల రూపాయలు) నుండి 11 మిలియన్ల క్రొనార్ల (8.15 కోట్ల రూపాయలు) కు పెంచుతున్నట్లు నోబెల్ ఫౌండేషన్ శుక్రవారం ప్రకటించింది. 1901 లో మొదటిసారి ప్రదానం చేసినప్పుడు ఒక్కో కేటగిరికి 1.50 లక్షల క్రోనార్లు అందజేసింది. తరువాత నోబెల్ ఫౌండేషన్ ఈ మొత్తాన్ని పెంచుతూ వస్తోంది. ఈ ఏడాది నోబెల్ విజేతలను అక్టోబర్‌లో ప్రకటించనుంది.

రజనీకాంత్‌కు ప్రపంచ కప్ గోల్డెన్ టికెట్



భారత్ వేదికగా వన్డే ప్రపంచ కప్ మరో 15 రోజుల్లో ప్రారంభం కానుంది. ఇందుకోసం బీసీసీఐ ప్రత్యేక చొరవ తీసుకుంది. భారత్‌లోని దిగ్గజాలకు ప్రత్యేక టికెట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 'గోల్డెన్ టికెట్ ఫర్ ఇండియా ఐకాన్స్' అని పేరుతో ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే అమితాబ్ బచ్చన్, సచిన్‌లకు ఈ గోల్డెన్ టికెట్‌ను అందజేసింది. తాజాకు సూపర్‌స్టార్ రజినీకాంత్‌కు వన్డే ప్రపంచకప్ - 2023 గోల్డెన్ టికెట్‌ను బీసీసీఐ కార్యదర్శి జైషా నేరుగా వెళ్లి ఈ టికెట్‌ను అందించారు

స్వాతినాయక్‌కు నార్మన్ బోర్లాగ్ అవార్డు



ప్రతిష్టాత్మక నార్మన్ బోర్లాగ్ - 2023 అవార్డుకు భారతీయ శాస్త్రవేత్త, డాక్టర్ స్వాతి నాయక్ ఎంపికయ్యారు. ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఆర్ఆర్ఐ) లో పని చేస్తున్న ఆమెను అద్భుతమైన మహిళా శాస్త్రవేత్తగా వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్ అభివర్ణించింది. చిన్న రైతులు సాగు చేసుకునేందుకు వీలయ్యే ప్రశస్తమైన వరి వంగడాల రూపకల్పనలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు.

ఆంధ్రప్రదేశ్ గొర్రెజాతులకు ఎన్‌బిఏజిఆర్ గుర్తింపు



నాటు గొర్రెలుగా ముద్ర పడిన నాగావళి మాచర్ల ప్రాంతాల గొర్రె జాతులకు శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం కృషితో నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రిసోర్సెస్ (ఎన్‌బిఏజిఆర్) గుర్తింపు లభించింది. ఇప్పటి వరకు నెల్లూరు జాతి గొర్రెలకు మాత్రమే గుర్తింపు లభించింది. శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంకు అనుబంధంగా ఉన్న మాచర్ల, గరివిడి పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు పదిహేనేండ్ల పాటు లోతైన అధ్యయనం చేసి శాస్త్రీయ ఆధారాలతో నివేదిక సమర్పించాయి, నాగావళి గొర్రెలను కళింగుల కాలంలో యుద్ధాలు, పందేలకు వినియోగించేవారని చెబుతారు.

జీ - 20 లో అరకు కాఫీ



అరకు కాఫీ ఖ్యాతి దేశ, విదేశాలకు వ్యాపించింది. న్యూఢిల్లీలో జరిగిన జీ - 20 సమ్మిట్ ఇందుకు వేదికగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో గిరిజన సహకా సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో అరకు వ్యాలీ కాఫీని ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్‌లో గిరిజన రైతులు పండించిన ప్రత్యేకమైన, అధిక నాణ్యతా ప్రమాణాలు కలిగిన కాఫీని ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదికగా అందించింది. ఈ కాఫీ జాతీయ అంతర్జాతీయ ప్రతినిధులు దృష్టిని ఆకర్షించింది.

2023కి భారతదేశంలో ఉత్తమ పర్యాటక గ్రామం బిశ్వనాథ్ ఘాట్



అస్సాంలోని బిశ్వనాథ్ ఘాట్‌ను 2023 ఏడాదికిగానూ బెస్ట్ టూరిజం విలేజ్ ఆఫ్ ఇండియాగా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చిన 791 దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఈ గుర్తింపు లభించింది. అస్సాం ముఖ్యమంత్రి బిశ్వ శర్మ ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేసిన అపారమైన ప్రయత్నాలుగా ఆయన అభివర్ణించారు.